Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 09 Issue No.09 | మంగళవారం Tuesday | నవంబర్ 4, 2025 4 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదం

### 19 మంది మృతి

- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆర్టీసీ బస్సును ఢీకొని, మీద పడిన కంకర లారీ
- ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతో పాటు మహిళలు, చిన్నారి
- ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు, ముగ్గురి పరిస్థితి విషమం
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

2 లో





ప్రజాభూమి ప్రతినిధి, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి వేటలో.. చంద్రన్న...

లండన్ : నవ్యాంధ్ర ప్రదేశ్ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి అందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఆలోచన తో అనేక మార్గాలను అన్వేషిస్తున్న ఆంధ్రుల అభిమాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనూహ్య స్పందన లభిస్తోంది. ఆదిశగా లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతించేందుకు వరుసగా పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతున్నారు.

### అండగా ఉంటామన్న అగ్రజులు

- అమరావతి అభివృద్ధి కోసం అనేక చర్చలు..
- రూ.20,000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన హిందుజా
- ఈవీ తయారీ - నెట్వర్క్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం
- విశాఖ విద్యుత్ కేంద్రంలో మరో 1,600 మె.వా. సామర్థ్యం పెంపు
- సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో హిందుజా ఒప్పందం

2 పేజీలో..



సోమవారం లండన్‌లోని ది లాంగ్లీ, బకింగ్ హామ్‌షైర్‌లో హిందుజా గ్రూప్ చైర్మన్ అశోక్ హిందుజా, ఆ సంస్థ యూరప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజాతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్య మంత్రి ముందుగా వారికి వివరించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వా నికి హిందూజా గ్రూప్‌తో కీలక ఒప్పందం కుదిరింది. దశలవా రీగా ఏపీలో రూ.20 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయించుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపైనా సంతకాలు చేసింది.

ప్రధాన ప్రాజెక్టులు : విశాఖలోని హిందూజా సంస్థకు ప్రస్తుతమున్న 1,050 మెగావాట్ల థర్మల్ ప్లాంట్‌కు అదనంగా మరో 1,600 మెగావాట్ల వరకు సామర్థ్యాన్ని విస్తరిం చనుంది. ఒకొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు కొత్త యూనిట్లను స్థాపిస్తుంది.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై

### ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికుల మృతి తనను తీవ్రంగా కలచివేసిందని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు సిఎం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. అయితే, చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కి చేరుకుంది. ఈ ప్రమాదంలో 40 మంది గాయపడగా వారిలో సుమారు 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## నైతిక- మానవ కేంద్రీకృత ఎఐ కోసం భారత్ ప్రయత్నిస్తోంది

» ప్రధాని మోడీ



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : నైతిక, మానవ-కేంద్రీకృత కృత్రిమ మేధస్సు (ఎఐ) కోసం ప్రపంచ చట్రాన్ని రూపొందించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ (ఇఎస్‌టిఐసి) 2025ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలోని ప్రతి వర్గానికి ఎఐ అందుబాటులోకి, ప్రయోజనకరంగా ఉండేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

కాగా, నేడు ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఇప్పుడు అంతటా ఉపయోగిస్తున్నారు. రిటైల్ నుండి లాజిస్టిక్స్ వరకు కస్టమర్ సేవ నుండి పిల్లల హోం వర్క్ వరకు ఇలా అన్నిచోట్లా ఉపయోగిస్తున్నారు. అందువల్ల ఎఐని సమాజంలోని ప్రతి వర్గానికి ఉపయోగకరంగా మేము కృషి చేస్తున్నాము. ఇండియా ఎఐ మిషన్ కోసం పదివేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టాం. 2026 ఫిబ్రవరిలో గ్లోబల్ ఎఐ సమ్మిట్‌ను భారత్ నిర్వహిస్తోంది. అప్పుడు సమ్మిళిత, నైతిక, మానవ కేంద్రీకృత ఎఐ కోసం భారత్ కీలక ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పుడు కూడా ఆవిధమైన ప్రయత్నాలను భారత్ చేస్తోంది.

2 పేజీలో..



## కార్తీక మాసం రద్దీ

- ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు
- పవిత్ర కార్తీక మాసం రద్దీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- కాకినాడ జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రతపై అధికారులకు ఆదేశాలు
- అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచన
- కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ
- క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

2 పేజీలో..

## జగన్ పాలనలో జరిగిన మంచిని వివరిద్దాం

- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియాలో ఎండగడదాం
- నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లు నిబద్ధతతో పనిచేయాలి
- పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పైకి తీసుకురావాలి
- సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : ఈ సమావేశంలో ప్రసంగించిన శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే వైఎస్సార్సీపీ అసెంబ్లీ నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లు నిబద్ధతతో, ఉత్సాహంగా పనిచేయాలని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లకు పార్టీ కేంద్ర కార్యాలయంలో ట్రైనింగ్ వర్క్ షాప్, సమావేశానికి పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు

- మిగతా 2లో..



వక్ఫ్ ఆస్తులపై అసదుద్దీన్ పిటిషన్ విచారణకు

## అంగీకరించిన సుప్రీంకోర్టు

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :

వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ గడువును పొడిగిం చాలంటూ ఎఐఎంఐఎం అసదుద్దీన్ ఒవైసీ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. విచారణ తేదీ ప్రకటిస్తా మని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవారు, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

- మిగతా 2లో..

## ఆపద్బాంధురాలు అనితమ్మ

- మంచి మనసు చూపించిన హోం మంత్రి అనిత
- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించిన మంత్రి
- హోం మంత్రికి ప్రజల నుంచి అభినంధనల వెల్లువ





ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి : కష్టమంటే చాలు క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే హోం మంత్రి అనితమ్మ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. యలమంచిలి సమీపంలో రోడ్డుప్రమాదం జరిగింది. అదే సమయంలో విశాఖపట్నం నుంచి నక్కపల్లి వెళ్తున్న అనితమ్మ ఘటన చూసి చలించిపోయారు. కాన్వాయ్ ఆపి స్వయంగా వారిని కాపాడేందుకు శ్రమించారు. క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు దగ్గరుండి వాహనాల్లో వారిని యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. స్వయంగా క్షతగాత్రులకు సాయం చేస్తూ వారిని అంబులెన్సుల్లోకి ఎక్కించడమే కాకుండా సిబ్బందికి సూచనలిస్తూ వారిని వేగంగా ఆస్పత్రికి తరలించారు.

2 పేజీలో..

## సంపాదకీయం

### జూబ్లీహిల్స్ గెలుపోటములతో
# ఒరిగేదేమిటి ?



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు మూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూ శారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్‌ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగెంటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమి టనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తిక రమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీ యమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవి తాలను మార్చలేకపోతున్నాయి. అప్పనం గా దోచిపెట్టే నడుదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాల యాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

# చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదం



తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై పడటంతో చాలామంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి, తిరిగి హైదరాబాద్‌లోని కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న వారే వీరిలో అధికంగా ఉన్నారు. ప్రయాణికుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం హృదయవిదారకంగా మారింది. మృతుల్లో బస్సు డ్రైవర్ దస్తగిరి, లారీ డ్రైవర్ సహా 12 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో కంకరను తొలగించి, అందులో చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు కండక్టర్ రాధ సహా 15 మందిని సురక్షితంగా కాపాడారు. ఈ క్రమంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్షతగాత్రులకు అత్యున్నత వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. మృతులందరి పోస్టుమార్టం ఉస్మానియా ఆసుపత్రిలో ఒకేచోట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

# అభివృద్ధి వేటలో చంద్రన్న..

మొదటి పేజీ తరువాయి

అలాగే రాయలసీమలో భారీ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. మరోవైపు ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు, లైట్ కమర్షియల్ వాహనాల తయారీ లక్ష్యంగా కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా %జుఎ% ఛార్జింగ్ నెట్‌వర్క్ తీసుకురానుంది. ఇది రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్ స్థాపనకు అనంతపురం, కర్నూలు, అమరావతిని హిందుజా పరిశీలించనుంది. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్-ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



# కార్తీక మాసం రద్దీ

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, కాకినాడ జిల్లా పరిధిలోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలకు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల జాబితాను కూడా సిద్ధం చేసి, వాటి వద్ద రద్దీని పర్యవేక్షించాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తర్వాత రోజుల్లో రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. "భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసరాలు, క్యూ లైన్ల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలి. రద్దీకి తగినట్లు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. ఆలయాల సమీపంలోని జాతీయ రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలి" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



### ఆపద్బాంధురాలు
# అనితమ్మ

వెంటనే యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. దగ్గరుండి మరీ వారి వైద్యసేవలను పరిశీలించారు. అమ్మలా మారి వారికి సపర్యలు చేస్తూ.. వారిలో ధైర్యం నింపారు. ఓ సామాన్య మహిళలా మారి గాయపడిన వారికి సపర్యలు చేస్తూ, వారిని ఓదారుస్తూ నిలబడిన హోంమంత్రిని చూసి ప్రజలు నాయకురాలంటే ఇలా ఉండాలి అని అభినందిస్తున్నారు.

# జగన్ పాలన లోజరిగిన మంచిని వివరిద్దాం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" మీరు ఫోకస్డ్‌గా పనిచేయడానికి అవసరమైన శిక్షణ ఇస్తున్నాం. డేటా బిల్డింగ్, డేటా స్టోరేజ్‌తో పాటు సోషల్ మీడియాలో పార్టీ గొంతుకను బలంగా తీసుకెళ్లడం మీ ప్రధాన కర్తవ్యం. కోట్లాదిమంది అభిమానులు మన వెంట ఉన్నారు. జగన్ పాలనలో పేదలు, మధ్యతరగతి వారికి అందిన భరోసా మనకంతా తెలుసు, కూటమి నేతల అబద్దాలు ఒకవైపు మనం చేసిన పనులు చెప్పుకోవడం మరోవైపు ఈ క్రమంలో మన వాణిని మనం బలంగా వినిపించాలి. మనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలి, పార్టీ అనుబంధ విభాగాలకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ పైకి తీసుకురాగలగాలి. నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు సంబంధించి వివిధ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువయ్యేలా డిజిటలైజ్ చేయాలి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిబంధనలు నియమాల మేరకు పనిచేస్తూ మీ సత్తా చాటుకుంటే రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం రాగానే తగిన గుర్తింపు లభిస్తుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్దత కలిగిన సైన్యం పనిచేస్తుంది. డిజిటల్ మేనేజర్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చే సమాచారం క్షేత్రస్థాయి వరకూ తీసుకెళ్ళగలగాలి. మన నాయకుడు జగన్ అడుగుజాడల్లో కోట్లాదిమంది అభిమానులు నడుస్తూ మరోసారి సీఎంగా చేసుకునేందుకు పనిచేస్తున్నారు. మన పార్టీ విధానాలు, సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్ళి కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. మనమంతా చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. నియోజకవర్గ ఇంఛార్జ్ గెలుపులో మీరు ప్రధాన భూమికగా ఉండాల"ని సూచించారు.

# వక్ఫ్ ఆస్తులపై అసదుద్దీన్ పిటిషన్ విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు



యుమీద్ పోర్టల్ కింద యూజర్ బై వక్ఫ్ తో సహా అన్ని వక్ఫ్ ఆస్తులను తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయడానికి సమయం పొడిగించాలని కోరుతూ అసదుద్దీన్ సహా పలువురు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
ఈ విషయాన్ని ముందస్తు తేదీన విచారించకపోవడంతో అత్యవసరంగా విచారించాలని ఒవైసీ తరపున వాదిస్తున్న న్యాయవాది నిజాం పాషా తెలిపారు. వక్ఫ్ తప్పనిసరి రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ముగింపు దశకు చేరుకుందని అన్నారు. ఈ అంశంపై అసదుద్దీన్, ఇతరుల పిటిషన్‌లను అక్టోబర్ 28న విచారణకు ధర్మాసనం ముందుగా జాబితా చేసింది. అయితే వాటిని విచారణకు స్వీకరించలేకపోయింది.కొత్తగా సవరించిన చట్టంలోని 'వక్ఫ్ బై యూజర్' నిబంధనను తొలగించాలని కేంద్రం జారీ చేసిన ఆదేశం ప్రాథమికంగా ఏకపక్షం కాదని, కానీ వక్ఫ్ భూములను అక్రమంగా ప్రభుత్వాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని పిటిషన్ పేర్కొంది. సవరించిన చట్టంలోని వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం ఆరునెలల గడువు ఇచ్చారని, తీర్పు వెలువడే సమయానికి ఐదు నెలలు గడిచాయని, ఇప్పుడు ఒక్క నెల మాత్రమే మిగిలి వుందని న్యాయవాది నిజాం పాషా పేర్కొన్నారు. అన్ని వక్ఫ్ ఆస్తులను జియో-ట్యాగింగ్, డిజిటల్ జాబితాను రూపొందించడానికి జూన్ 6న కేంద్రం ఏకీకృత వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సామర్థ్యం మరియు అభివృద్ధి(ఉమీద్) చట్టం కేంద్ర పోర్టల్‌ను ప్రారంభించింది. ఉమీద్ పోర్టల్ ఆదేశం ప్రకారం, భారతదేశవ్యాప్తంగా నమోదైన అన్ని వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆరునెలల్లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి వుంది.

### నైతిక- మానవ
# కేంద్రీకృత ఎఐ కోసం భారత్ ప్రయత్నిస్తోంది

ఈ విధమైన ప్రయత్నాలు రాబోయే ఎఐ గవర్నర్నెస్‌కు ముందడుగు. ఎఐ ద్వారా రూపొందించే కొత్త కొత్త ఆవిష్కరణలతోపాటు, వాటి భద్రతకు సంబంధించిన వాటిని అభివృద్ధి చేసుకోవడం వంటివి లక్ష్యాలుగా ఉండాలి అని ఆయన సలహానిచ్చారు.
గత దశాబ్దకాలంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో మహిలలు భాగస్వామ్యం పెరిగింది. మనం భారత అంతరిక్షం గురించి మాట్లాడుకునేటప్పుడు భారతీయ మహిళా శాస్త్రవేత్తల గురించి తప్పక ప్రస్తావిస్తాము. పేటెంట్ దాఖలులో దశాబ్దం క్రితం ఈ రంగంలో ఏటా మహిళల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. ఇప్పుడు అది ఏటా 5,000లకు పైగా చేరుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ మెడిసిన్ (ఎస్‌టిఇఎం) విద్యలో మహిళల వాటా దాదాపు 43 శాతంగా ఉంది. ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువ అని మోడీ నొక్కి చెప్పారు. భారతదేశంలో అమ్మాయిలు శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నారా? అని ఒక అభివృద్ధి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి నన్ను అడిగారు. ఈ ప్రశ్నకు భారత్ మహిళా శాస్త్రవేత్తల సంఖ్య గురించి చెప్పగానే.. ఆయన ఆశ్చర్యపోయారు. ఇదీ భారతదేశ పుత్రికలు సాధించిన విజయం అని మోడీ గర్వంగా చెప్పారు.

### ఇక్కడ ప్రజల
# ఆకాంక్షలకు లేవు

- రాజకీయ వ్యవస్థ పూర్తిగా శూన్యం
- నేర స్వభావాన్నే రూల్ ఆఫ్ లా గా నడుపుతున్నారు
- జోగి రమేష్ అక్రమ అరెస్టు దుర్మార్గం
- చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ కు వికృతరూపం
- ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలు నిర్వీర్యం
- రాష్ట్రంలో ప్రజాహక్కులు కలిమింగిన వెలగపండు
- ఈ దుర్మార్గాలకు ఆద్యుడు నారా లోకేష్
- రాష్ట్రంలో నడుస్తుంది నారా వారి రూల్ ఆఫ్ లా
- సజ్జల రామకృష్ణా రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : రాజ్యాంగ ప్రకారం ప్రజల హక్కులను కాపాడుతూ.. రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలు కరిమింగిన వెలగపండులా తయారయ్యాయని.. వైయస్సార్సీపీ స్టేటే కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ఆగ్ర హం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు ద్వారా చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృతరూపం బట్టబయలైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే రాజకీయ వ్యవస్థ శూన్యమైందని.. కూటమి ప్రభుత్వం నేర స్వభావాన్నే రూల్ ఆఫ్ లా గా నడుపుతుందని మండిపడ్డారు. రెండేళ్లలోనే ఇంతటి దారుణమైన పాలన ఉంటే... రానున్న మూడేళ్లలో మరింత వికృతంగా, విచ్చలవిడిగా తయారయ్యే ప్రమాదముందని.. సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులు, మీడియా వీటిని అధ్యయనం చేసి.. జరుగుతున్న దారుణాలను ప్రజలందరికీ చెప్పాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు."
2024 జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం అన్నమాటకు నిర్వచనమే మారిపోయింది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం మెజారిటీ ప్రజల కోరికలు, ఆకాంక్షలన్నింటికీ ఫలానా పార్టీ పరిష్కరిస్తుందని ఎన్నుకుంటారు. ఆ పార్టీ ఆ ప్రభుత్వాన్ని ,రాజకీయ వ్యవస్థ ఉంటుందని అనుకుంటే.. అది 2024 జూన్ తర్వాత ఈ రాష్ట్రంలో శూన్యం అయింది. పాలన గాలికొదిలేయడమో, లేక చేతకాని తనంతో చేయలేకపోవడమన్నది ఒక రకం. కానీ ప్రభుత్వమే నేరస్వభావంతో దాన్నే రూల్ ఆఫ్ లా గా కార్యనిర్వహణలోకి తీసుకొస్తే... అది 2024 జూన్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లా ఉంటుంది. ప్రభుత్వాన్ని నడుపుతున్న వాళ్లే దాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆ నేరస్వభావాన్నే ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తూ.. బ్యూరోక్రాట్స్ లో అలాంటి వాళ్లను దగ్గరకు తీసుకుంటున్నారు. కానివాళ్లను మెడలు వంచడమే, దూరం పెట్టడమే చేస్తుండడంతో వాళ్లు కూడా గత్యంతరం లేక అదే దారిలో పయనిస్తున్నారు. ఇలా ఈ ఏడాది కాలంలో వ్యవస్థలను తమ నేర స్వభావాలకు అనుకూలంగా... తాము చేసే తప్పులకు ప్రొటెక్ట్ చేసేదిలా మార్చివేస్తున్నారు.మాజీ మంత్రి, వెనుకబడిన వర్గాలకు చెందిన బలమైన నాయకుడిగా ఎదిగిన జోగి రమేష్ ను ఏ తప్పు చేయకుండా అక్రమంగా అరెస్టు చేశారు. ఈ కేసు చూస్తే... నేరం జరుగుతున్న మొలకల చెరువు, ఇబ్రహీం పట్నం, అనకాపల్లి, ఏలూరులో నకిలీ మద్యం తయారీ చేస్తున్న చోట పోలీసులు పట్టుకున్నారు. నిన్నా, మొన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చుంటే.. ఈ నకిలీ మద్యం వ్యవహారంలో మా పాత్ర లేదు అని చెప్పడానికి అవకాశం ఉండేది. కానీ సాక్షాత్తూ చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ 2024 అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ లిక్కర్ తయారీ ఫ్యాక్టరీ బయటపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రెండేళ్లు అవుతుంది. ఒకవైపు వైయస్సార్సీపీ నాయకుల తప్పు లేకపోయినా... వారిని అరెస్టులు చేస్తుంటే... రెండేళ్లుగా నకిలీ లిక్కర్ తయారీ మొత్తాన్ని వైయస్సార్సీపీ నేత జోగి రమేష్ ఉన్నాడంటూ అరెస్టు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెట్టడంతో మొదలై... వైయస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను కూడా పెద్ద సంఖ్యలో అరెస్టు చేస్తూ.. తప్పుడు స్టేట్ మెంట్లతో వేరేవాళ్లను అరెస్టు చేసి నెలల తరబడి జైల్లో ఉంచారు. నకిలీ లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న జయచంద్రా రెడ్డికి చంద్రబాబు బీఫామ్ ఇస్తున్న దృశ్యం చూస్తే.. జనరల్ గా బీపామ్ తీసుకున్నప్పుడు పక్కనే కుటుంబ సభ్యులు ఉంటారు. కానీ జయచంద్రారెడ్డి పక్కనే ఆయన ఆత్మలా జనార్ధనరావు పక్కనే ఉన్నాడు. ఇది పక్కన పెట్టి.. ఎప్పుడో కొన్నేళ్ళ క్రితం జోగి రమేష్ తో ఏదో పెళ్లిలో జనావర్ధన రావు ఫోటో దిగితే దాన్ని ఆధారంగా చూపిస్తున్నారు. ఇక్కడ చంద్రబాబుతో బీపామ్ తీసుకుంటున్న జయచంద్రా రెడ్డి, పక్కనే జనార్ధన రావు ఉంటే దాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. వీళ్లద్దరూ ఆఫ్రికాలో వ్యాపార భాగస్వాములుగా ఉన్నారు. వాస్తవానికి నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీ వ్యవహారం బయటపడ్డంతోనే రాష్ట్రంలో ఒక దుమారం చెలరేగింది. మద్యం సేవించే వారిలోనూ ఒక భయం మొదలైంది. దీన్ని డైవర్షన్ చేయడానికి.. సంక్షోభంలో అవకాశాలు ఎదుర్కోవడం అలవాటైన చంద్రబాబు... తక్షణమే నకిలీ మద్యం వ్యవహారాన్ని జోగి రమేష్ వైపు తిప్పాడు. జోగి రమేష్ , వైయస్సార్సీపీకి దెబ్బ కొట్టడంతో పాటు, తన పార్టీ నేతలైన జయచంద్రారెడ్డి ఇతరులను కాపాడే ప్రయత్నం చేశాడు. కేవలం తమ స్వప్రయోజనాల కోసం రాష్ట్రంలో ఉద్దేశపూర్వకంగా, పూర్తి స్పృహతోనే, క్రూరమైన, అణిచివేత ధోరణితో కూడిన పాలన సాగిస్తున్నారు. ప్రత్యర్థుల వాయిస్, ప్రజల ఆకాంక్షలు బయటకు వినిపించకుండా గొంతు నొక్కడంతో పాటు వీరి చేస్తున్న దుర్మార్గాలను ఎదుట వాళ్ల మీద నెట్టడంలో వీళ్లు సిద్ధహిద్దులు. లోకేష్ వీటన్నింటికీ ఆద్యుడు. ముందు అరెస్టు చేసి.. సెల్ఫ్ కన్ఫెషన్ పేరుతో వారే స్టేట్ మెంట్లు తయారు చేస్తున్నారు. కోర్టుల్లో నిలబడినా, లేకున్నా ముందుగా జైల్లో పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ కేసు తీసుకున్నా మూడు అంశాల మీదే నడుస్తుంది. తామనుకున్న వారిని అరెస్టు చేయడం, వారి పేరు మీద స్టేట్మెంట్ రాసుకోవడం, ఎవరి మీద వాళ్లకు కోపం ఉంటే.. వాళ్ల స్థాయిలను బట్టి వారి పేర్లు కూడా కేసులో చేర్చడం పనిగా మారింది. ఇలా నెలల తరబడి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇది నారా వారి కొత్త రూల్ ఆఫ్ లా అని "సజ్జల మండిపడ్డారు.

శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలిసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కార్తీక మాసం పురస్కరించుకొని రెండవ కార్తీక సోమవారం తెల్లవారుజామున సుప్రభాతం సేవతో మొదలై సామూహిక పంచామృతాలు అభిషేకాలు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగినది తదనంతరం స్వామి అమ్మ దర్శించుకున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించి దీపాలు వెలిగించుకుని భక్తి పారవశంతో శైవ క్షేత్రంలో శివ నామస్మరణతో మారుమోగెను ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ మాట్లాడుతూ చాలా పురాతనమైన ఆలయం జనమేజయ ప్రతిష్ట గావించబడిన ఈ క్షేత్రంలో చాలా విశేషమైన మహిమానితమైన శైవ క్షేత్రం కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శించుకున్నారు కమిటీ యాజమాన్యం వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాటు చేయడం చేత భక్తిపార్వశంతో ఈ క్షేత్ర ఓం నమశ్శివాయ అనే అనే పంచాక్షరి నామంతో మారు మ్రోగెను ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణరెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, చెల్లెకాంపల్లి నాగేశ్వర రెడ్డి, గొంగల్ రెడ్డి రామిరెడ్డి, మురళి, మధు, శ్రీకాంత్, శ్రీను, చిన్ని, సునీల్, సుబ్బయ్య, మద్దిలేటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :
ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల ప్రముత్తంగా ఉండాలని పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. పట్టణంలో ప్రైవేటు డాక్టర్ అసోసియేషన్ సమావేశం జరిగింది ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అలాగే అన్ని హాస్పిటల్ లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగింద అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షెనాయ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ బాలకృష్ణరెడ్డి, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ మృదుల, డాక్టర్ సృజన, పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి 50 వేల రూపాయలు విరాళం



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో ఉన్న శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాల యందు ఈరోజు జరిగిన ప్రార్థనలో పాఠశాల సమి తి అధ్యక్షులు డి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు అమెరికాలో ఉంటున్న వారి బంధువులు అయిన టువంటి బి.ఈశ్వరమ్మ 50వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ విరాళం డి.రామ చంద్రా రెడ్డి పాఠశాల ప్రబంధకారిణి సభ్యులకు అందించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ టీచర్ పి.వెంకటరామిరెడ్డి పిల్లలను ఉద్దేశిం చి మాట్లాడుతూ పిల్లలు సక్రమమైన మార్గంలో రావాలంటే కేవలం ఉపాధ్యాయులే కాక తల్లిదం డ్రులు పాత్ర కూడా ముఖ్యమని అన్నారు. అలాగే రిటైర్డ్ టీచర్ ఏ.మురళి నాథ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన విద్యా సహాయం తన వంతుగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధ కారిణి సభ్యులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సరిత అన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కొండూరు విద్యార్థిని ఎంపిక



ప్రజాభూమి, లేపాక్షి :
మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న శ్రావణి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీల్లో శ్రావణి విశేష ప్రతిభ కనబరిచిందన్నారు.

డివిజన్ స్థాయిలో జరిగిన పోటీల్లో రాణించిందన్నారు. రాష్ట్రస్థాయికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 32 మంది అండర్ 17 విభాగంలో పోటీ పడగా ఐదు మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. అందులో శ్రావణి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని వారు తెలిపారు.

ఈనెల ఏడవ తేదీ నుండి 9 వరకు మన్యం జిల్లా పార్వతీపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిని శ్రావణిని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ విజయం

– ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనం!
-వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 గెలుచుకోవడం పట్ల వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికి, అద్భుతమైన పోరాట స్ఫూర్తితో విశ్వ విజేతలుగా నిలిచిన భారత మహిళా జట్టుకు మరియు శిక్షక బృందానికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారతీయ యువతికి గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.ఈ చారిత్రక విజయంలో తెలుగు నేల నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణులు చూపిన అసాధారణ ప్రతిభ మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మన తెలుగు మహిళలు జట్టు విజయానికి చేసిన కృషి చిరస్మరణీయం. వారి అంకితభావం, క్రీడా నైపుణ్యం లక్షలాది మందికి ఆదర్శప్రాయం.మన యువత, ముఖ్యంగా యువతులు, ఈ క్రీడాకారిణులను మార్గదర్శకులుగా తీసుకోవాలి. క్రీడల్లోనే కాక, ఏ రంగంలోనైనా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని వీరు నిరూపించారు. మన క్రీడాకారుల విజయం విజయం సాధించాలనే సంకల్పంతో కూడిన నవ భారతదేశానికి నిదర్శనం. యువత భవిష్యత్తులో అన్ని రంగాలలోనూ సత్తా చాటి, మన భారతదేశాన్ని విజయ పథంలో మరింత ముందుకు నడిపించాలని నేను కోరుకుంటున్నాను.భారత మహిళల జట్టు మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థి దశనుండే సేవాభావాలు అలవర్చుకోవాలి

-సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం




ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థి దశ నుండి సేవాభావాలను అలవర్చుకుని సామాజిక అభివృద్ధికి విద్యార్థులు సహకరించాలని సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలనా అధికారి గంగిరెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని కొల్లకుంటలో సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొల్లకుంట గ్రామంలో ఈ నెల 9వ తేదీ వరకు ప్రత్యేక శిబిరం జరుగుతుందన్నారు. ప్రతిరోజు వివిధ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పారి శుద్ధ్యం, శ్రమదానం వంటి వాటిలో వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలు కూడా విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని తెలిపారు. వాలం టీర్లు ప్రజలతో మమేకమై వివిధ అంశాలపై చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పార్థసారథి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

**సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్సు పొందాలి**
**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ**





ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి
జిల్లాల ప్రస్తుతం ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశిం చారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశిం చారు. అలాగే ఆరోగ్య రక్షణ మంచి వాతావ రణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ ఇన్స్టి ట్యూట్లకు సంబంధించి జిల్లాస్థాయి సిఫారసు కమిటీ ఆమోదచర్యలను తీర్మానించింది. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతో తదుపరి కార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి సమస్యలు లేకుండా బాలల సంరక్షణ కొరకు అవసరమైన మేరకు చర్యలుతీసుకోవాలనిజాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లైసెన్స్ కొరకు 11 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో ఈరోజు 10 మందికి ప్రొవిజన్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన గుంతకల్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి దరఖాస్తును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాల నమోదు కానీ పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పనితీరు మంచి వాతావరణంలో కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్రాల పనితీరు పై ఫిర్యాదులు రాకూడదని ఆయా కేంద్రాల నిర్వాణ సరిగా లేదని ఫిర్యాదులు వస్తే వాటిని రద్దు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిటీ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఓ ఖలీల్, డిసిపిఓ మంజునాథ్ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఐటియూ 10వ జిల్లా మహాసభ సోమవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (అంబేద్కర్ భవన్ ) కామ్రేడ్ సీతారాం ఏచూరి వేదికగా ప్రతినిధుల సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు జి.ఓబుల్, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణల సమక్షంలో 43 మందితో జిల్లా కమిటీ, 16 మందితో అఫీస్ బేరర్స్ తో సిఐటియూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి. ఎల్. నరసింహులు, జిల్లా కోశాధికారిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా ఈఎస్ వెంకటేష్, దిల్షాద్, సి.ఎస్. శ్రీదేవి, పెడబల్లి బాబా, ఉషారాణి, అయూబ్ ఖాన్, ముత్యాలు, కార్యదర్శులుగా సాంబశివ, రాము, వి.శ్రీదేవి, సౌభాగ్య, పైపల్లి గంగాధర్, బాబ్జాన్ తో 27 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.




## అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను..



❖ అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరయితే చర్యలు తప్పవు...
❖ అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాల్సిందే..
❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోను సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాల్సిందేనని, అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరయితే చర్యలు తప్పవని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను హెచ్చరించారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి బలం చేకూర్చేవిధంగా అర్జీలను పరిష్కరించి ప్రభుత్వ ఆశయాన్ని నేరవేర్చాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టిపెట్టి పరిష్కార మార్గం చూపాలన్న కృతనిశ్చయంతో ఉన్నప్పుడే అర్జీల పరిష్కారం అవుతాయన్నారు. అధికారులను కలిసేందుకు శ్రమకోర్చి ఎంతో ఆశతో గ్రీవెన్స్ సెల్ను ఆశ్రయించేందుకు వస్తున్నారన్నారు. అర్జీలు తీసుకునే సమయంలో సంబం ధిత అధికారులు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉన్న తరుణంలో కొందరు అధికా రులు పైఅధికారుల అనుమతి లేకుండా గ్రీవెన్స్కు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించ కపోవడం వంటివి తన దృష్టికి వస్తే సహించేది లేదన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయానికి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనని.. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు, సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనితీరు ఉండాలన్నారు. అర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానని, అర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం చేస్తే, నాణ్యత లేకున్నా సంబంధిత అధికారులపై చర్య లు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ ద్వారా అర్జీలు ప్రజల నుండి 194 అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహాం, డిఆర్డిఏ పిడి ఏఎన్వి నాంచారరావు. గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక

ప్రజాభూమి,పులివెందుల
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించామని వాటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ షేక్షావల్లి, మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వీఆర్వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప, శివయ్య మాల ధరించిన భక్తులకు శ్రీపతి బాలుడు రామమునెమ్మ కుమారుడు శ్రీపతి చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం భిక్ష ఏర్పాటు చేశారు ముందుగా వారు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శివా స్వామి శ్రీపతి బాలుడు దంపతులకు అర్చన లతో పాటు పూజలు నిర్వహించి దుశ్శాలవాతో సత్కరించారు. అనంతరం శ్రీపతి చక్రవర్తి మాట్లా డుతూ అయ్యప్ప మాల ధరించి కఠిన దీక్ష చేపట్టిన భక్తులకు కార్తీక సోమవారం భిక్ష ఏర్పాటు చేయడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఏటా భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తూ వస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే ఈ నెల 15వ తేదీన తమ నివాసంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి అంబుళం పూజ ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గంలోని అయ్యప్ప భక్తులు అందరూ అంబుల పూజలో పాల్గొనాలని ఆయన కోరారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 4, నవంబర్ 2025

## డాక్టర్ బూసి అంజయ్యకు సంతాపం

### దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏలూరు కంద్రికగూడెంలోని శుభలేఖ కళ్యాణ మండపం నందు డాక్టర్. బూసి అంజయ్య సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులు సి వాయిస్ చైర్మన్ బూసి సురేంద్ర బాబు వారి తమ్ముడు లను పరామర్శించి వారికీ తమ ప్రగాఢ సానుభూతిని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు తేరా ఆనంద్, పళ్లెం ప్రసాద్, ముంగర సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## పోతునూరులో ఆక్రమణలు తొలగించండి



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలో కొంతమంది ప్రభుత్వ పంచాయతీ చెరువు భూమి ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వెంటనే పనులు నిలుపుదల చేయాలని పోతునూరు గ్రామానికి చెందిన గండి రాజా పలువురు దెందులూరు తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. స్పందించిన దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి పోతునూరు గ్రామంలోని కనకదుర్గమ్మ తల్లి ఆలయ సమీపంలో 400 గజాల భూమి కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో వెంటనే అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని గ్రామ రెవెన్యూ అధికారి రామ చంద్రరావును ఆదేశించారు. అక్కడ ప్రభుత్వ భూమికి బోర్డును ఏర్పాటు చేయాలని నిర్మాణ పనులు జరిగితే వారిపై కేసులు నమోదు చేస్తామని దెందులూరు తాసిల్దార్ సుమతి హెచ్చరించారు.

## ఐటిడిఎ లో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

### 2కె రన్ మీట్




ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

మండలంలోని కోటరామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసి హక్కుల కోసం పోరాడిన నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు, బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సమావేశాలు, కార్యక్రమాలు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ బిర్సా ముండా ఆదివాసి హక్కుల కోసం పోరాడిన తొలి తరం పోరాట యోధుడని కొనియాడారు. 22 ఏళ్ల ప్రాయంలోనే బ్రిటిష్ వారిపై యుద్ధాన్ని ప్రకటించి వెన్ను చూపని పోరాటం చేసిన ఆదివాసి స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు. ముండా తెగకు చెందిన బిర్సా ముండా 19వ శతాబ్దం చివరిలో బ్రిటిష్ పాలనలో జార?ండ్, బీహార్ ప్రాంతంలో జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. భావితరాలకు బిర్సా ముండా పోరాటపటిమ స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 2కె రన్ మీట్ ను ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాములునాయక్, లక్ష్మి నారాయణ దేవి పేట, కోట రామచంద్ర పురం, పులిరామన్నగూడెం, నందపురం దొరమామిడి ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు, కోటరమచంద్రపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్లు, ఎ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తులో తల్లి దండ్రులదే కీలక పాత్ర

### తల్లిదండ్రుల సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు





ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

పిల్లల భవిష్యత్తు దిశ నిర్దేశం లో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు అన్నారు. ఏలూరు అమీనా పేట లో ఉన్న శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు హాజరై తల్లిదండ్రులకు, ఉపా ధ్యాయులకు పలు కీలక విషయాలను సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి ఎంత ఉందో, తల్లి దండ్రుల బాధ్యత కూడా అంతే ఉందని ఆయన స్పష్టం చేశారు. కేవలం స్కూల్‌పైనే భారం వేయకుండా, తల్లి దండ్రులు ఇంట్లో పిల్లల చదువు, క్రమశిక్షణపై దృష్టి సారించాలని కోరారు. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసమే కాదని, సమాజంలో తలెత్తుకుని జీవించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానం సుమారు 20 సంవత్సరాల నుండి 80 సంవత్సరాలు పాటు వారికి ఉపయోగ పడుతుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ చదువును అభ్యసించడం ద్వారా ఎనలేని విద్యను పొందగలుగుతారని ఆయన వివరించారు. తల్లి దండ్రులు పిల్లల్లో సమయపాలన, క్రమశిక్షణ అలవాటు చేసి, వారి లక్ష్యంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సమన్వయాన్ని పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి ఉపయోగపడుతుందని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమము శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ స్రవంతి వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఈగల్ ఆర్.ఎస్. ఐ ఉదయ భాస్కర్ సూర్య చక్రి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రులు హాజరైనారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలి: బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు బాలాజీ థియేటర్ సమీపంలోని శ్రీ లింగమల్లు శ్రీనివాసేంద్రబాబు మిల్లు ప్రాంగణంలో ఏలూరు అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ స్వాములకు నిర్వహిస్తున్న భిక్షా కార్యక్రమం 33వ రోజుకు చేరుకుంది. సోమవారం సాయి స్వర్ణ మోటార్స్ జనరల్ మేనేజర్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రాంగణంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఏటా స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఎంతో శ్రమతో కూడుకున్న ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, లింగమల్లు శ్రీనివాసేంద్రబాబు, తడికమళ్ళ ప్రసాద్ పాల్గొన్నారు.

## బీసీలపై అక్రమ కేసులు సహించభోము బడుగు బాలాజీ



ప్రజా భూమి ప్రతినిధి – ఉండి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలను అక్రమ కేసుల్లో ఇరికించి అణచివేతకు గురిచేస్తున్నారని వైస్సార్సీపీ ఆర్ టి ఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ ఆరోపించారు. నకిలీ మద్యం తయారీలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాత్రపై విచారణ జరిపించడం మానేసి, గతంలో చంద్రబాబు నాయుడు సవాల్ చేశారనే అక్కసుతో అద్దేపల్లి జనార్దన్ తో తప్పుడు వాంగ్మూలం చెప్పించి,బలమైన బీసీ నాయకుడు అయిన జోగి రమేష్ ని ఇరికించారని చెప్పారు. చంద్రబాబు నాయుడకి చిత్తశుద్ధి ఉంటే సీబీఐతో,ఎందుకు ఎంక్వయిరీ చేయించాలని చెప్పారు. జోగి భార్య కుమారులను, సోదరుడుని కేసులో ముద్దాయిలుగా చేర్చి మొత్తం కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.రాబోయే రోజుల్లో ఎన్నికల్లో బీసీలందరూ కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## 15 నిమిషాల వ్యవధిలో తప్పిపోయిన బాలికను కనుగొన్న రూరల్ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా



సోమవారం ఉదయం 9:59 గంటలకు ఏలూరు రూరల్ మండలం మాదే పల్లి గ్రామానికి చెందిన ఒక బాలిక తప్పిపోయినట్లు 112 ఫోన్ చేసి బాలికతల్లి సమాచారం అందించింది. ఏలూరు రూరల్ పోలీసులు తప్పిపోయిన బాలికను, కేవలం 15 నిమిషాల స్వల్ప వ్యవధిలో గుర్తించి, ఆమెను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించింది. ఈ తక్షణ స్పందన పట్ల బాలిక తల్లిదండ్రులు పోలీసు సిబ్బందిని హృదయ పూర్వకంగా తెలియజేశారు. జరిగిన సంఘటన వివరాలు ప్రకారం సోమవారం ఉదయం 09:59 గంటలకు, ఏలూరు గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదే పల్లి గ్రామం నుండి డయల్ 112కు అత్యవసర కాల్ ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ కు అందింది.?ఫిర్యాది జయమంగళ మహా లక్ష్మి అనే మహిళ తన కుమార్తె, జయ మంగళ యువస్మిత వయస్సు 12 సంవత్సరాలు, గత మూడు గంటలు గా కనిపించడం లేదని ఫిర్యాదు పేర్కొంది. పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి సంబంధ పోలీస్ స్టేషన్ కు అధికారుల సమాచారాన్ని బదిలీ చేశారు .పోలీసుల తక్షణ చర్య సమాచారం అందిన వెంటనే, ఏలూరు రూరల్ ఎస్ఐ నాగబాబు తమ సిబ్బందితో కలిసి అప్రమత్తమై, వెంటనే మాదేపల్లి గ్రామానికి చేరుకొని 15 నిమిషాల్లో ఎస్ఐ నాగబాబు, సిబ్బంది సమర్థవంతంగా గాలింపు చర్యలు చేపట్టి, కేవలం 15 నిమిషాల వ్యవధి లోనే తప్పిపోయిన బాలిక యువస్మిత ను గుర్తించారు. బాలికను సురక్షితంగా ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. బాలిక ఇంటి నుండి వెళ్ళడానికి కారణం. పోలీసుల విచారణలో, బాలిక తల్లి దండ్రులు ఆమెను హాస్టల్ లో చేర్చాలని కోరుకోవడం తోనే, హాస్టల్‌కు వెళ్లడానికి ఇష్టం లేక, ఆమె ఇంటి నుండి వెళ్ళి పోయినట్లు తెలిసింది. తప్పిపోయిన తమ కుమార్తెను ఇంత త్వరగా, సురక్షితంగా వెతికి పట్టుకున్నందుకు బాలిక తల్లిదండ్రులు ఎస్ఐ నాగబాబుకి, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తాడిచర్ల గ్రామంలో శివాలయంలో లక్ష బిల్వర్చన





ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

కార్తీక మాసంలో ప్రతి శివాలయం శివనామ స్మరణతో మార్మోగు తున్నాయి. ప్రత్యేక పూజలు, దీపారాధ నలు, హెూమాలు, నిర్వహిస్తున్నారు. తాడిచర్ల గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద లక్ష బిల్వర్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిగినది. ఆలయపూజారి రేణుశర్మ, ఆలయ కమిటీ పరివేక్షణలో పెద్దఎత్తున నిర్వహింప చేశారు.

## ప్రజా సేవలో ముందుండే నాయకుడు 'రాయింకుల'




ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట

ప్రజా సేవలో ముందు వరస లో ఉండే మన కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఇప్పుడు దైవ సేవలో కామవరపుకోట ఫ్రెండ్స్ సర్కిల్ వారి పర్యవేక్షణలో గత 11 సంవత్సరాలు గా వీర భద్రవస్వామీ వారి ఆలయ ప్రాణగనం లో జరుగుతున్న అయ్యప్ప స్వామి మాలదారులకు బిక్ష ఇచ్చే కార్యక్రమం లో ఈ రోజు బిక్ష ఏర్పాటు చేసి భక్తులు కి బిక్ష వడ్డన చేశారు. ఈ కార్యక్రమం లో ఎపి స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్న బాబు ,డాక్టర్ సుబ్రమణ్యం , నెల్లూరి ప్రభాకర్ , టౌన్ ప్రెసిడెంట్ బి సత్యనారాయణ , నార్ని శివయ్య గారు,హరీష్ , రామన్న పాలెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పలపాటి మోహన్ రావు , మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్ కిరణ్ , పాకలపాటి గాంధీ , రామయ్య, చెరుకూరి రవి ,వంశీ కుచలపాటి మహేష్ , బచ్చు సర్వేశ్వారావు, మండల సోషల్ మీడియా యానాది పీటర్ , కామవరపుకోట గ్రామ చుట్టుప్రక్కల గల అయ్యప్ప స్వామి పీటాలు, భవానిలు, స్థానికులు పాల్గొన్నారు.

## డాక్టర్ బూసి అంజయ్యకు సంతాపం తెలిపిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు



ఏలూరు కంద్రికగూడెం లోని శుభలేఖ కళ్యాణ మండపం నందు డాక్టర్. బూసి అంజయ్య సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులు సి వాయిస్ చైర్మన్ బూసి సురేంద్ర బాబు వారి తమ్ముడు లను పరామర్శించి వారికీ తమ ప్రగాఢ సానుభూతిని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు తేరా ఆనంద్, పళ్లెం ప్రసాద్, ముంగర సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

### రాష్ట్ర రోడ్డు, జిల్లా పరిషత్ రోడ్డు, గ్రామపంచాయతీ రోడ్డు అయిన

# మా గ్రామాలలో రోడ్లు మేమే బాగు చేయించుకుంటాం

ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట



ఏ రోడ్డు అయినను మా గ్రామ సరిహద్దులలో మేమే బాగు చేసుకుంటాం అంటూ ఆయా గ్రామాల నాయకులు ముందుకు వస్తున్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఏలూరు టు జంగారెడ్డిగూడెం రోడ్డు గోతులు పడి ఆ రోడ్డు పై ప్రయాణించే ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు టూ వీలర్స్ పై ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సైతం బస్సులు నడపలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను ఆ గ్రామంలోని పెద్దలు నాయకులు ఈ రోడ్డు ఇంత అధ్వానంగా ఉండటం గమనించి ఈరోజు తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ పూత బాలాజీ కుమార్ ఆధ్వర్యంలో రెండు ప్రోక్లైన్ ఏర్పాటు చేసి సుచి వాటర్ ప్లాంట్ వద్ద నుంచి ఏలూరు టు జంగారెడ్డిగూడెం రహదారిపై ఏర్పడిన గోతులను చదును చేసుకుంటూ వీరిశెట్టి గూడెం అడ్డరోడ్డు వరకు చదును చేయడం జరిగింది.ఈ రహదారిపై వెళ్తున్న వాహనదారులకు ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులకు ఎలాంటి అంతరాయం కడగకుండా రోడ్లపై ఏర్పడిన గుంతలు చదును చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వర్షాలు పడటంతో రోడ్లపై బాగా గుంటలు ఏర్పడ్డాయని వర్షాలు కారణంగా రోడ్డు మరమ్మత్ పనులు చేయడం ఆలస్యం అయిందని త్వరలోనే ఏలూరు టు జంగారెడ్డిగూడెం వరకు రోడ్డు మరమత్ పనులు జరుగుతాయని అలాగే వీరిశెట్టి గూడెం గ్రామంలో కూడా వీరిశెట్టి గూడెం లో కూడా త్వరలోనే రోడ్డు మరమత్ పనులు నిర్వహిస్తామని,తడికలపూడి గ్రామంలో గ్రామ నాయకులు పెద్దలు ఆధ్వర్యంలో గుంతల పూడుస్తున్న వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ రామకృష్ణ,బొంతు వెంకటేశ్వర రావు, తూత లక్ష్మణరావు, తడికలపూడి కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్‌చైర్మన్ పూత బాలాజీ కుమార్, మాజీ సర్పంచ్ మెరుగు సుందర్రావు, ఏనుగు సత్యనారాయణ, నల్లూరి సత్తిబాబు, సిరిగి బత్తుల నాగరాజు, కోలా విశ్వేశ్వరరావు, వెర్రి ధర్మలింగేశ్వరరావు,గుడి ఆకుల జగదీశ్వరరావు, మెరుగు రమేష్ అనిల్ గ్రామంలోని పెద్దలు పాల్గొన్నారు.

## "స్వర్ణ పోలవరం విజన్ యాక్షన్ బుక్" ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా స్వర్ణ పోలవరం విజన్ యాక్షన్ బుక్ ను పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి దిశా ప్రణాళికలో, పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన "స్వర్ణ పోలవరం విజన్ యాక్షన్ బుక్" ను శాసనసభ్యుడు చిర్రి బాలరాజు సోమవారం, కోట రామచంద్రపురం ఐటిడిఎ కార్యాలయంలో ఆవిష్కరించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సేవలు, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి పలు అంశాలపై రూపొందించిన ఈ విజన్ యాక్షన్ బుక్‌ను పోలవరం విజన్ యాక్షన్ ప్లాన్ యంగ్ ప్రొఫెషనల్ జె. జగదీశ్వరరావు,మరియు పి4 టీం ఆధ్వర్యంలో రూపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పీవో రాములు నాయక్, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 4 నవంబర్, 2025

## ఇర్రిపాక శివాలయానికి పోటెత్తిన భక్తజనం

### కార్తీక మాసం రెండవ సోమవారం శివ కేశవులు దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన జనం



జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల క్షేత్రంలో కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని భక్తులు వేలాదిగా తరలివచ్చి పుణ్యానది ఏలేరులో స్నానం చేసి శివకేశవల దర్శనం చేసుకున్నారు. తెల్లవారుజాము మూడు గంటల నుంచి స్వామివారు అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించిన భక్తులు. ముఖ్యంగా ఈ క్షేత్రంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ స్వహస్తాలతో జ్యోతిర్లింగాలకు అభిషేకాలు నిర్వహించుకుని కోటి పార్థివలింగాల కుంభాభిషేకం చేసి నిక్షిప్తం చేసిన ప్రదేశంలో స్థానమాచరిస్తూ తమ కోరిన కోరికలు సిద్ధించే కల్పవల్లి ఈ క్షేత్రంలో శివకేశవులు దర్శించుకుంటే సకల పాపాలు నశిస్తాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆర్యవైశ్య మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపనకు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి



జగ్గంపేటనియోజకవర్గం గండేపల్లి ఆర్యవైశ్య సంఘం వారి మినీ కళ్యాణ మండపం శంకుస్థాపనకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ఆర్యవైశ్య మినీ కళ్యాణ మండపం కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య వనభోజనాల్లో పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండేపల్లి ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా నేను ముందుంటానని మినీ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వ సహకారం కూడా అందిస్తామని నా సహాయ సహకారాలు కూడా అందిస్తారని అన్నారు. స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజల్లూరి ప్రదీప్, మామిడిపాక వెంకటరత్నం, వాకచర్ల బాబ్జి, వాకచర్ల నాగేశ్వరరావు, వాకచర్ల గోపి, మాతంశెట్టి రాము, సత్యవరపు బాబి, సత్య వరపు ప్రసాద్, ఎలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చాగంటి సత్యనారాయణమూర్తి, వెంపాటి రాజు, మాగంటి బాబి, ఇప్పర్ల బాబి, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మిస్సింగ్ కేసును ఎనిమిది గంటల్లోనేచేదించి కుటుంబ సభ్యులకి అప్పగించినప్రతిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిదిలో నిన్న అనగా నవంబర్ 2 వ తేది మధ్యాహ్నం సమయం లో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాలిక సరిగ్గా చదవట్లేదని తల్లిదండ్రులు మందలించగ ఇంట్లో వున్న సుమారు 15 లక్షల బంగారం, 50 వేల రూపాయలు క్యాష్ తో ఇంట్లో నుండి వెళ్ళిపోయిన మిస్సయిన కేసు లో మిస్సింగ్ బాలిక ను పత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం తక్షణమే స్పంచించి సెల్ ఫోన్ టెక్నాలజీ ఉపయోగించి రావులపాలెం పరిసర ప్రాంతాలను వెతికించి, భీమవరంలో బాలిక ని పట్టుకుని 8 గంటల్లో మిస్సింగ్ బాలికను ఆచూకి గుర్తించి తల్లిదండ్రులు కు అప్పగించిన ప్రత్తిపాడు పోలీస్. బాలిక మిస్సింగ్ కేసు రిపోర్ట్ కాగానే సి ఐ ప్రత్తిపాడు పర్యవేక్షణలో తక్షణ చర్యలు తీసుకొని, ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టి, సెల్ ఫోన్ టెక్నాలజీ ఆధారంగా 8 గంటల్లో మిస్సింగ్ బాలికను, బంగారం, క్యాష్ తో ఆచూకి గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్తిపాడు ఎస్ఐ యస్. లక్ష్మి కాంతం సోమవారం అప్పగించారు.

## సీఎంఆర్ఎఫ్ చిక్కులు పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో రాజు గారి కోట ఆవరణలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పిఠాపురం నియోజకవర్గం సంబంధించి మండలాలు పిఠాపురం, పిఠాపురం టౌన్ మరియు యు కొత్తపల్లి, గొల్లప్రోలు టౌన్, గొల్లప్రోలు మండలాలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం రాజా వారి కోట ఆవరణలో గల పార్టీ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే వర్మ.మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం లో సీఎంఆర్ చెక్కులు 52 మంది లబ్ధిదారులకు 28 లక్షల రూపాయలురాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు ఆసుపత్రి వైద్య ఖర్చులు కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేశారని అన్నారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే, కుటుంబం మొత్తం కలత చెందుతుంది అని, కుటుంబలో ఒకరు అనారోగ్యానికి గురికావడం నిజంగా బాధకారంగా ఉంటుంది అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ అధ్యక్షులు బొజ్జా సతీష్, మండల అధ్యక్షులు సకుమళ్ళ గంగాధర్ రావు, బర్ల అప్పారావు, గాది రాజు, చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, సెక్రెటరీ కోరుప్రోలు శ్రీనువాస్, , పిల్లి చిన్న, కౌన్సిలర్లుఅల్లవరపు నగేష్, రాయుడు శ్రీను బాబు కోళ్ల బంగారు బాబు, కార్యకర్తలు మూగు నాలం స్వామి చింతపల్లి రాజు సత్తిబాబు, సురవరపు సుబ్బారావు, అడ్డగార్ల శివ, ఎలుబండి బాబులు, కంబాల రమణ, సనపయ్య, బండి నాగేంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం లో అలసత్వం వద్దు

### ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం. ప్రజాభూమి ప్రతినిధి.

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజల నుంచి సుమారుగా 270 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని చెప్పారు. సరైన విధంగా అర్జీదారులకు సమాధానాలు ఇవ్వాలని, అర్జీదారులతో అధికారుల ప్రవర్తన విషయంలో మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశి క్షణతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మార్గదర్శకాలు పాటించడంలో ప్రవర్తన పరంగా కొందరు అధికారులలో లోపాలు కనిపిస్తున్నాయని వీటిని సరిదిద్దుకోవాలన్నారు. వీటిని సరిదిద్దుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తిచేయాలని, సమస్య పరిష్కార అధికారి గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీ దారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు చేయాలన్నారు .రాష్ట్ర ప్రభు త్వ అత్యంత ప్రతిష్టాత్మక పీజీఅర్ఎస్ కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ యస్ లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్య తతో పరిష్కారం చూపాలన్నారు ప్రజా సమస్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా అధ్యయనం చేసి తమ సిబ్బంది ద్వారా నిర్ణీత గడువు లోపుగానే పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదా రులతో స్వయంగా అధి కారులు మాట్లాడాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా సమస్యలు పరి ష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు సూచించారు . ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా,డిఆర్ఓ కె మాధవి డిపిఓ శాంత లక్ష్మి, డి ఎల్ డి ఓ లు రాజేశ్వరరావు వేణుగోపాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్, డీఈవో షేర్ సలీం భాష జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

- స్వర్గీయ డాక్టర్ గోలి సత్య కృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు
- ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ నిర్వహణ



జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట కు చెందిన స్వర్గీయ డాక్టర్ గోలి సత్య కృష్ణ .జ్ఞాపకార్థం వారి శ్రీమతి గోలి సూర్యకుమారి, కుటుంబ సభ్యులుఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ గోలి సూర్యకుమారి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, సిద్ధ రామ్ పవన్ కుమార్ మండపాక అప్పన్న దొర, పీల మహేష్, ఎండి కాజా, వెలిశెట్టి బుజ్జి, రీస్ రమణ, నకిరేడ్డి సూర్యావతి, యల్లమిల్లి సీఎం, అల్లు అంజిబాబు, గంటా రమణ, మారిశెట్టి గంగ, చేలికాని హరిగోపాల్, తోట అనిల్, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలతో బాధపడుతున్న బాలుడికి 60,000 ఆర్థిక సహాయం

### టీం మణికర్ణిక నుండి మానవతా సహకారం

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.




జగ్గంపేట నియోజకవర్గంకిర్లంపూడి మండలంలోని బూరుగుపూడి గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు సాయి దత్త కాలిన గాయాలతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు మణికర్ణిక యువజన సంఘం ముందుకొచ్చింది.దాతల నుండి విరాళాలు సేకరించి రూ.55,000 చెక్ రూపంలో, రూ.5,000 నగదు రూపంలో ం మొత్తం రూ.60,000 ఆర్థిక సహాయాన్ని బూరుగుపూడి గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రవి సమక్షంలో బాలుడి తల్లి వరలక్ష్మి కి అందజేశారు.ఈ సందర్భంగా మణికర్ణిక సంస్థ వ్యవస్థాపకురాలు గున్నాబత్తుల పూజా అనూష మాట్లాడుతూబాబుకు సహాయం చేయడానికి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన ప్రతి దాతకు మా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.అలాగే గ్రామ సర్పంచ్ పాఠంశెట్టి రవి మాట్లాడుతూమణికర్ణిక యువజన సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవి. ఈ టీం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మణికర్ణిక ఉపాధ్యక్షుడు మొగలంక శ్రీనివాస్, సభ్యులు స్వామి,రమేష్ పాల్గొన్నారు.

## అన్నవరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు నిరసన దీక్ష



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని అన్నవరం ఉమ్మడివరం గ్రామాల మధ్య వారధి లేక అవస్తలు పడుతున్న నేపద్యంలో సోమవారం అన్నవరం వాగు వద్ద స్థానిక గిరిజనులు, ప్రజాప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిరసన దీక్షకు పూనుకున్నారు.



అన్నవరం బ్రిడ్జి దగ్గర నిరసన దీక్ష చేస్తున్న విఆర్ పురం మండలం ప్రజానీకం మద్దతుగా ఆటోవాలలు స్వచ్ఛందంగా నిరసన దీక్ష పాల్గొని అన్నవరం బ్రిడ్జి పనులు మొదలుపెట్టి వరకు ఆందోళన చేస్తామని ఆందోళనకు బైఠాయించారు. దాదాపు 4సంవత్సరాల నుండి 40గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కానీ ప్రభుత్వ యంత్రంగం హామీలతో కాలం గడుపుతుందే తప్ప పరిస్కారమార్గం చూపించడం లేదు, వర్షాలు పడి వాగులు ఉప్పొంగితే అత్యవసర పరిస్థిలలో హాస్పిటల్ కి వెళ్లే మార్గం లేక అమాయక ప్రజలు ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయి, ఈ సమస్య పట్ల స్థానిక ఐ టి డి ఏ పి. వో గారికి ఎన్నోసార్లు వినతిపత్రంలు ఇచ్చి సమస్య వారి దృష్టికి తీసుకువెళ్లిన పరిస్కార మార్గం చూపించడం లేదు. దీనికి ప్రత్యామన్యాయం లేక స్థానిక 40 గ్రామాల ప్రజలు అన్నవరం బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దీనితో రంగలోకి దిగిన పోలీస్ మరియు రెవిన్యూ యంత్రంగం ఆందోళన కారులను నిరసనలు విరమించాలని చెప్పి ధర్నాను విరమింప చేయాలని చూడగా, దీంతో ఆందోళన కారులు ససేమిరా అని అధికారులతో వాదనకు దిగి, ఐ. టి. డి. ఏ. పి. వో వచ్చి సమస్య కు పరిస్కారం చూపే వరకు ధర్నా కార్యక్రమం విరమించేది లేదని బైఠాయించారు. దీంతో చింతూరు ఐ టి డి ఏ నుంచి ఏపివో వచ్చి సర్ది చెప్పడానికి ప్రయత్నం చేసిన స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎన్ని రోజులైనా ఇక్కడే ఉంటామని అనడంతో ఏపీవో కలెక్టరేట్ ఫోన్ చేయగా స్పందించిన కలెక్టర్ 10 రోజుల్లో పనులు మొదలు పెడతామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో పాల్గొన్నవారు ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపిటీసీ లు పూనం. ప్రదీప్ కుమార్, బంధం విజయలక్ష్మి, పిట్ట రామారావు, లీలా కృష్ణ, సర్పంచులు కారం బుచ్చమ్మ, పూనెం సరోజిని, సవలం మారయ్య, ఉప సర్పంచ్ లక్ష్మణ్, సిపిఎం జిల్లా నాయకులు సున్నం రాజులు, సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్మూర్తి, వడ్లది రమేష్, మండల నాయకులు కారం సత్తిబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, గుండేపూడి లక్ష్మణరావు, పండ వెంకటేశ్వర్లు, సిక్కాల రామారావు, సోడి మల్లయ్య, కారం సీతయ్య, కుంజ కన్నయ్య, సుధీర్, తాసిల్దార్ సరస్వతి, ఎస్ఐ సంతోష్ కుమార్, వారి సిబ్బంది, 40 గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లవిల్లిలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ లక్ష్యం

### కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ఉప్పలగుప్తం

అమలాపురం నియోజకవర్గంఉప్పలగుప్తం మండలం,గొల్లవిల్లి గ్రామంమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగిందనఈ కార్యక్రమంలో పాల్గొన్నఉప్పలగుప్తం మండల అధ్యక్షులు బద్రి బాబ్జి ,జడ్పీటీసీ సభ్యులు గెడ్డం సంపదరావు ,సర్పంచ్ జొన్నాడ లక్ష్మీదుర్గ చిన్ని ,రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చిక్కం బాలయ్య కాపు ,గ్రామ కమిటీ అధ్యక్షులు బడుగు గణేష్ ,కడిమి చిన్నవరాజు ,యర్రంశెట్టి రామచంద్ర రావు ,సలాది సతీష్ ,నియోజకవర్గ ఆర్.టీ.ఐ విభాగం అధ్యక్షులు నల్ల సూర్యప్రకాశ్ ,నియోజకవర్గ ఎస్.సి సెల్ అధ్యక్షులు గెడ్డం కిరణ్ కుమార్ ,మండల బి.సి సెల్ అధ్యక్షులు యనమదల పల్లంరాజు , సలాది శివాజీ ,సుంకర బుజ్జి ,పోలిశెట్టి వీరబాబు ,దులం సూరిబాబు ,దేవరపల్లి వెంకటేశ్వరరావు ,ములపర్తి నవీన్ ,దేవరపల్లి రాంబాబు ,గుత్తుల బోసు ,ధోనిపాటి రాంబాబు ,జీనిపే మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

మోంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా కురిసిన భారీ వర్షాలు కారణంగా అంటూ రోగాలు ప్రబలకుండా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ అన్నారు. గ్రామంలో ముగ్గు బ్లీచింగ్ చెల్లిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అలాగే దోమలు ఉన్నప్రాంతాలలో రసాయనాలను పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గణపతి విఆర్ఓ దొరబాబు సచివాలయం సిబ్బంది నల్లా సతీష్. కొలిశెట్టి ప్రకాష్.కె భాస్కరరావు వీర వేణి.నిర్మల శివ. జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట, మొద్దులగూడెంలలో ఒకే ఆరోగ్యం జాతీయ ప్రజారోగ్య అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పి హెచ్ సి, జీడిగుప్ప పరిధిలోని సీతంపేట, మొద్దులగూడెం ల లో, వైద్యాధికారి, డాక్టర్ నిరంజన్ కుమార్, నేత్రుత్వంలో, “ఒకే ఆరోగ్యం” జాతీయ ప్రజారోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, డాక్టర్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ “ఒకే ఆరోగ్యం” కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం మానవుల ఆరోగ్యం అనేది మన చుట్టూ, మనతో సంబంధం కలిగి ఉన్న జంతువుల, వన్యప్రాణుల ఆరోగ్యం, మన ఉమ్మడి బౌగోలిక పర్యావరణంతో దగ్గరి సంబందాన్ని, ప్రభావాన్ని కలిగి ఉందనే విషాన్ని అవగాహన కలిగించడం అని తెలిపారు. అందుకే మానవ – జంతు – పర్యావరణ ప్రదేశ సంబందం కారణంగా ఉత్పన్నమయ్యే ప్రజారోగ్య ముప్పులను మరియు సంక్రామించే వ్యాధులను నివారించడానికి ఈ “ఒకే ఆరోగ్యం” అనే ప్రజా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మన చుట్టూ ఉన్న జంతువులు, వన్యప్రాణులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం, మన చుట్టూ ఉన్న పర్యావరణం కూడా శుభ్రంగా, స్వచ్ఛంగా ఉండేలా చూసుకునే, వ్యవహరించే భాద్యత మనపైనే ఉందని ప్రజలు గుర్తించాలని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ 3న “ఒకే ఆరోగ్యం” యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మరియు “అందరికీ ఆరోగ్యం” లక్ష్యాన్ని సాధించడానికి వివిధ రంగాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి “ఒకే ఆరోగ్య దినోత్సవం” జరుపుకుంటారు. ఈ దినోత్సవం “ఒకే ఆరోగ్య” చట్రం కింద జరుగుతున్న ప్రయత్నాలను హైలైట్ చేయడానికి, జూనోటిక్, ఇతర ఉద్భవిస్తున్న అంటు వ్యాధులను నివారించడానికి, నియంత్రించడానికి అంతర్–రంగాల సమన్వయాన్ని బలోపేతం చేయడానికి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలానే ఈ రోజు నుండి 9 వరకు వారం రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి పున్నమ్మ, ఏ ఎన్ ఎం లు, బూబామ్మా, వెంకటలక్ష్మి, స్థానిక ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఆదినారాయణ, బాబు, శారద, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయండి, అలాగే మండలంలో కీలకమైన అధికారుల ఖాళీ స్థానాలు పూర్తిచేయాలని ఆయన కోరారు. మండలంలో ఇంచార్జ్ అధికారులను నియమించినప్పటికీ వారు విధులకు కరువుయినారనీ మండలంలో కీలక అధికారులు, తహసిల్దార్ ,ఎస్సై, వైద్యాధికారీ, పశు వైద్యాధికారులు, ఎలక్ట్రికల్ ఏఈ, ఉన్న ఎంపీడీవో, కొన్ని నెలలుగా లేక ప్రజలు, రైతు లు పాడీ రైతులు, తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. సూరేపల్లి, తక్కళ్లపల్లి, ఇలా చాలా గ్రామాలలో ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో సైడ్ కాలువలు లేక ఉన్న సైడ్ కాలువలకు పూడిక తియాక వచ్చిన చిన్న పాటి వర్షానికి సూరేపల్లి ఎస్సీ కాలనీలో చిన్నపాటి కుంటల వలె మురికి నీరు నిలుస్తాన్నాయి, ఆ మురికి నీటి లో ప్రభుత్వం దృష్టికి తెలిసే విదంగా పిచ్చి మొక్కలు నాటి నిరసన తెల్పిన కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు, అలాగే గ్రామాలలో కాలనీల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, సిసి రోడ్లు, కంప చెట్లు తొలగించండి, అని సచివాలయాల వద్ద ధర్నాలు చేసిన కూటమి ప్రభుత్వాధికారులు స్పందించకపోవడం దారుణం. అలాగే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొద్దిరోజులకే పల్లె పండుగ కార్యక్రమానికి వచ్చిన వచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణికి అరకటివేముల గ్రామంలో పూర్తిగా సైడ్ కాలవలలో మురికి నీరు నిలిచిన్నాయి, సైడ్ కాలువలను వెంటనే బాగుచేయండి అని అర్జీ ఇవ్వడం జరిగిందని ఇంతవరకు అసమస్య పరిష్కరించకపోవడం చేయకపోవడం దారుణం. ఇప్పటికయినా మండలంలో తహసీల్దారుని, ఎస్సైని, వైద్యధికారిని, ఎలక్ట్రికల్ ఏఈనినిమించిపై సమస్యలు వెంటనే పరిసరించి ప్రజలను రైతుల సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాం, లేని పక్షంలో పెద్ద ఎత్తున రోడ్డుమీద ఆందోళన చేయాల్సివస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కె,బాలు డిహెచ్పిడి మండల అధ్యక్షులు డి పెద్దన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సురేంద్ర, వెంకటనారాయణ, పెద్దిరాజు, పెద్దకొండయ్య, ప్రకాష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

ప్రజా భూమి,ధర్మవరం





వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ధర్మవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర నాథ్ రెడ్డి, వై.యస్.ఆర్ విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్ కలసి పలు కళాశాలల్లో విద్యార్థులు పిపిపి విధానానికి వ్యతిరేకంగా సంతకాలు చేసి మద్దతు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం కుట్రలతో పేదలకు వైద్య విద్యను,వైద్యాన్ని దూరం చేయాలని ప్రైవేట్ వారికి కట్టబెడుతున్న పద్ధతి రాష్ట్రములో ఏర్పడిందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు మీ కుటుంబానికి సమాజానికి తెలియజేయాలని ఉద్యమానికి మద్దతుగా నిలవాలని, కూటమి ప్రభుత్వం దిగి వచ్చేవరకు విద్యార్థి ఉద్యమాలు బలంగా చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేసుకోవాలని లేనిచో ప్రజా ఉద్యమంలో కూటమి ప్రభుత్వం కనుమరుగైపోతుందని ప్రభుత్వానికి వారు హితవు పలికారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంజీవరాయునిపల్లెలో పట్టణంలోని బాల యేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం వాలంటీర్లు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరీష్ ఆధ్వర్యంలో మురికి కాలువల శుభ్రత - ఆరోగ్యానికి భద్రత అనే నినాదంతో వాలంటీర్లు గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేసి, చెత్తా చెదారాన్ని తొలగించారు. అదే విధంగా దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడరును చల్లారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మురికి కాలువలు దోమలకు నిలయాలు, వాటి ద్వారా అనేక రోగాలు వస్తాయని, అందుకే అవి పెరగకుండా మురికి లేకుండా చూసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఆత్మ రక్షణ శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత, మునిసిపల్ ఉన్నత పాఠశాలలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి పేరిట ఆత్మరక్షణపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నంత పాఠశాలలో శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినిలకు ఆత్మరక్షణ విద్యలను నేర్పించడం జరుగుతుందన్నారు. మార్షల్ ఆర్ట్స్ ద్వారా మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటామని, ఆరోగ్యంతో పాటు అన్ని విధాలా విద్యార్థులు మాస్టర్ రఫీక్ అహ్మద్, గంగాధర్ లు విద్యార్థినిలకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ శిక్షణను రెండు నెలల పాటు ఇవ్వనున్నట్లు చెప్పారు. రూపేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హిందూపురం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలల్లో కరాటే మాస్టర్లు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం, ఫిజికల్ డైరెక్టర్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### -కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన వైకాపా నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆరోపించారు. బెల్ట్ షాపులతో పాటు కల్తీ కల్లు విక్రయాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ఇటీవల కల్తీ కల్లు సేవించి హిందూపురం రూరల్ మండలం చౌళూరు గ్రామానికి చెందిన 10 మంది తీవ్ర అస్వస్థతకు గురై గౌరీబిదనూరు మానస ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో సోమవారం ఆయా బాధితులను గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్తీ కల్లు సేవించి ఆసుపత్రి పాలైన బాధితులను ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. కనీసం ఆయా బాధితులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. అనారోగ్యం పాలైన బాధితులు సొంత డబ్బులతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు హిందూపురాన్ని కల్తీపురంగా మార్చేశారని ఎద్దేవా చేశారు. కనీసం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే బాలకృష్ణ వెంటనే స్పందించి కల్తీ కల్లు బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూపురంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్తీ కల్లు ఏరులై పారుతోందని, కల్తీ కల్లు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్న విషయం తెలిసినా కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బెల్ట్ షాపును నిర్వహణ, కల్తీకల్లు విక్రయాలపై చర్యలు తీసుకోకపోతే వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపిహెచ్‌నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఆస్తిని కాపాడాలి

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాయకుల డిమాండ్- సంఘం ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేత

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ పట్టణంలోని ప్రధాన ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన కోట్లాది రూపాయల విలువైన భూమి కొంతమంది వ్యక్తులచే అన్యాక్రాంతమైందని మండలంలోని ఎన్డీఏ నాయకులు అధికారుల ముందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గుంజేపల్లి రెవెన్యూ సర్వే నంబర్ 893/1లో ఉన్న సుమారు 2.40 ఎకరాల సహకార సంఘ భూమిపై కొందరు అక్రమంగా ఆక్రమణలు చేసి, ఆ స్థలంలో వాణిజ్య కేంద్రాలు, నివాస గృహాలు నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో ముదిగుబ్బ ఎన్డీఏ నాయకులు సహకార సంఘం ప్రత్యేక అధికారి జనార్ధన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. సంఘానికి చెందిన ఆస్తులను సత్వరమే గుర్తించి, వాటిని తిరిగి సంఘం స్వాధీనంలోకి తెచ్చి రైతు సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలంటూ విజ్ఞప్తి చేశారు. నాయకులు మాట్లాడుతూ ..."వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక అభివృద్ధికి బలమైన వేదికలు. అయితే రైతుల కష్టం ఫలితంతో ఏర్పడిన సంఘం భూములు కొంతమంది వ్యక్తుల చేతిలోకి వెళ్లడం విచారకరం. ఈ విషయంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకూడదన్నారు. ఆక్రమణలను తొలగించి భూమిని తిరిగి సంఘం ఆధీనంలోకి తెచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. "సహకార సంఘం ఆస్తులు కాపాడబడితేనే రైతు సమాజం బలోపేతం అవుతుంది. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల అనంతపురం ప్రాథమిక సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్ పి.శివకుమార్, సీఈఓ మహేష్ బాబు, శ్రీనివాసులు ఎన్డీఏ నేతలు టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బాసినేని రమేష్ బాబు, టిడిపి ముదిగుబ్బ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో-కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు, గుత్తా ఉత్తమ నాయుడు, లింగుట్ల నారాయణస్వామి, చినగాని నరసింహ యాదవ్, పథకమూరి అమర, వేలూరు సూర్యనారాయణ, సుబ్బరాయుడు, బాలిరెడ్డి, కొలసాని చంద్ర, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు. "ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంఘ భూమిని రైతుల ప్రయోజనాల కోసం తిరిగి అందించాలంటూ" సహకార సంఘం అధికారులకు చివరగా ఎన్డీఏ నాయకులు అభ్యర్థించారు.

## కోనసీమ జిల్లా ఆర్డిఓలకు సైక్లోన్ ఫైటర్ పురస్కారాలు

### -పోలిపల్లి శ్రీకర్, దేవరకొండ అఖిలకు ఉత్తమ పురస్కారాలు అందించిన జిల్లా కలెక్టర్





ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి

ఇటీవల జనజీవనాన్ని అతలాకుతలం చేసి, తీవ్ర నష్టాన్ని, ఆవేదనను మిగిల్చిన మొంథా తుఫాన్ సమయంలో విశేష సేవలు అందించిన అధికారులకు, సిబ్బంది, ఇతర విభాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలందించిన వారికి అభినందించారు. ఈ నేపథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావాన్ని దూరదృష్టితో అంచనా వేసిన ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి, నష్ట నివారణకు విశేష కృషి చేసిన ఇద్దరు ఆర్డీవోలకు సైక్లోన్ మొంథా ఫైటర్ పురస్కారాన్ని అందించారు. జిల్లాలోని కొత్తపేట ఆర్డీవో పోలిపల్లి శ్రీకర్, రామచంద్రాపురం ఆర్డీవో దేవరకొండ అఖిలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సైక్లోన్ మొంథా ఫైటర్స్‌గా గుర్తించి ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. కాగా, ఇద్దరు ఆర్డీవోలు దంపతులు కావడం విశేషం. అలాగే, కొత్తపేట తహసిల్దార్ వై. రాంబాబు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఇతర రెవెన్యూ సిబ్బందికి కూడా జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

## బిజెపిపార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి : జింకా చంద్రశేఖర్



ప్రజాభూమి, ధర్మవరం

బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ పేర్కొన్నారు. బిజెపి జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనతో సోమవారం గాంధీనగర్ లో గల శ్రీ మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం నందు మండల ప్రవాస్ యోజన లో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఇంచార్జ్ శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిధ మోర్చాల కమిటీ లు పూర్తి చేయాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఒక సిద్ధాంతం కలిగిన పార్టీ అని అన్నారు.ధర్మవరం లో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 12 సంవత్సరాల అవుతున్న ఇంతవరకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారని కార్యకర్తలకు తెలియజేశారు. నరేంద్ర మోడీ పిలుపు తో ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే ఎన్నికల కు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని తెలియచేశారు.వార్డు లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి,పోతుల సురేష్, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్,శంకర చంద్రశేఖర్, జింకా ప్రవీణ్,గుండా పుల్లయ్య,నాగభూషణ,చంద్రమౌళి, నబి రసూల్, రాధమ్మ,మహాలక్ష్మి, వరలక్ష్మి, విజయలక్ష్మి, శారదమ్మ, మల్లికార్జున, బండ్లపల్లి రాజు, గంగులమ్మ, కొండమీద రాయుడు, మహేష్, ఈశ్వర్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు

### ప్రతి సోమవారం విశేష పూజలు నిర్వహిస్తాం- ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్



ప్రజా భూమి, లేపాక్షి : శిల్పకళా రామంగా ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన పాపనాశశ్వర స్వామికి సోమవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం పాపనాశేశ్వర స్వామికి అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్సింహమూర్తి, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో వెలసిన పంచలింగాలకు పంచామృతాభిషేకార్చనలు నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి, దుర్గాదేవి లకు ప్రత్యేక అలంకరణ కావించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, కార్తీక మాసంలో ఆలయానికి విచ్చేసే భక్తులకు స్వామివార్ల దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కార్తీక మాసంలో నాలుగో సోమవారం రోజున స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు భారీ ఎత్తున ప్రసాద వినియోగం చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాము, దుర్గా నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

మంగళవారం 04 నవంబర్ 2025

# రైల్వే కోదూరు - రేణిగుంట నేషనల్ హైవే రోడ్డు గుంతల మయం

## ప్రమాదాలకు నిలయం..! పట్టించుకోని కూటమి ప్రభుత్వం - సీఐటీయూ ఆందోళన హెచ్చరిక

ప్రజాభూమి ఒంటిమిట్ట:

రైల్వే కోదూరు నుండి రేణిగుంట వరకు నేషనల్ హైవే రోడ్డు పరిస్థితి దారుణంగా మారి, గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం యూనియన్ నాయకులతో కలిసి రోడ్డు పరిస్థితిని పరిశీలించి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు ఈ రహదారిపై ప్రతిరోజు వాహనదారులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. గుంతల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటివరకు అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి," అని ఆయన అన్నారు తాజా తుఫానులు, వరదల కారణంగా రహదారి మరింత దెబ్బతిన్నప్పటికీ, మరమ్మత్తు పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని వ్యాఖ్యానించారు. "గతంలో రోడ్ల పరిస్థితిపై కూటమి నాయకులే పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరైనా ఒక్క మీటరు రోడ్డు కూడా దిద్దలేదు," అని ప్రశ్నించారు కడప నుండి రేణిగుంట వరకు రహదారి మొత్తం ఇదే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో రవాణా శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి రాజంపేటలో మామిడికాయల లారీ ప్రమాదంలో 9 మంది మృతి చెందిన ఘటన సందర్భంగా స్పందించి రహదారి పనులు వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదు," అని సి.హెచ్. చంద్రశేఖర్ గుర్తు చేశారు హైవే అండ్ ఆర్అండ్‌బీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యానికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. "వాహనదారులు ప్రతిరోజు టైర్లు పగిలిపోవడం, వాహనాలు దెబ్బతినడం, ప్రాణనష్టం జరగడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి భారీ



స్థాయిలో ఆందోళనలు, రాస్తారోకాలు నిర్వహిస్తాం," అని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రమేష్, సూర్య, చంద్రశేఖర్ రాజు, శివశంకర్, టీ.మణి, గంగాధర్ చౌదరి, హరి తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లి వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా మాడ జయకృష్ణ బాధ్యతల స్వీకారం

- "అందరికోసం ఒకరు - ఒకరి కోసం అందరూ" స్ఫూర్తితో సేవలందిస్తా : మాడ జయకృష్ణ
- వ్యవసాయం దేశానికి వెన్నెముక- టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు
- పదవి అనేది అధికారం కాదు, బాధ్యత - జనసేన పార్టీ ఇంచార్జ్ అతికారి కృష్ణ



ప్రజా భూమి ఒంటిమిట్ట:

చెర్లోపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి సి ఎస్) నూతన చైర్మన్‌గా మాడ జయకృష్ణ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం కడప జిల్లా సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. చైర్మన్ మాడ జయకృష్ణతో పాటు సభ్యులు గగ్గటూరు మౌలాలి, బోడిచర్ల శ్రీనివాసులు ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, రాజం పేట జనసేన పార్టీ ఇంచార్జ్ అతికారి కృష్ణ, ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, సొసైటీ సీఈఓ వేణు గోపాల్ రాజు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతు నాయకులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ "కూటమి పొత్తు క్రమంలో ఈ చైర్మన్ పదవిని జనసేనకు కేటాయించాం. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో యువతను నాయకత్వ స్థాయికి తీసుకువస్తున్నాం.



వ్యవసాయం మన దేశానికి వెన్నెముక. ఒంటిమిట్ట మండలంలోని గ్రామాలు వ్యవసాయాధారితంగా ఉన్నాయి. రైతులు సమయానికి రుణాలు చెల్లించి, కొత్త రుణాలు పొందేందుకు ముందుకు రావాలి. మాడ జయకృష్ణ నాయకత్వంలో చెర్లోపల్లి సొసైటీ మరింత అభివృద్ధి సాధిస్తుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు జనసేన సీనియర్ నాయకుడు అతికారి కృష్ణ మాట్లాడుతూ – "పదవి అనేది అధికారం కాదు, బాధ్యత. ప్రతి నిర్ణయం రైతుల సంక్షేమం దిశగా ఉండాలి. సభ్యుల విశ్వాసం నిలబెట్టుకోవడమే నాయకుడి ధర్మం. ఆ దిశగా మాడ జయకృష్ణ ముందుకు సాగాలి," అని సూచించారు

తదుపరి చైర్మన్ మాడ జయకృష్ణ మాట్లాడుతూ చెర్లోపల్లి సహకార సంఘం 50 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సంస్థ. ప్రస్తుతం 1500 మంది సభ్యులతో, ఏడాదికి సుమారు రూ. 7 కోట్ల టర్నోవర్‌ను సాధిస్తోంది. రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాలు, విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటాను. 'అందరికోసం ఒకరు –ఒకరి కోసం అందరూ' అన్న స్ఫూర్తితో వ్యవసాయాభివృద్ధి కోసం కృషి చేస్తాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు అందరికీ కృతజ్ఞతలు," అని తెలిపారు కార్యక్రమం అనంతరం సభ ప్రాంగణంలో నూతన చైర్మన్ మాడ జయకృష్ణను, టీడీపీ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజును, జనసేన నాయకుడు అతికారి కృష్ణను ఘనంగా సత్కరించారు.

# మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి

- పిపిపి విధానంతో ప్రజలను బిచ్చగాళ్లను చేయాలని చూస్తున్న చంద్రబాబు
- పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

మెడికల్ కాలేజీలు ప్రభుత్వ పరంలోనే నడపాలని, ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయాలని చూస్తే ఊరుకు నే ప్రసక్తే లేదన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న చంద్రబాబు పి పి పి విధానాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకో వాలన్నారు. విరమించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగామెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకి స్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీ లకు సంబంధించి ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలుపెట్టారు. అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయ్యాయ న్నారు. ప్రభుత్వం కేవలం



రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెం దుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబి ఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తే కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తామన్నారు. ప్రైవేట్ పరం చేయడం వలన ఎంతో మంది విద్యార్థులు నష్టపోతారన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ చైతన్య హైస్కూల్లో విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్



ప్రజాభూమి, వేంపల్లె


స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రచయిత, సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ బి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రేరేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి కలలు, కృషి, బాధ్యత, నిబద్ధత చాలా ముఖ్యమన్నారు. రాబోయే 2025-26 విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కఠినమైన శ్రమ, సమయపాలన తీసుకోవాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని కోరారు. సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడానికి విద్యా చాలా అవసరమన్నారు. విద్యార్థి దశలోనే ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల తరపున సైకాలజిస్ట్ సుబ్రహ్మణ్యం ను కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
- ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని, మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో అన్నదాతల ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూ స్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవి నాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలు ఎక్కువయ్యాయని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూట మి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభు త్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని గగ్గోలుపెడుతున్న ప్రభుత్వం పట్టిం చుకోలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడం లో విఫలమైందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతికోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 18నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నా రు. అంతకు ముందుగా పులివెందుల నియోజక వర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించా రు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

# భారత మహిళా క్రికెట్ జట్టు చారిత్రక విజయం

ప్రజాభూమి,పులివెందుల



భారత మహిళా క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్ (2025) ను తొలిసారిగా కైవసం చేసుకుంది అని ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది అని దళిత ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించడంలో దక్షిణాఫ్రికా విఫలమైంది అన్నారు. దీప్తి శర్మ అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శన (బ్యాటింగ్‌లో అర్ధసెంచరీ, బౌలింగ్‌లో 5 వికెట్లు)తో జట్టు విజ యానికి కీలకంగా నిలిచింది అన్నారు. ఈ విజయం తో, భారత మహిళల క్రికెట్ చరిత్రలో సువర్ణా ధ్యాయం లిఖించబడింది అన్నారు. విద్యార్థినిలు వీరిని ఆదర్శంగా తీసుకొని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు.

# ప్రయాణికుల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి

### -ఎం వి ఐ ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు ప్రయాణికుల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అన్నారు. సోమవారం ఎంవిఐ కార్యాలయంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ప్రైవేట్ బస్సు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏదైనా అనుకోని ప్రమాదం సంభవించినప్పు డు ప్రైవేటు బస్సులలో అద్దాలు పగలగొట్టడానికి ప్రతి కిటికీ దగ్గర ఒక హ్యామర్ ఉంచాలన్నారు. అత్యవసర తలుపులు సులభంగా తెరుచుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు అలారం ఉండాలన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లు క్లీనర్లు వెంటనే స్పందించి ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### - ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె








వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో తంగేడుపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో ఆరవ రోజు ఉచిత వైద్య సేవలను ఏర్పాటు చేయడము జరిగిందని ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డా. ఓబుల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత ముందుగా విద్యా వాలంటీర్లకు, విద్యార్థులకు ఆరోగ్య విషయాల మీద, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా వచ్చే సీజనల్ వ్యాధులను గుర్తించుట, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, విద్యార్థిని విద్యార్థులకు ఉచితముగా వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను అందించారు. సాయంత్రం విద్యా వాలంటీర్లు గ్రామంలోనికి వెళ్లి, ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను వివరించి, రోడ్ల వెంబడి వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్యోతి, లక్ష్మీదేవి, నాగలక్షమ్మ, పాఠశాల హెచ్ఎం. షమీనా బాను, విజయలక్ష్మి, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# మా పిల్లల భవిష్యత్తు కోసం మేము సంతకాలు చేస్తున్నాం

### మా పిల్లల భవిష్యత్తు మారాలంటే మళ్ళీ జగనన్న రావాలి

### 20వ వార్డు కౌన్సిలర్ శ్యామల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాభూమి,పులివెందుల



మా పిల్లల భవిష్యత్తు కోసం వేమేం స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నాం, పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే మళ్ళీ జగనన్న రావాలి అని ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారని 20వ వార్డు కౌన్సిలర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం ఆమె ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలకు వ్యతిరేకం గా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ చైర్మన్ రసూల్, నర్సారెడ్డి, తరుణ్ చిన్న, ప్రదీప్ రెడ్డి, కుల్లాయప్ప, వీరాంజనేయులు, మల్లేష్, వంశీ , మహేంద్ర నా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంతకా లు చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో వైయస్ మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి తమ తీవ్ర వ్యతిరేకతను సంతకాలతో వ్యక్తం చేశారు అన్నారు. పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వైద్య సేవలను ప్రైవేటు రంగానికి అప్పగించడం పేద విద్యార్థులు సాధారణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని వారన్నారు. పులివెందుల పట్టణంలో ప్రారంభమైన ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది అన్నారు. సేకరించిన సంతకాలను గవర్నర్‌కుసమర్పించి, ప్రభుత్వ ప్రైవేటుపరమైన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా అభిప్రాయాన్ని అధికారికంగాతెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలోవైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 04 నవంబర్ 2025

# అధ్వాన రోడ్లతో ప్రజలకు అవస్థలు.. పట్టించుకోని అధికారులు

## ఈ రహదారి గుండా వెళ్లాలంటే బురదైనా గాయాలైన తప్పనిసరి







ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రహదారులు అద్వానంగా తయారయ్యాయి.ఆ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ పెను ప్రమాదం జరుగుతుందో అని ప్రయాణికులు, ప్రజలు, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లే పరిస్థితులు నెలకొన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో రాకపోకలు కష్టంగా మారింది. చినుకు పడితే రోడ్లన్నీ సముద్రాన్ని తలపించేలా అద్వానంగా తయారయ్యాయి.రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహనాల రహదారి పూర్తిగా పాడైపోయి కంకర రాళ్ళు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎదురుగా వాహనాలు వస్తే మరో వాహనం క్రాస్ కావడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.రోడ్డు గుంతల మయమై సముద్రాన్ని తలపించే విధంగా ఉన్నాయి. రోడ్లన్నీ గుంతలు గోతులుగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఎత్తుపల్లాలుగా మారిన రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. చిట్టమూరు మండల పరిధిలోని, చిల్లమూరు, కలుగుర్తిపాడు, నార్త్ వత్తూర్, రాఘవారిపాలెం, ఆరూరు, తాడిమేడు వైపు వెళ్లే రోడ్లు అడుగుకొక గుంత గజానికి ఒక గొయ్యి అన్నట్టుగా మారింది.కొద్దిపాటి వర్షానికి రహదారి పై ప్రయాణం నరకంగా మారుతుందని ఎవ్వరు, అధికారులు, నాయకులు, పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర సరుకుల దగ్గర నుంచి ప్రతి అవసరం కోసం ప్రయాణం చేయాల్సిన అవసరం, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు అంటున్న స్థానికులు ఈ రహదారి గుండా నిత్యం విద్యార్థులు, రైతులు, ప్రజలు, నిత్యవసరాలకు, అందులోనూ వ్యవసాయం, సీజన్ కావడంతో, రైతులు ఈ రహదారి గుండా వెళ్లాలంటే కొత్తగుంట కి మధ్యలో ఉన్న ప్రధాన రహదారులు అద్వానంగా ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సంవత్సరాలు క్రితం రోడ్డు వేశారు. ఇంతవరకు మరమ్మతులు చేసిన పాపాన పోలేదని అంటున్నారు. రోడ్డు మరమ్మతులు ఆశతో ఎదురు చూసిన జనాలకు నిరాశే ఎదురయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లన్నీ మరమ్మతులు చేసే విధంగా చూడాలని మండల ప్రజలు, వాహనదారులు, కోరుతున్నారు.

# డిజిటల్ వెయింగ్ మెషిన్ల పంపిణీ

- జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు 734 డిజిటల్ వెయింగ్ మెషిన్‌లు
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

అంగన్వాడి కేంద్రాలకు జిల్లాలో పోషణ మరియు పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో భాగంగా టాటా ట్రస్ట్స్ సహకారంతో విజయవాహినిచారిటబుల్ ఫౌండేషన్ వారు ఐ సి డి ఎస్ ప్రాజెక్టులకు గాను 734 డిజిటల్ వెయింగ్ మెషిన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఐ సి డి ఎస్ వారికి అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ మరియు టాటా ట్రస్ట్స్ సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు పిల్లలు మరియు గర్భిణీ స్త్రీల పోషకాహార స్థితిని సమయానుకూలంగా తెలుసుకోవడంలో ఈ డిజిటల్ వెయింగ్ మెషిన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సుమారు 9 లక్షలు విలువగల 734 డిజిటల్ వెయింగ్ మెషిన్లు అందించిన విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ డిజిటల్ వెయింగ్ మెషిన్లు ఆంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సూపర్వైజర్లు పిల్లల మరియు గర్భిణీ స్త్రీల బరువు మరియు పోషక స్థితిని ఖచ్చితంగా కొలవడానికి, పర్యవేక్షించడానికి ఉపయోగపడతాయని దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా పోషణా ఫలితాలు మెరుగుపడనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, ఐ సి డి ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంతబాయి, టాటా ట్రస్ట్స్ జిల్లా ప్రోగ్రాం అధికారి అమరావతి, ప్రోగ్రామ్ అసోసియేట్ వరలక్ష్మి, ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.వి.ఎస్ ప్రణీత్ చెస్‌లో ప్రతిభ




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు జిల్లాల నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, ప్రకాశం పరిధిలోని బిలో 1800 ఫైడ్ రేటింగ్ చెస్ క్రీడాకారుల కోసం నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ సెంట్రల్ లైబ్రరీలో ఆర్.వో.ఐ చేస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆర్.వో.ఐ చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.కె. అబ్దుల్ అజీజ్ విజయవంతంగా నిర్వహించారు. అండర్ -15 విభాగంలో జరిగిన ఈ పోటీల్లో నాము వెంకట సాయి ప్రణీత్ తృతీయ బహుమతి 3%తీఎ% ప్రైజ్ గెలుచుకొని నెల్లూరు, చిత్తూరు, కడప, తిరుపతి, ప్రకాశం జిల్లాల క్రీడాకారుల మధ్య తన ప్రతిభను చాటాడు. గూడూరులోని శ్రీ చైతన్య స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థి సాధించిన విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు మరియు చెస్ అభిమానులు అభినందనలు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. గోపాలకృష్ణ హెచ్ఓడి, ఎనర్జీ మెడిసిన్, నారాయణ మెడికల్ కాలేజ్, సెల్వి బాటీ హెచ్ఓడి, ఫిజికల్ డైరెక్టర్, నారాయణ కాలేజ్, జెడ్‌పీహెచ్‌ఎస్ నాయుడుపేట ప్రధానోపాధ్యాయులు మంజుల మేడం పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు...

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 403 అర్జీలు

- పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్








ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, టి ఏర్పాటు, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వవహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్,రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ -262, వ్యవసాయ శాఖ - 2, పాఠశాల విద్యా శాఖ -4, సూపరింటెండెంట్ రుయా- 2, గ్రామ వార్డు సచివాలయ శాఖ -3, పంచాయతీ రాజ్- 39, ఫ్యామిలీ వెల్ఫేర్ -2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -12, పశు సంవర్థక శాఖ -1, ఎంప్లాయిమెంట్- 1, సివిల్స్ సప్లైస్- 12, స్కిల్ డెవలప్మెంట్ -1, పోలీస్ -12, జల వనరులు- 6, దేవాదాయ శాఖ -1, సెర్ప్- 12 , సర్వే- 7, ఆర్టీసీ- 1, రుయా -1, విద్యుత్- 4, జాతీయ రహదారులు -2, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 2, సెకండరీ హెల్త్ -1, ఎస్ సి కార్పొరేషన్- 1, సమగ్ర శిక్ష - 2, హౌసింగ్ - 1, గనులు మరియు భూగర్భ జలాలు -2, మైనారిటీ వెల్ఫేర్- 2, రూరల్ డెవలప్మెంట్- 1, రిజిస్ట్రేషన్ శాఖ -1, పరిశ్రమల శాఖ - 1, మత్స్య శాఖ -1, ఉద్యాన శాఖ -1 వెరసి మొత్తం 403 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందన కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా శ్రీలక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా నారా రోహిత్ దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా పుట్టపర్తికి చెందిన శ్రీ లక్ష్మీనారాయణ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ఆలయంలోని శ్రీ దక్షిణామూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద ఘనంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపి రెడ్డి నూతన సభ్యునికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా పాలకమండలి సభ్యులు ఆలయ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితుడైన పాలకమండలి సభ్యుడు శ్రీలక్ష్మీనారాయణ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# సుస్థిర జీవనోపాధులు కల్పనే లక్ష్యం : ఏపిడి ప్రభావతి



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ :

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం లో సోమవారం విఓఏ లతో రివ్యూ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభావతి ముఖ్య అతిథిగా పాల్గొని రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలు వారికి ఏ నెలలో ఏ అవసరానికి ఎంత కావాలనేది వార్షిక ఋణ ప్రణాళిక సభ్యురాలు వారీగా బయోమెట్రిక్ అతెంటికేటిన్ తో తయారు చేశారు . ఈ ప్రకారం బ్యాంకు లింకేజీ, ఉన్నతి, స్త్రీ నిధి, సిఐఎఫ్ రుణాలు తో వారు ఎంపిక చేసిన జీవనోపదులకి పెట్టుబడి పెట్టడం ద్వారా వారు జీవనోపాధి సుస్థిరం చేసుకోవాలని, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు కొనుగోలు చేసిన వారు పశుసంవర్ధశాఖ వారి సహకారంతో ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియ జేశారు. సంఘాలు సమావేశాలు సభ్యులు ముఖ నమోదు తో జరపడమే కాకుండా మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా ప్రతి సభ్యురాలు తన సమాచారం మొత్తం తన మొబైల్ లో వినే అవకాశం ఇవ్వడమే కాకుండా ఏదైనా తేడా ఉంటే అందులోనే పిర్యాదు కూడా చేయవచ్చునని తెలియ జేశారు, అనంతరం డిపిఎం సిబిఓ ఫైనాన్స్ వనజాక్షి మాట్లాడుతూ మహిళలు వివిధ రకాల వ్యాపారాలకు వ్యక్తిగత బ్యాంక్ రుణాలు పిఎం ఈజిపి - పీఎ%శీ% ఎఫ్ఎంఈ ముద్ర, లక్ పతి దీదీ, స్వయం సిద్ధ లాంటి పథకాలు ద్వారా తీసుకొని వ్యాపారవేత్తలుగా తయారు కావాలని, అలాగే ఆర్థిక అక్షరాస్యత పై సంఘాలు కు శిక్షణ ఇవ్వాలని తెలియ జేశారు, రైతు ఉత్పత్తి దారులు సమాఖ్య జిల్లా ఏపియం ద్రాక్షాయని మాట్లాడుతూ కోరమేను చేపలు పెంపకానికి పీ ఎం ఈ జీపీ ద్వారా అర్హత కలిగిన వారికి రుణాలు ఇస్తారని, షేడ్ నెట్ కొరకు 50 శాతం సబ్సిడీ తో రుణాలు ఇస్తారని, మునగ తోటలు, వెదురు తోటలు పెంచుకోవడం కొరకు ఆసక్తి గల మహిళ రైతులను గుర్తించాలని తెలియ జేశారు, ఉన్నతి జిల్లా ఏపియం విజయ కుమార్ మాట్లాడుతూ యస్.సి., యస్.టి. సభ్యులు కు వారి జీవనోపాధికి జీరో వడ్డీ కి రుణాలు ఇస్తున్నాము ఇందులో డిసెంబర్ లోపు లక్ష్యం పూర్తి చేయాలి, వివిధ రకాల వ్యాపారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియ జేశారు. ఏపియం మునెయ్య మాట్లాడుతూ సంఘాలు సమావేశాలు 100శాతం హాజరుతో జరపడమే కాకుండా పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలని. లెక్కలు అందరి సభ్యులు కి పారదర్శకత ఉండాలని తెలియ జేశారు, స్త్రీ నిధి మేనేజర్ వనజా మాట్లాడుతూ స్త్రీ నిధి ప్రస్తుతం ఒక సంఘంలో 8 లక్షలు ఒరకు ఇవ్వవచ్చు ఈ ఆర్థిక సంవత్సరంలో టార్గెట్ 8 కోట్లకు గాను 5 కోట్ల 45లక్షలు రుణాలు మంజూరు చేయడం జరిగింది, మిగిలిన టార్గెట్ కూడా డిసెంబర్ లోపు పూర్తి చేయాలని తెలియ జేశారు, ఈ సమావేశంలో సీసీ లు కే. వెంకటరత్నం, వీరజిన్న, జీవ మండల సమాఖ్య లీడర్లు, విఓఏ లు తదితరులు పాల్గొన్నారు

# మహిళా బ్యాంక్, స్వర్గధామాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన మహిళా బ్యాంకును గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ ప్రారంభోత్సవం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక నాయకులు, నాటి ఆర్డీవో కిరణ్ కుమార్ అధికారులు సహకారంతో మహిళా బ్యాంకు పూర్తయింది. వర్గ విభేదాలు పంతాలు పట్టింపులతో ఆఖరి క్షణంలో ప్రారంభోత్సవం రద్దయింది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న మహిళా బ్యాంకును ఎమ్మెల్యే పాశిం.సునీల్ చొరవతో సోమవారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా శ్యామసుందర పురం వద్ద ఉన్న స్వర్గధామం ప్రభుత్వ నిధులు, దాతలు విరాళాలు సహాయంతో గత వైసిపి ప్రభుత్వం లోనే దాదాపు పూర్తయింది. వివాదాల నడుమ నడుస్తున్న స్వర్గధామాన్ని ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ లక్ష్మ గిరిజన కాలనీ వద్ద గిరిజనుల శ్రేయస్సు కొరకు ఫిష్ మార్కెట్ ను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ ఫిష్ మార్కెట్ కు సమీపంలో అంగన్వాడి మరియు ప్రాథమిక పాఠశాల ఉండడంతో పిల్లలకు అసౌకర్యంగా ఉండే అవకాశం ఉందని కొందరు ఆరోపిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోట మండల టిడిపి అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, కోట మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మద్దాలి.సర్వోత్తమ్ రెడ్డి, టిడిపి నాయకులు నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి, నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు.దశరధి రామిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, షేక్.సంశుద్దీన్, కోట సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, కోట ఉపసర్పంచ్ గాది భాస్కర్, వాకాడు ఏఎంసీ చైర్మన్ ప్రమీల, టిడిపి నాయకురాలు సిద్ధపరెడ్డి పోలమ్మ, ఎంపీడీవో నాయక్, ఏపీఎం అనిలా, కోట ఎస్సై పవన్ కుమార్, మండల సర్వే గోపీనాథ్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వేణు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కోట మండల ప్రజలు పాల్గొన్నారు...

# సురక్షిత ప్రయాణ అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- తిరుపతి నుండి వివిధ ప్రాంతాలకు నడిచే కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు ఆపరేటర్లతో సమావేశం
- సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

బస్సు యజమానులు నిర్వాహకులు, మేనేజర్లు తప్పనిసరిగా ప్రయాణికుల సురక్షిత ప్రయాణ అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ కోరారు. సోమవారం తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో తిరుపతి నుండి వివిధ ప్రాంతాలను నడిచే కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ డ్రైవర్ల నిరక్ష వల్ల రహదారి ప్రమాదాల సంఖ్య నానాటికి తీవ్రతరం అవుతోందని డ్రైవర్లకు బస్సు బాడీ భద్రత ప్రమాణాల గురించి, వాహన సురక్షిత ప్రమాణాల పై అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కర్నూలు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ఈ ప్రమాదానికి ప్రధాన కారణం డ్రైవర్ నిర్లక్ష్యం అయినప్పటికిని బస్సు బాడీ నిర్మాణంలోని కొన్ని లోపాలు ప్రమాద తీవ్రతను మరింత పెంచినట్లు తేలిందన్నారు. ఈ నేపథ్యంలో గౌరవనీయ రవాణా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు గౌరవనీయులు రవాణా కమిషనరు శ్రీ మనీష్ కుమార్ సిన్హా గారి ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై నిఘా పెంచాలని ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బస్సు మేనేజర్లకు భద్రతా అంశాలపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు గైకొనపడతాయన్నారు. ఇప్పటి వరకు 13 వాహనాలు స్వాధీన పరుచుకున్నామని అలాగే 50 వాహనాలపై కేసు నమోదు చేశామన్నారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ లు (అత్యవసర నిష్క్రమణ), ఫైర్ డిటెక్షన్ అలారం సిస్టం, ఫైర్ డిటెక్షన్ అండ్ సప్రెషన్ సిస్టం, ఫైర్ ఎక్సటింగిషేర్స్, డైమండ్ టైప్ హామర్స్, కోచ్ సక్రమ లే అవుట్ భద్రతాంశాలను చర్చించడం జరిగినదన్నారు. రవాణా శాఖ ప్రతిరోజు ఉదయం, రాత్రి సమయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఎటువంటి



నిబంధనలు ఉల్లంఘన జరిగినా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. అన్ని బస్సు యజమానులు, నిర్వాహకులు ప్రమాదాల తీవ్రతను గుర్తించి పై భద్రతా ప్రమాణాలను పాటించి మాత్రమే బస్సులను విధిగా నడపాలని ప్రతి యజమాని. నిర్వాహకుడు నిరపరాధ ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి వనం వెంకట సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, అతికా నాజ్ , పరిపాలన అధికారి విజయకుమార్, యువ కిషోర్, ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్ల సంఘ అధ్యక్షుడు రూపేష్ కుమార్, సెక్రెటరీ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# ఏఎంసీ నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులను కూటమి ప్రభుత్వం గెలుపొందడానికి కష్టపడిన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా సులూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కు ఏఎంసి చైర్మన్ పదవి వరించింది. ఈ సందర్భంగా ఏ ఎం సి .చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ, సులూరుపేట నియోజకవర్గశాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ను మా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమం నవంబర్ గురువారం తొమ్మిది న జరుగుతుంది. చైర్మన్ తో పాటు, వైస్ చైర్మన్ ,డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేస్తున్నాము. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరూ వచ్చి మా నూతన పాలక వర్గ కమిటీని ఆశీర్వదిస్తారని కోరుచున్నాము. ఈ కార్యక్రమమూలో , ఏఎంసి వైస్ చైర్మన్, కే గోపాలకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్, గోను బాబు, చెందేటి సుజాత, తుపాకుల కన్నెమ్మ, ఆసుపత్రి కమిటీ సభ్యులు, సంపూర్ణమ్మ, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ ని కాపాడాలని మాసిన బట్టలు ఉతికి నిరసన

## ఆక్రమించుకున్న వారి పై చర్యలు ఎప్పుడు? - ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమణ..






ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి రూరల్ వేదాంత పురంలోని 214 సర్వే నెంబర్లు, 56 సెంట్లు విలువైన భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ఏపీ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాస్ ఆఫీస్ నుండి తిరుపతి రూరల్ ఎంఆర్ఓ కార్యాలయం వరకు నెత్తిన బట్టలు మూటలు పెట్టుకొని తిరుపతి రూరల్ ఎంఆర్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మాసిన బట్టలను ఉతికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మునిరత్నం మాట్లాడుతూ..ధోబి ఘాట్ ఆక్రమణలు విపరీతంగా పెరిగిపోయినాయి. అధికార పార్టీకి చెందిన నాయకులు యదేచ్ఛగా భూములు ఆక్రమిస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలోని రజకుల కోసం 56 సెంట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ అక్కడున్న పెత్తందారులు అడ్డుకొని ఈ భూమి మాది అని అడ్డం వచ్చిన వారిని గాయపరిచి దాడి చేసి రక్త గాయాలు చేసిన వారి పై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కలెక్టర్ స్థాయి నుంచి ఎమ్మార్వో ఆఫీసులు చుట్టూ తిరిగిన ఏమి ప్రయోజనం లేదు. రజకులకు సంబంధించినటువంటి భూమి 2005లో కోర్టుకు వెళ్లడం జరిగింది. అది 2013లో రజకులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అధికారులు ఆ భూమి జోలికి పోలేదు. అనేక సార్లు విన్నవించిన ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కనికరించడం లేదు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసుకున్న వారికి అధికారులు వత్తాసు పలుకుతూ పేద రజకులకు అన్యాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆందోళన కార్యక్రమంకి వచ్చిన ఎమ్మార్వో వివరణ ఇచ్చారు. రేపు ఉదయం సర్వేలను, రెవెన్యూ అధికారులను పంపి సర్వే చేయిస్తామని, ప్రభుత్వ భూమి అని తేలితే అక్కడ బోర్డు పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తిరుపతి రూరల్ కార్యదర్శి కే సుమన్, సిఐటియు జిల్లా నాయకులు చిన్నబాబు, రజక సంఘం నాయకులు మధు, సురేంద్ర, భాస్కర్ రమణ రాజశేఖర్, బాధిత మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లాలో వరకట్న నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

## -జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జిల్లాలో వరకట్న నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి అని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధర్వంలో వరకట్నం చట్ట నిషేధ%శీ% అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ బోర్డు సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారినీ వసంత బాయి నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ జిల్లాలో వరకట్నం నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా వరకట్న వేధింపులకు గురైన మహిళలకు ఈ కమిటీ సభ్యులు వారికి న్యాయ, ఆర్థిక సహాయం అందించగలరన్నారు. ఈ చట్టం ప్రకారం కట్నం తీసుకోవడం, ఇవ్వడం కూడా నేరమన్నారు. వరకట్నం కు సంబంధించి వస్తువు కానీ ఆస్తినీ గాని అగ్రిమెంట్ వంటివి కూడా తీసుకొని ఎడల ఇది నేరముగా పరిగణించబడుతుందన్నారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురి అయినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 181 ఫోన్ చేసి ప్రభుత్వం ద్వారా సహాయం పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిఐ తమీర్ అహ్మద్, డి ఎం సి క్రిష్ణ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి, మంజరి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు 734 కొత్త డిజిటల్ వెయింగ్ మెషిన్లు

## విజయవాహిని ఫౌండేషన్ సాయంతో అందజేత -తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు పోషణ మరియు పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో భాగంగా విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ సంస్థ, టాటా ట్రస్ట్ సహకారంతో మొత్తం 734 డిజిటల్ వెయింగ్ మెషిన్లను ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టులకు అందజేసింది. ఈ మెషిన్లను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిల్లలు, గర్భిణీ స్త్రీల పోషకాహార స్థితిని సమయానుకూలంగా అంచనా వేయడంలో ఈ డిజిటల్ వెయింగ్ మెషిన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు గ్రామీణ ఆరోగ్య అభివృద్ధికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు సుమారు రూ. 9 లక్షల విలువ గల 734 డిజిటల్ వెయింగ్ మెషిన్లు అందజేయడం ద్వారా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సాంకేతిక సహకారం అందించారు. ఈ మెషిన్లతో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు పిల్లల, గర్భిణీ స్త్రీల బరువు, పోషక స్థితిని ఖచ్చితంగా కొలవడమే కాకుండా పోషణా ఫలితాలను సమగ్రంగా పర్యవేక్షించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, ఐ.సి.డి.ఎస్



ప్రాజెక్టు డైరెక్టర్ వసంతబాయి, టాటా ట్రస్ట్ జిల్లా ప్రోగ్రాం అధికారి అమరావతి, ప్రోగ్రాం అసోసియేట్ వరలక్ష్మి, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం

## పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించిన ఎంపీడీవో ఉమామహేశ్వరావు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నందు సోమవారం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీల్లో పలు సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రెండు మూడు రోజుల క్రితం వచ్చిన మోంత తుఫాన్ కారణంగా గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ నీరు నిలవ ఉండి మురికి నీరుగా మారి ఈగలు దోమలు భారీగా పెరిగి విపరీతంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ తో వాటిని తరిమి గ్రామస్తులకు రాబోయే కలుషిత వాతావరణం సూచన నుంచి కాపాడాలని అన్నారు. అలానే గ్రామాల్లో స్వామిత్వ సర్వే తొందరగ పూర్తి చేయాలని ,అలానే,ఇంటి పన్ను కట్టించుకొని ప్రతి ఒక్కరికి ఆన్లైన్ రిసిప్ట్ను అందించాలని, పంచాయతీ అవార్డులు కొరకు ఆన్లైన్ చేయుట తుఫాన్ ప్రభావం ఎక్కువగా చూపిన ప్రాంతాల్ని పరిశీలించి సమావేశాలు ఏర్పాటు చెయ్యాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో , మండల డిప్యూటీ ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు.

# బోనుపల్లి విద్యార్థినికి మహిజ ప్రతిభ



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

భారత రాజ్యాంగ దినోత్సవం 26 కి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థాయిలో భారత రాజ్యాంగం పై నిర్వహించిన పోటీల్లో తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి హైస్కూల్ విద్యార్థిని ఎస్.మహిజ ప్రథమ స్థానంలో నిలిచి 2025 నవంబర్ 26వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసెంబ్లీలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో మహేశ్వర రావు, ఎంఈఓ బాలయ్య, ప్రముఖ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయములు చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ పెద్దలు మరియు బోనుపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతి గైడ్ టీచర్, శంకరరెడ్డి, విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు...

# బుచ్చినాయుడు కండ్రిగ, సత్యవేడు మండలాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుదాం

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

సోమవారం నియోజకవర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ, సత్యవేడు మండలాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని నీర్పాకోట గ్రామానికి చేరుకుని కమ్యూనిటీ హాలును,హౌ తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకును సర్పంచి సంఘం అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ శ్రీదేవి ఎంపీడీవో వెంకటరత్నమ్మ విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ అగ్రికల్చర్ అధికారి షణ్ముగం ఏపిఎం మునయ్యలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు నేనెప్పుడూ ముందుంటానని అందుకు మండల స్థాయి అధికారులు సహకరించాలని మండలంలో మూడు పంచాయతీ భవనాలు సాంక్షన్ చేపించడం జరిగిందని ఒకటి పెద్ద పాలేడు, రెండు కాంపాళెం, కనవనం బేడు ఈ మూడు పంచాయతీ భవనాలకు 32 లక్షల రూపాయలు శాంక్షన్ అవ్వడం జరిగిందని త్వరలో ఆ భవనాలకు భూమిని పరిశీలించి భూమి పూజ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు...

# రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేసిన నెల్లూరు మోహన్ రెడ్డి



ప్రజభూమి ప్రతినిధి – కోట

తిరుపతిజిల్లా కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో సచివాలయం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెన్నకి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు. భూమి కలిగి వరి పంట సాగు చేసే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా తగిన మోతాదులో యూరియా పంపిణీ చేయబడుతుంది అని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కౌలు రైతులు భూములో రికార్డుల్లో లేని రైతులు కూడా యూరియా కొరకు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ సహకారంతో ఇలాంటి వారందరినీ గుర్తించి యూరియా సరఫరా చేయబడుతుందని, రైతులు యూరియా కొరకు ఈ కార్డులు తప్పనిసరిగా ఉపయోగించి యూరియా బస్తాలు పొందవచ్చునని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ భూషణ్, ఎంపీటీసీ యానాటి.నారాయణ, గ్రామ పార్టీ ప్రధానకార్యదర్శి మట్టిగుంట.సురేంద్ర బాబు, బూత్ కన్వీనర్ గుండాల సుబ్రమణ్యం, రమేష్ రెడ్డి, కట్టా.శ్రీశంకర్ రెడ్డి, తన్నమాల చంద్రారెడ్డి, రైతులు ఉన్నారు...

# కోట తహసీల్దార్ జయ జయ రావును ఘనంగా సత్కరించిన పలువురు నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతిజిల్లా కోట తహసీల్దార్ జయజయరావు మొందా తుఫాను సమయంలో మండల ప్రజలను అధికారులను అప్రమత్తం చేసి చేసిన సేవలకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా సోమవారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి సిబ్బందికి స్వీట్లు పంచి పెట్టారు. బెస్ట్ తుఫాన్ ఫైటర్ గా ప్రశంసా పత్రం అందుకున్న ఉత్తమ అధికారిగా మండలానికి తహసీల్దార్ మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. కోటలో జరిగిన అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోట తహసీల్దార్ సేవలు తమ నియోజకవర్గానికి గుర్తింపు తెచ్చిపెట్టాయని పాశం సునీల్ కుమార్ కొనియాడడం విశేషం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బందిల.రఘురామ్, మస్తాన్ భాషా, పెంచలయ్య, బూచి.సుబ్రమణ్యం, పాల్గొన్నారు...

# బుచ్చినాయుడు కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ సన్మానం

### కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

ఇటీవల బుచ్చినాయుడుహొకండ్రిగ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరిప్రసాద్ ను మాజీ సర్పంచ్ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ రాష్ట్ర వైసీపీ చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు ఆధ్వర్యంలో ప్రచార కమిటీ అధ్యక్షులు శివ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. గతంలో వరదయ్యపాలెం ఎస్సైగా సమర్థవంతంగా పని చేసి అందరి మన్ననలను పొంది ఉత్తమ సబ్ పేరు ఉంది సమీప మండలం బుచ్చినాయుడు కండ్రిగ మండల సబ్ ఇన్స్పెక్టర్ గా రావడం హర్షణీయమని వారు సబ్ హరిప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు...

# ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన చంద్రగిరి మధు

ప్రజాభూమి ప్రతినిధి కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోటలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ని చిట్టేడు గ్రామ పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్, జనసేన పార్టీ కోట మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి. మధు సోమవారం కోటలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు శాలు వాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి మధు మాట్లాడుతూ..ప్రజానేత గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలో పాటు కోట మండలం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతూ అభివృద్ధికి మారు పేరుగా కోట మండలం మారుతుందని అన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చిన వెంటనే స్పందించి వారి కష్టాలను తీర్చే నాయకుడు సునీల్ అన్న దొరకడం గూడూరు నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు...

# మంగాపురం కార్తీక్ సాయికు ఎమ్మెల్యే ఆశీస్సులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణానికి చెందిన మంగాపురం.రమేష్ బాబు తనయుడు మంగాపురం.కార్తీక్ సాయికు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆశీస్సులు అందించారు. కార్తీక్ – లోకహిత లకు అక్టోబర్ 31న నెల్లూరులో వివాహం జరిగింది. ఈ క్రమంలో కోట మండలం విద్యానగర్ నేదురుమల్లి కళాభవన్ లో కుటుంబ సభ్యులు నిర్వహించిన కార్తీక్ సాయి – లోకహిత వివాహ రిసెప్షన్ కు ఎమ్మెల్యే హాజరైయ్యారు. వధూవరుల ఆశీర్వదించిన ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు...



# కార్తీక భక్తి జ్వాలల్లో సోమనాధేశ్వర ఆలయం...

### - సిద్ధిరాజు కండ్రిగలో,ప్రదోష పూజలు సోమనాధేశ్వరునికి రుద్రాభిషేకం, ప్రాకారోత్సవం





ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

కార్తీక మాసపు రెండవ సోమవారం భక్తి తరంగాలతో ప్రతీ వీధి, ప్రతి ఆలయం నిండిపోతున్న వేళ పిచ్చాటూరు మండలంలోని సిద్ధిరాజు కండ్రిగలో కొలువైన శ్రీ గౌరీ సమేత సోమనాధేశ్వర స్వామి ఆలయం భక్తి ప్రపత్తులతో కళకళలాడింది. సోమవారం సాయంత్రం ఆలయంలో నందీశ్వరుడికి ప్రధాన అర్చకులు రవి వర్మ పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం, పన్నీరుతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి, పుష్పాలంకరణతో నందీశ్వరుడిని అలంకరించారు. ఆ తరువాత మహాహారతి, కుంభహారతి, నక్షత్రహారతులు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో తరిచారు. తదనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలతో ప్రాకారోత్సవం నిర్వహించగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అంతకు ముందు సోమవారం కార్తీక మాసంలోని రెండవ వారాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం అర్చకులు రవి వర్మ, హరిబాబు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు పూజల్లో వందలాది భక్తులు పాల్గొని స్వామివారి కటాక్షాన్ని పొందారు. కార్తీక మాసం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తజనాలతో నిండిపోయి, భజనలు,ఆలయం లో ఓం నమః శివాయ నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో మునిగిపోయింది. ఆలయ ధర్మకర్త జ్యోతి రాజు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను సమర్ధవంతంగా పర్యవేక్షించారు.

# కొమ్మిరెడ్డిగారిపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వద్ద రైతులు,డ్వాక్రా మహిళలు ధర్నా..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: నియోజకవర్గం పరిధి, పాకాల మండలంలోని రమణయ్యగారిపల్లి,వల్లివేడు,ఇ–పాలగుట్టపల్లి పంచాయతీలు, పులిచెర్ల మండలం లోని కొమ్మిరెడ్డిగారిపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ లో డ్వాక్రా మహిళలు, రైతులు ఖాతాదారులుగా ఉన్నారు. కొమ్మిరెడ్డిగారిపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద రైతులు, డ్వాక్రా మహిళలు సోమవారం ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని రైతులు డాక్టర్ మహిళలు కలిసి కల్లూరు ఎస్సైకి ఫిర్యాదు చేశారు. బ్యాంక్ మేనేజర్ అహంకారముతో రైతుల రుణాలను నిలిపివేశారని, డ్వాక్రా మహిళలను వేరే బ్యాంకింగ్ వెళ్లి రుణాలు తీసుకోండి అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు.

ఇలాంటి మేనేజర్ మాకు వద్దంటూ, నినాదాలు చేనస్తా వెంటనే మేనేజర్ ని మార్చివేయాలని మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు, డ్వాక్రా మహిళలకు ఆర్థిక ఎదుగుదలకు సమృద్ధిగా ఎన్నో పథకాలను తీసుకువస్తుంటే,బ్యాంక్ మేనేజర్ దీనికి భిన్నంగా,విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. రైతులు పంట రుణాలను రెన్యువల్ చేసుకోవడానికి వెళితే కనీసం సమాచారం గానీ,వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. డ్వాక్రా రుణాల కోసం వెళితే,వారిని ముప్పు తిప్పలు పెడుతూ,రోజుల తరబడి తిప్పించుకుంటూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు'కు వెళ్లిన వయోవృద్ధులు పట్ల మానవత్వంతో ప్రవర్తించకుండా గంటలు తరబడి నిలబెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ వద్ద రైతులు,ఖాతా దారులు,డ్వాక్రా మహిళలు కలిసి ధర్నా చేశారు. ఈ మేనేజర్ మాకొద్దు,ముందున్న బ్యాంకు మేనేజరే కావాలి అని నినాదాలు చేశారు. లోన్స్ మంజూరు కోసం వస్తే,మేము లోన్ ఇవ్వము మీరు వేరే బ్యాంకులో తీసుకోండి అని దురుసు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు,ఖాతాదారులు,ప్రజలు,డ్వాక్రా మహిళలు బ్యాంక్ మేనేజర్ ప్రవర్తన పట్ల విసుగు చెంది బ్యాంకు వద్ద ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. కొమ్మిరెడ్డిగారిపల్లి బ్యాంక్ మేనేజర్ పై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

# శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధం

- అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయింపులు జరుగుతాయి
- జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబందిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక కల్లెక్టరేట్ లలోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు సంబందిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు సర్వం సిద్ధమని, అర్హులైన వ్యవసాయదారులకు ప్లాటుదారులకు ప్లాట్లు కేటాయించపడతాయన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సర్వం సిద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు తుడా యంత్రాంగం జిల్లా యంత్రాంగంతో సమన్వయ పరచుకొని సిద్ధం అవుతున్నారన్నారు, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా మరియు రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, ల్యాండ్ అండ్ సర్వే సహాయ సంచాలకులు అరుణకుమార్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి శ్రీ రాం కుమార్ తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసు దేవనాయుడు ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, ఏఈసిఓఎం సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ నూతన వైద్యశాల భవన సముదాయం ప్రారంభం

### - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుపతిలో నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్యశాల భవన సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో సభ్యుడు డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనగళ్ళ నారాయణరావు, ఆర్టీసీ నిర్వాహక సంచాలకులు సిహెచ్. ద్వారకా తిరుమలరావు, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి నూతన వైద్యశాల భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ,తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో కలిసి పేషెంట్ వార్డును ప్రారంభించారు. వీరు మాట్లాడుతూ, ఎన్నికల హామీలలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభించడం ముఖ్యమైన సంక్షేమ చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ చైర్మన్, బ్యూటిఫికేషన్ చైర్మన్, యాదవ కార్పొరేషన్ చైర్మన్, ఆర్టీసీ వైస్ చైర్మన్, కడప, తిరుపతి ఆర్టీసీ జోనల్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## వైద్య విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీమంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలతో నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 19,20 వార్డులల్లో కౌన్సిలర్ కాలగంద సుమ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలను మాజీ సూళ్లూరుపేట ఎంఎల్ఏ, వైయస్సార్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య సేకరించారు. పేదలకు మెరుగైన వైద్యం మరియు పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందించాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపీ పాలనలో కేవలం రెండేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. అందులో 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని, మరో రెండు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. మిగిలిన 10 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాల్సింది పోయి, వాటిని ప్రైవేటుపరం చేసేందుకు పన్నుతున్న కుట్రలు అన్ని ఇన్ని కావన్నారు. పేదలంటే చంద్రబాబుకు ఎందుకంత చులకన అర్థం కావడం లేదన్నారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి వైఫల్యం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పూర్తిచేయడం నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పజెప్పి తద్వారా వేలకోట్లు దండుకోవాలని చూస్తున్న ద్రోహి చంద్రబాబు అని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్ కు అందిస్తామని... అలాగే నవంబర్ 11వ తేదీన నియోజకవర్గం స్థాయిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంధ విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబీ రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట టౌన్ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి ,మునిసిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ,వైస్ చైర్మన్ వెంకటకృష్ణ రెడ్డి ,వేణుంబాక మునస్వామి నాయుడు, ఇదా రత్న శ్రీ , రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి కటకం జయరామయ్య ,బైనా మల్లికార్జున రెడ్డి ,పట్టణ కౌన్సిలర్లు, వైస్సార్సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ న్యాయం చేస్తుంది

### -నెలబల్లి పిఏసిఎస్ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి ప్రమాణ స్వీకారం సభలో ఎమ్మెల్యే

### - డైరెక్టర్ లుగా సంచి విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అటు అభివృద్ధి ఇటు సంక్షేమంవే ధ్యేయంగా అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నాడని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. నెలబల్లి సొసైటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి పార్టీకి ఎంతో సేవ చేశారని ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషదాయకమని ఆయన దొరవారిసత్రం మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఆయన సేవలు పార్టీకి ఇంకా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.పిఏసిఎస్ డైరెక్టర్లుగా తనియాలి తెలుగుదేశం యువనాయకుడు సంచి విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. పై కార్యక్రమంలో మాజీ ఎంపీ,ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, తెదేపా దొరవారిసత్రం మండలం అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,సూళ్లూరుపేట ఏఎంసి ఆకుతోట రమేష్, కందల కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## కార్తీక సోమవారం భక్తి తరంగం...

### - సూళ్లూరుపేట నాగేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ, ప్లాస్టిక్ నిషేధంతో శుభ్రత వాతావరణం

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్ :

సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ సమీపంలో వెలసిన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా భక్తుల తాకిడి అలికిడి లేకుండా సాగింది. ఉదయం మొదలు రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగగా, గుడి ప్రాంగణం భక్తి





తరంగాలతో నిండిపోయింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మహిళలు దీపాలు వెలిగించేందుకు గుడి అంతటా స్టాండ్లను ఏర్పాటు చేయడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దీపార్చన చేయగలిగారు. మునుపటి సంవత్సరాల్లో భక్తులు ఎక్కడ పడితే అక్కడ దీపాలు వెలిగించడం వలన నూనె జారిపడి ఇబ్బందులు ఎదురైన ఘటనలు ఈసారి చోటు చేసుకోలేదు.

**ప్లాస్టిక్ నిషేధంతో పవిత్రత పెరిగింది...**

భక్తులు ఆలయ పవిత్రత కాపాడేందుకు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించారు. ప్లాస్టిక్ కవర్లతో ఆలయంలోకి ప్రవేశించవద్దని పాలకమండలి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. దీనికి భక్తులు మంచి స్పందన చూపారు. ప్లాస్టిక్ నిషేధం వలన గుడి పరిసరాలు శుభ్రంగా, పవిత్రంగా ఉన్నాయని భక్తులు అభిప్రాయపడ్డారు. ఇంత చక్కగా ఏర్పాటు చేసినందుకు దేవస్థాన నిర్వాహకులకు కృతజ్ఞతలు అంటూ పలువురు భక్తులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు ఆలయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేశారు.

## షికారులకు దుప్పట్లు, చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ

### -ఉదారత చాటుకున్న డాక్టర్ యల్లంపాటి వెంకటేశ్వర బాబు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్ :

సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్ర శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లంపాటి వెంకటేశ్వర బాబు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం ఎం.పేడు పంచాయతీ పరిధి





లోని ఈశ్వరయ్య కాలనీలో నివసిస్తున్న షికారులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు, చిన్నారులకు బిస్కెట్లు అందజేశారు. సామాన్య ప్రజలతో స్నేహభావంగా మెలుస్తూ, అవసరమైన వారికి అండగా నిలిచే వెంకటేశ్వరబాబు స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమంతో స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. చలికాలం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ ఎంతోఉపశమనం కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## లైసెన్స్ లేకుండా,మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

లైసెన్స్ లేకుండా రోడ్లపైకి వాహనాలు నడిపితే రవాణా చట్టం ప్రకారం చలానాలు తప్పు అని చిట్టమూరు ఎస్సై చిన్న బలరామయ్య తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాలు చెకింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్ టాక్స్‌కట్టకుండా వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. చలానాలు పెండింగ్ ఉన్న వాటిని ట్యాబ్ ద్వారా చూసి తక్షణమే చెల్లింపులు జరిపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించే విధంగా ఎస్సై చిన్న బలరామయ్య వాహనదారులకు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన వారు వాహనాలు నడపాలని. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ, చిన్న బలరామయ్య తెలిపారు. వాహనాలు తనిఖీ సమయంలో లైసెన్స్ లేని వాహనదారులు తమ వాహనాలను పక్కన ఆపి వేచి ఉండటం గమనార్హం. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు ఎస్ఐ చిన్న బలరామయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిన్న బలరామయ్య పలువు రు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విభూది -చందన అలంకరణలో శ్రీ శ్యామలాంబ మల్లేశ్వర స్వామి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి పిఎన్ రోడ్డు నందు గల శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో కార్తిక సోమవారాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి విభూది అలంకరణ, సాయంత్రం చందన అలంకరణ గావించి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. కార్తిక సోమవారాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు డా"ఆర్. శివకుమార్ శర్మ సోమవారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం





గావించి, విభూది అలంకరణ గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా బొబ్బు సుబ్రహ్మణ్యం రెడ్డి వ్యవహరించారు. అనంతరం సాయంత్రం స్వామి వారికి రుద్రాభిషేకముగావించి చందన అలంకరణ గావించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ఉబయదారులుగా ఓంకార్ భరత్ రాజ్, జగదీష్ ప్రసాద్ వ్యవహరించరి. వీరికి ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ఉగ్రాణం ఉమాపతి రెడ్డి, తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## 5న తిరుమలలో కార్తీక పౌర్ణమి గరుడ సేవ

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలో నవంబర్ 5న కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ఆ నాటి రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్పస్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## ఎంపీడీవో తో టిడిపి నాయకులు భేటీ

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల ఎంపీడీవో సాయిప్రసాద్ తో సోమవారం వాకాడు మండలం టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడు సొసైటీ చైర్మన్ ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ యువ నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి లు భేటీ అయ్యారు. మండల పరిధిలోని పలు సమస్యలు గూర్చి ఎంపీడీవో తో చర్చించారు. మండలములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి సమీక్షించారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాల వలన బాలిరెడ్డి పాలెం గ్రామంలో దళిత,గిరిజనలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం స్వయానా వారి స్థితిని ఎమ్మెల్యే పరిశీలించి ఎంపీడీవోకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అవి కార్యరూపం జరిగినాయో లేదో అని మధుసూదన్ రెడ్డి ఎంపీడీవోని అడిగి తెలుసుకున్నారు. జనార్దన్ రెడ్డి, లక్ష్మీప్రసాద్ రెడ్డిలు పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు...



## శ్రీవారిని దర్శించుకున్న వనమామలి జీయర్ స్వామి

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీమతం పరమహం సేత్యంతి మధురకవి శ్రీ వనమామలి జీయర్ స్వామి, శ్రీ వనమామలి మఠం, నంగునేరి సోమవారం ఉదయం తిరుమలలోని వేంకటేశ్వరుని దర్శనం చేసుకున్నారు. శ్రీవారి ఆలయానికి చేరుకున్న ఆయనకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి గర్భాలయానికి తీసుకెళ్లారు. ఆలయ డీఈవో లోకనాథం, పేష్కార్లు శ్రీరామకృష్ణ, మునిరత్నం, పర్పతేయాదార్ శ్రీ హిమత్‌గిరి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ వద్ద మహిళ ఆత్మహత్యయత్నం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్

తిరుపతి జిల్లా కొర్లగుంటకి చెందిన బండి.వెంకట సుబ్బమ్మ కలెక్టరేట్ గేటు వద్ద ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. తన సొంత స్థలంలో ఇల్లు కట్టేందుకు ప్రయత్నిస్తుండగా ఓ నాయకుడు అండతో కొంత మంది అడ్డంకుల సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారులు స్పందించకపోవడంతో నిరాసుకు గురై ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో సీఐ సునీల్ కుమార్ విచారణ ప్రారంభించారు...



## ఘనంగా తిరుచానూరులో లలిత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు :

ప్రజా ప్రతినిధి తిరుచానూరు రిపోర్టర్ కుమారుడు లలిత్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం సాయంత్రం తిరుచానూరులో ఘనంగా జరిగాయి. ఆహ్లాదకర వాతావరణంలో స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను సందడిగా మార్చారు. లలిత్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేయగా హర్షధ్వానాలు. చిన్నారులు కేరింతలు కొడుతూ, పెద్దలు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం బాణాసంచా కాల్చడంతో వేడుక ప్రాంగణం పండగ వాతావరణాన్ని





సంతరించుకుంది. స్నేహితుల సందడి, చిన్నారుల నవ్వులు, ఆనందభావాలు వేడుకను మరపురాని జ్ఞాపకంగా మిగిల్చాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు లలిత్ కుమార్ రెడ్డి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కందటి శ్రీనివాసులు రెడ్డి భౌతికాయానికి నివాళి...

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్ :

మండలం లోని అమ్మపాలెం గ్రామానికి చెందిన కందటి శ్రీనివాసులు రెడ్డి సోమవారం మృతి చెందారు ఆయన భౌతికాయానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు నివాళులర్పించి, పూల మాలవేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం పట్ల చెంచయ్య నాయుడు సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం నిచ్చారు.



# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

మంగళవారం , 4 నవంబర్, 2025


## ప్రతి ఇంట స్వదేశీ - ఇంటింటా స్వదేశీ కార్యక్రమం పై అవగాహన

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.





మనదేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దాం మని, ప్రతి ఇంట స్వదేశీ – ఇంటింటా స్వదేశీ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు ఆధ్వ ర్యంలో విఆర్ పురం గ్రామంలో నిర్వహించారు. విఆర్ పురం మండలంలో ప్రతి ఇంటింటికి మన భారతదేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దాం అని ప్రజలకి అవగాహన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుంజా సత్యనారాయణమ్మ, జిల్లా సీనియర్ నాయకురాలు పాల్గొన్నారు. ఆపరేషన్ సింధుర్ భారత్ సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడటమే కాకుండా శత్రువులను కోలుకో లేని విధంగా దెబ్బతీసింది. ఇప్పుడు సరిహద్దుల్లో లోపల మనమందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని ప్రతిష్టపరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయడం, ప్రజలు స్వదేశీ వస్తువులు వినియోగాన్ని ప్రోత్సహించి "ఓకల్ ఫర్ లోకల్" నినాదంతో ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మనమందరిదీ ఒకటే మంత్రం ఓకల్ ఫర్ లోకల్ ఒకటే మార్గం ఆత్మ నిర్భర భారత్ ఒకటే లక్ష్యం వికసిత భారత్' ఈ భావనతో మనం గౌరవంగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ ఉయిక రత్తయ్య, డివిజన్ మోర్చా గిరిజన నాయకులు సొంది నాగేశ్వరావు, బొర్ర కామేశ్వరి, జిల్లా కార్యదర్శి కడుపు వెంకటరమణ, సీనియర్ నాయకులు, యువ మోర్చా ఉయిక శంకరయ్య, ముంజపు సంతోష్, ఉయిక పండు, ముత్యాల తేజ తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీలు ప్రారంభించిన వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రెజ్లింగ్ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీయట్ కం యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ పోటీలను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ప్రారంభించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. సోమవారం యూనివర్సిటీలోని ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ పోటీలలో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుండి మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు 51 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు.ఉమెన్ ఫ్రీ స్టైల్ 50 నుండి 76 కేజీల కేటగిరి వరకు జరిగాయి. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసి రాజస్థాన్ లోని కోటా విశ్వవిద్యాలయంలో ఈ నెల 27 నుండి 30 తేదీ వరకు జరిగే సౌత్ జోన్ పోటీలకు హాజరవుతారు. అలాగే రెజ్లింగ్ మెన్ పోటీలు ఫ్రీ స్టైల్ విధానంలో 57 కేజీల నుండి 125 కేజీల కేటగిరి వరకు క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటుకున్నారు. రెజ్లింగ్ గ్రీకో రోమన్ విధానంలో 55 కేజీల నుండి 130 కేజీల కేటగిరి వరకు క్రీడాకారులు హాజరై కుస్తీలో ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసి పంజాబ్ లోని చండీగర్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపుతున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఆచార్య కె.వి. స్వామి, అసిస్టెంట్ సెక్రటరీ ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి, ఆర్గనైజింగ్ చైర్మన్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, అబ్జర్వర్ డా.బి.వి. నరసింహ రాజు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ కె. కనకదుర్గ, ఏ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పనులు వేగవంతం చేయాలి
## కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పు గోదావరి జిల్లాలో జల జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాల కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం బొమ్మూరు కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా నీటి పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, జల జీవన్ మిషన్ కింద జరుగుతున్న పనులు, సింగిల్ విలేజ్ స్కీమ్‌లు, సీపీడబ్ల్యూఎస్ పథకాలు, చేతి పంపుల నిర్వహణ, స్వచ్ఛ భారత్ మిషన్ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలనీ స్పష్టం చేశారు.తూర్పు గోదావరి జిల్లాలో జల జీవన్ మిషన్ కింద మొత్తం రూ. 2,315 కోట్లతో 1168 పనులు మంజూరయ్యాయని, అందులో రూ. 1938 కోట్ల అంచనా వ్యయంతో 731 పనులు భౌతికంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. వాటిలో 541 పనులు పూర్తయ్యాయని, 190 పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. 2026 మార్చి నాటికి అన్ని పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కింద జిల్లాలో 981 వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు మంజూరవ్వగా, ఇప్పటివరకు 515 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు. మొదటి విడతలో 224 గ్రామ సచివాలయాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు ఒక్కో యూనిట్‌కు రూ. 3 లక్షల వ్యయంతో మంజూరవ్వగా, వాటిలో 177 నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రెండవ విడతలో పర్యాటక ప్రాంతాలు, సామాజిక సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో 237 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు మంజూరయ్యాయని, అందులో 20 యూనిట్లు ప్రారంభమయ్యాయని చెప్పారు.కోరుకొండ మండలం కానుపూరు గ్రామంలో ఫీకల్ స్లజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టిపి) కోసం ఒక ఎకరా స్థలం గుర్తించామని, ప్రస్తుతం డిపిఆర్ తయారీ దశలో ఉందని చెప్పారు. అలాగే రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. గిరి, పీడీ డిఆర్డిఏ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ జి.ఎస్. రాంగోపాల్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో జర జాగ్రత్త

- సి.సి.టి.వి ఆధారంగా పట్టుబడిన దుండగులు
- దాదాపు 2.50 లక్షల రూపాయల విలువైన బంగారం స్వాధీనం– ముగ్గురు దుండగులు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త గా ఉండాలని, ఇళ్ల వద్దకు వచ్చి టివి రిపైర్ చేస్తాం, నెట్ కనెక్షన్ రిపేర్ కోసం వచ్చాం, అంటూ జనాభా తక్కువ గా ఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగ తనాలు చేస్తున్న సంఘటనలు జరుగుతున్నా యని ఈ కోవకు చెంది తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో మహిళ ఒంటరిగా ఉన్న సమయం లో ముగ్గురు దుండగులు వచ్చి మెడలో మంగళసూత్రాలతో కూడిన బంగారు గొలుసు దొంగలించుకు పోయారని, వారిని పట్టుకుని కోర్ట్ లో హాజరు పరుస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఎస్సై మీడియా కు అందించిన వివరాల ప్రకారం, తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లో గన్నిన నరసమాంబ అనే 70 ఏళ్ల వృద్ధురాలు ఇంటిలో ఒంటరిగా ఉండగా గత నెల 8 వ తేదీ సాయంత్రం అపరిచిత వ్యక్తులు టివి బాగుచేయలని ఆమె ఇంటికి వచ్చారని, టివి రిపేర్ లేదు బాగుంది అనే చెప్పగా, మీ దగ్గరకు వచ్చినట్లు సాక్ష్యం ఉండాలని ఫోటో తీసు కుంటామని టివి ఉన్న రూమ్ లోకి వచ్చారు. బ్లూ కలర్ మోటార్ బైక్ పై మరొక వ్యక్తి ఇంటిలోకి వచ్చి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసుని లాక్కొని ముగ్గురు వ్యక్తులు పారిపోయారని ఈ మేరకు కేసు నమోదు చేసి, కొవ్వూరు డిఎస్పీ ఆదేశాల మేరకు, కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు పర్యవేక్షణ లో కొవ్వూరు క్రయిం స్టేషన్ ఎస్సై రవీంద్ర , తాళ్లపూడి ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్, దర్యాప్తు చేయగా సోమవారం బల్లిపాడు గ్రామం వద్ద దొంగిలించిన సొత్తు తో బైక్ తో సహా పట్టు బడ్డారని ఎస్సై తెలిపారు. దర్యాప్తు లో దుండగులను పట్టుకోవడానికి సీసీ టీవీలు ద్వారా సాధ్యమైందని తెలిపారు.

## పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది
## చిన్నపరిశ్రమల స్థాపనకు తోడ్పాటు అందిస్తాం.
## చెముడులంకలో జరిగిన ఎమ్ఎస్ఎమ్ఈ అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.




స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పరిశ్రమల స్థాపనపై యువత, మహిళలు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆలమూరు మండలం చెముడులంకలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఎమ్ఎస్ఎమ్ఈ అవగాహనా సదస్సులో ఆయన డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో ప్రకాష్ బాబు తో కలిసి పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాను సహాయక చర్యల్లో విస్తృతంగా పాల్గొని ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే బండారుకు ఆలమూరు ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కొబ్బరి, అరటి ఉప ఉత్పత్తులతో కూడిన పరిశ్రమల స్థాపనకు ముడిసరుకు కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తుందన్నారు. గతంలో మహిళలు పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉండేది కాదని, అయితే ఇప్పుడు మగవారికన్నా అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని తెలిపారు. ఇందుకు ఉదాహరణ మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడమేనన్నారు. డ్వాక్రాతో పాటు మహిళలు చిన్న పరిశ్రమల స్థాపన గురించి కూడా ఆలోచించాలన్నారు. యువత తమ కాళ్ళపై తాము నిలబడడానికి స్వయం ఉపాధి పథకాలు దోహదం చేస్తాయన్నారు. సొంత స్థలం ఉన్నవారికి పరిశ్రమల స్థాపనకు శిక్షణ ఇవ్వడం రుణాలు పొందేందుకు సహకారం అందించడంతో పాటు, స్థలాలు లేనివారికి ఔత్సాహికులకు ప్రభుత్వం స్థలాల్లో షెడ్లు వేసి పరిశ్రమలకు కేటాయించే ఆలోచన చేస్తుందన్నారు. ఔత్సాహికులకు ఎమ్ఎస్ఎమ్ఈ స్థాపన కోసం అవగాహన, సహకారం అందించేందుకు రావులపాలెంలో ఒక కార్యాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొంథా తుపాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న అధికారులను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినంధన
## పీజీ ఆర్ ఎస్ లో 200 లకు పైగా అర్జీలు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మొంథా తుఫాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. తుఫాన్ సమయంలో క్షేత్ర స్థాయిలో చురుకైన చర్యలు తీసుకున్న అన్ని శాఖల సిబ్బందిని ప్రశంసించారు.జిల్లాలో తుఫాన్ అనంతర పరిస్థితులను సమీక్షిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించి పోస్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి విపత్తుల సమయంలో మరింత వేగంగా స్పందించే విధానాన్ని బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో పంటల నష్టం అంచనా పూర్తయినప్పటికీ, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాలలో మిగిలిన వివరాలను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా జవాబుదారీతనం అవసరం జిల్లా ప్రజా గ్రీవెన్స్ సెల్ (పీజీ ఆర్ ఎస్) లో ఈరోజు 200 లకు పైగా అర్జీలు స్వీకరించబడ్డాయి. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో నాణ్యతతో పాటు పూర్తి స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని తగిన స్థాయిలో పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కారం కల్పించాలని ఆదేశించారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

యు కొత్తపల్లి ప్రజా భూమి



తుఫాన్ తుఫాన్ ఉప్పాడ బాధితు కుటుంబాలకు భారత చైతన్య యువజన పార్టీ బియ్యాన్ని అందజేసింది. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా నష్టపోయిన ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం చొప్పున 100 మందికి భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు సోమవారం సాయంత్రం బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా. భారత చైతన్య యువజన పార్టీ నాయకులు మాట్లాడుతూ. తుఫాన్ కారణంగా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎంతో నష్టపోయారని సంబంధిత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ భారత చైతన్య యువజన పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అత్తిలి రాజు,పిఠాపురం కన్వీనర్ శీరం శ్రీను, ప్రతిప్పాడు ఏపూరి శ్రీను,మొరుకీర్తి శివ,పీతల రాజా,బండారు చిన్నారావు,గింజలా రాజు, రామకృష్ణ మొరుకుర్తి సింహాద్రి అప్పన్న,ఈసారపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి క్లాస్ మెంట్స్ పదివేల రూపాయలు వితరణ



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన గంపల రఘు కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అకాల మరణం చెందగా మృతుని స్నేహితులు (క్లాస్మేట్స్) రఘు కుమార్ తండ్రి అయిన వెంకటేశ్వర్లుకు మేమున్నాము అని భరోసానిస్తూ పదివేల రూపాయలు నగదును సోమవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు, కడుపు రాజు, బావి చంద్రశేఖర్, ఎస్కే రహీం, సిహెచ్ రోషారావు, పాయం రాజారావు, బి శ్రీను పాల్గొన్నారు.

## భక్తుల మృతి బాధ్యత ప్రభుత్వానిదే -ముద్రగడ గిరిబాబు




ఏలేశ్వరం, నవంబర్ 3 (పల్లె జ్యోతి ప్రతినిధి)

కాశిబుగ్గ కాశిబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాటకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ప్రత్తిపాడు వైకాపా ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మృతుల ఆత్మ శాంతికి మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ బాబు పాలనలో భక్తుల రక్షణ కరువైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇజనగిరి ప్రసాద్, శెట్టి బుజ్జి, గొల్లపల్లి కాశి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వీసీ పి ప్రసన్నశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పీఎం ఉష (రుస) పథకం నిధులతో నిర్మించనున్న నూతన భవనానికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ శంకుస్థాపన చేశారు. సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బాయ్స్ హాస్టల్ ఎదురుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై సాంప్రదాయబద్ధంగా భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం పీఎం ఉష పథకం లో భాగంగా రూ. 9.35 కోట్ల అంచనా వ్యయంతో సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. 8 తరగతి గదులు, ఆక్వాకల్చర్, ఫుడ్ సైన్స్, జియాలజీ, మూక్ స్టూడియో, ఏఆర్,విఆర్ ల్యాబ్ మొదలైన ప్రయోగశాలలతో జి ప్లస్ టు భవన నిర్మాణం జరుగుతుందన్నారు. అందరి సహకారంతో త్వరితగతిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ఆర్ అండ్ బి సూపరింటెండింగ్ ఇంజనీర్ కాంతు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, యూనివర్సిటీ ఇంజినీర్స్, విశ్వవిద్యాలయ అధికారులు, కాంట్రాక్టర్ శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాలకు ప్రతి ఏడాది ఆదాయం

యు. కొత్తపల్లి ప్రజా భూమి

బాంబుసా తుల్డా అనే అరుదైన వెదురు జాతిని కెనాల్సపై పెంచితే 40 సంవత్సరాల వరకు నీటి సంఘాలకు ఆదాయం వస్తుందని తూర్పుగోదావరి డెల్టా చైర్మన్ ము రాల శెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తవలంపూడి సుధాకర్ రెడ్డి తెలిపారు. రాజమండ్రిలో ఏపీ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ డీఎఫ్ఓ మర్యాదపూర్వకంగా కలిసి ప్రాజెక్టులో భాగమైన కెనాల్ బండ్ ప్లాంటింగ్ పై చర్చించినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుకు చర్చించి మొట్టమొదటిసారిగా బా%శీ%బుసా తుల్డా అనే వెదురు జాతి మొక్కలను కెనాల్సపై పెంచితే ప్రతి ఏడాది నీటి సంఘాలకు మంచి ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డిసి విజయ్ గోపాల రాజు, కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య, సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు, ఎర్ర పోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677

# ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ప్రజల నలుమూలల నుండి వచ్చిన వివిధ పిర్యాదిదారుల నుండి ఎస్పీ,ఇతర పోలీస్ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.



ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, ఒక్కసారి వచ్చిన ఫిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు పోలీసు శాఖ ఒక భరోసా నింపే సంస్థగా నిలవాలి అని ఎస్పీ అధికారులకు తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచే దిశగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని బాధితులకు ఎస్పీ తెలియజేశారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ని ఏలూరు మాదేపల్లి రోడ్డు లో నివాసం ఉంటున్న వై రాఘవేంద్రరావు రిటైర్డ్ హెడ్మాస్టర్ జిల్లా ఎస్పీని కలిసి వారికి గతంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ అనే పేరుతో డబ్బులు ఆన్లైన్ లో డబ్బులను దోచుకున్నట్లు సదర విషయం ఎస్పీకి తెలియజేయగా దానిపై ఎస్ఐ ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేయించి పోయిన డబ్బులను బ్యాంకులో హోల్డ్ లో పెట్టించిన విషయంపై జిల్లా ఎస్పీ నీ కలిసి కృతజ్ఞతులను తెలియజేసినారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనే పదం ఎక్కడా లేదని ఎవరైనా సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మీపై కేసులు నమోదైన గాని మీపై చీటింగ్ కేసులను సిబిఐ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అని పేర్లు చెబుతూ భయ పెడితే ఎవరూ కూడా భయపడ కూడదని వెంటనే 1930 కి సమాచారం ఇచ్చిన ఎడల సైబర్ సెల్ అధికారులు మీకు సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) ఎన్ సూర్య చంద్రరావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 5న సూపర్‌మూన్.. మరింత ప్రకాశవంతంగా, పెద్దగా



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

నవంబర్ 5న సూపర్‌మూన్.. మరింత ప్రకాశవంతంగా, పెద్దగాదనవంబర్ 5వ తేదీ బుధవారం రాత్రి, ఈ సంవత్సరంలో భూమికి అత్యంత దగ్గరగా వచ్చే సూపర్‌మూన్ ఏర్పడనుంది. ఈ సమయంలో చంద్రుడు కొంచెం పెద్దదిగా, 30% వరకు ప్రకాశవంతంగా కనిపిస్తాడు. నాసా ప్రకారం, ఇది ఈ ఏడాది వచ్చే 3 సూపర్‌మూన్‌లలో రెండవది. చంద్రుడు భూమికి 357,000 కిలోమీటర్ల దూరంలో ఉంటాడు. స్పష్టమైన ఆకాశం ఉంటే, ప్రత్యేక పరికరాలు లేకుండానే దీనిని వీక్షించవచ్చు. డిసెంబర్‌లో మరో సూపర్ మూన్ ఏర్పడనుంది.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చింతలపూడి మండలం ప్రగడవరం మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు పి. నిర్మల,డి.చరణ్ లో సబ్ జూనియర్ విభాగంలో ఎంపికయ్యారు అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.రాణి,కె.రాజు లు తెలిపారు. టి.నరసాపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఎంపికకు జరుగుతున్న కబడ్డీ పోటీల్లో విద్యార్థులు పి.నిర్మల,డి.చరణ్ లు ప్రతిభ చూపారు.రాష్ట్ర స్థాయి లో జరగనున్న కబడ్డి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను ప్రగడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు డి.సంపూర్ణ అభినందించారు.

### చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు స్వగృహంలో వారిని

## పరామర్శించిన శాసన మండలి చైర్మన్ శ్రీ కొయ్యే మోషేన్ రాజు

ప్రజాభూమిప్రతినిధి-కామవరపుకోట

చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజుని శాసనమండలి చైర్మన్ మోషన్ రాజుతో పాటు చింతలపూడి నియోజకవర్గ నాయకులు ఆయన స్వగృహం అని ఏలూరుకి తరలి వెళ్లారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న కామవరపుకోట మండల కన్వీనర్ రాయింకుల సత్యనారాయణ,కామవరపుకోట ఎంపిటిసి సత్యనారాయణ,జీలకర్ర గూడెం మాజీ సొసైటీ చైర్మన్ యమ్ సత్యనారాయణ, తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవి కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి వెంకన్న బాబు, సీనియర్ నాయుకులు అల్లూరి పెద్దిరాజు,ఏలూరు జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్,మండల ఉపాధ్యాక్షులు మేడంకి



చిన్న మరియు తమ్మిశెట్టి సూర్య ప్రకాశ్రావు, మండల ప్రధాన కార్యదర్శి గోరుముచ్చు లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, యస్సి సెల్ అధ్యక్షులు సిద్దిరాజు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మేడంకి బుజ్జి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు వెంకట్, బూత్ కమిటీ అధ్యక్షులు దేవరాజు,మండల సోషల్ మీడియా అధ్యక్షులు పీటర్,నల్లూరి ప్రభాకర్, అచ్చియ్య,బచ్చు సర్వే స్వరావు,నిట్ట రోహిత్, జీలకర్ర గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు చావా శ్రీను, పూలపాకుల చిట్టి బాబు, బొబ్బిలి మహేష్ రాజేష్,రాకేష్, జయరాజు, నాగబాబు, కొడమంచిలి రాజు సంతోష్, చింతా మహేష్, తలగడ నవీన్ చాపల భాను, మండల కార్యవర్గ సభ్యులు కందుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భారత మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజా భూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

2025 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ లో అద్భుత విజయం సాధించి, ట్రోఫీ గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు. భారత ప్రభుత్వం తరపున నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ, అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు. భారత మహిళా క్రికెట్ కు ఇది సువర్ణాధ్యాయమని, ప్రతి భారతీయుడు గర్వపడేలా ఆడి, వన్డే వరల్డ్ కప్ గెలవడం ద్వారా మన మహిళా క్రికెటర్లు చరిత్ర సృష్టించారని ఎంపీ వ్యాఖ్యానించారు. ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుని పట్టుదలతో ఆడారని, జట్టులోని ప్రతి ఒక్కరూ విజయం కోసం చివరి వరకు అద్భుతంగా పోరాడారని ఎంపీ కితాబిచ్చారు. ఈ సందర్భంగా టీం కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ కు, ఫైనల్‌లో జట్టు విజయంలో కీలకపాత్ర వహించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్న షెఫాలి వర్మకు, టోర్నమెంటు మొత్తంగా అద్భుత ప్రతిభ కనపరచి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన దీప్తి శర్మకు, సెమీ ఫైనల్లో సూపర్ సెంచరీతో జట్టును ఫైనల్ కు చేర్చిన జెమీమా రోడ్రిగ్స్‌కు ఎంపీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో క్రికెటర్లుగా ఎదగాలనుకునే ఎంతో మంది మహిళ క్రీడాకారిణులకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని ఇస్తుందని ఎంపీ అన్నారు. మన మహిళా క్రికెట్ టీమ్ కేవలం ట్రోఫీనే కాదు, కోట్లాది ప్రజలు హృదయాలను గెలుచుకుందని, ప్రతి భారతీయుడు వీరిని చూసి గర్విస్తున్నారని చెబుతూ, భారత మహిళా క్రికెట్ జట్టు మరోసారి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

రక్త దానం చేసిన సిఐ క్రాంతి కుమార్‌కు ఫ్రూట్స్ అందిస్తున్న ఎంఎల్ఎ రోషన్ కుమార్

ప్రజాభూమిప్రతినిధి-చింతలపూడి

పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎనలేనివి అని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతాప శివ కిశోర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డి ఎస్ పి రవిచంద్ర ఆధ్వర్యంలో సీఐ క్రాంతి కుమార్, ఎస్సై సతీష్ కుమార్ లు సోమవారం చింతలపూడి వి కె యం ఫంక్షన్ హాలులో ఏలూరు రెడ్ క్రాస్ వారిచే రక్త దాన శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, అమర వీరుల స్మరించుకుంటూ చింతలపూడి పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం అభినందనీయం అని,రక్త దానం ప్రాణ దానంతో సమానమని అన్నారు. సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి



రక్త దానం చేయడం ఆరోగ్యానికి మంచిది అని అన్నారు.తల సే మియా వ్యాధి గ్రస్తులకూ రక్తం ఎంతో అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ క్రాంతి కుమార్ చింతలపూడి,ధర్మాజీగూడెం ఎస్సై లు సతీష్ కుమార్,వెంకన్న,పోలీస్ సిబ్బంది,పలు సంఘాల ప్రతినిధులు,విద్యార్థులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ పి ఆర్ వో పి.రమణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు రక్త దానం పై అవగాహన పెంచుకోవాలి అని,రక్త దానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబడతాయి అని అన్నారు. పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం లో డెబ్బై మంది దాతలు రక్త దానం చేశారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు చిన్నారావు, ఎ.అప్పారావు,రెడ్ మండల కో ఆర్డినేటర్ సోమ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### పిజిఆర్ఎస్‌లో అందిన ప్రతి అర్జీని

## అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం చూపాలి

- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను నాణ్యతతో పరిష్కరించి, పెండింగు లేకుండా చూడాలి
- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు 454...
- కలెక్టర్ కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమిప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సి కార్పొరేషన్ ఇడియం. ముక్కంటి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజలు సమర్పించిన అర్జీలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కా



రాన్ని చూపాలన్నారు. శాఖలు వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలు పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేదని అధికారులు కలసికట్టుగా పనిచెయ్యాలని సూచించారు. అర్జీలు రీ-ఓపెన్‌కు ఆస్కారం లేకుండా పరిష్కారం చూపాలని, అదే ఫిర్యాదు రెండవ సారి వచ్చిన ట్లయితే ఆయా అధికారి వైఫల్యం చెందిన ట్లేనని అటువంటి అధికారులను శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరెంటెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుడ్ల గురవమ్మ అమ్మవారి ఆలయంలో కార్తీక పూజలు



ప్రజాభూమిప్రతినిధి-కామవరపుకోట

మండలంలోని పాతూరు వాలీసుగ్రీవు గట్టు సమీపంలో ఉన్న గుడ్ల గురవమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్న పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. అనంతరం గుడ్ల గురవమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు పీఎస్ఎల్. ఆచార్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉసిరి చెట్టుకు మహిళా భక్తులు పూజలు నిర్వహించారు. పాతూరు, కామవరపుకోట టౌన్ నుంచి భక్తులు భారీగా పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో బిజెపి ఎస్టీ మోర్చా ఓసి మోర్చా కమిటీలు ఏర్పాటుకు సమావేశం

ప్రజాభూమిప్రతినిధి-జీలుగుమిల్లి



మండలంలో బిజెపి ఎస్టీ మోర్చా కమిటీ ఏర్పాటు చేయడం కోసం జీలుగుమిల్లిలో మండల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండల అధ్యక్షులు గుడ్ల రాం బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మన జీలుగుమిల్లి మండలంలో జీలుగుమిల్లిలో చాట్రాది ప్రసాద్ ఇంటి వద్ద మండల సమావేశం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, మేరకు జిల్లా అధ్యక్షులు మేరకు మండలంలో సమా వేశం ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఈ మం డల సమావేశానికి ఇన్చార్జిలుగా ఇద్దరు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఎస్టీ మోర్చా ఓసి మోర్చా కమిటీలు అలాగే స్వదేశీ విదేశీ కార్యక్రమాలు గురించి నిర్ణయించడం జరుగు తుంది. అందుకని మన జీలుగుమిల్లి మండలంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మండల కమి టీలో ఉన్న వారు అందరూ సమావేశానికి హాజరు కావలెను ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## చేనేత కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామ పంచాయితి పరిధిలో ముంత తుఫాన్ వల్ల నష్టపోయిన చేనేత కార్మికులు (వివర్స్ ) లకు ప్రభుత్వం ఆదేశములు ప్రకారం 19మంది లబ్ధిదారులకు సోమవారం 50కేజీ బియ్యం వంట నూనె ఆయిల్ 1కేజీ బంగాళా దుంపలు 1 కేజీ పంచదార 1 కేజీ ఉల్లిపాయలు 1కేజీ కందిపప్పు 1కేజీ 19మంది లబ్ధిదారులకు పాలకొల్లుమాజీ ఏ ఎం సి చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చేతులు మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వి వి శ్రీహరి రాజు గుబ్బల ప్రసాద్, గినేటి రామకృష్ణ దబ్బడి స్వామి, ఉనికేల నాగేశ్వరావు నన్ను బోయిన నాగరాజు జనసేన నాయకులు నూకల శ్రీను రఘు పంచాయతీ కార్యదర్శి పాలా శ్రీనివాస్,వి ఆర్ ఓ సుజాతా రేషన్ షాప్ డీలర్స్ పాల్గొన్నారు.

## మద్ది ఆలయాన్ని దర్శించుకోనున్న భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని రేపు రెండో మంగళవారం కావడంతో సుమారు 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకో నున్నారు. కార్తీకమాసం సందర్భంగా మొదటి మంగళవారం తుఫాను ప్రభావంతో భక్తుల ప్రయాణాలకు ఆటంకం కలగడంతో తెల్ల మద్ది చెట్టు కింద వేచి ఉన్న ఆంజనేయ స్వామిని రెండవ మంగళవారం దర్శించుకున్న భక్తులు కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిస్తులాట ప్రమాదం జరగడంతో అప్రమత్తమైన పోలీసులు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్న జంగారెడ్డిగూడెం లక్కవరం పోలీసులు.

## భక్తులతో పోటెత్తిన క్షీరా రామం క్షేత్రం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న పంచారామ క్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాల, ఇతర రాష్ట్రాలు నుంచి కూడా వేలాది మంది భక్తులు వచ్చి స్వామి అమ్మవారు లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. భక్తులు తాకిడి ఎక్కువగా ఉండటంతో దేవస్థానం ప్రాంగణం, పట్టణపు లోని పలు చుట్టుప్రక్క వీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా పట్టణ పోలీసులు ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పాలు మజ్జిగ, ప్రసాదాల పంపిణీ ఏర్పాటు చేశారు. దేవస్థానం కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు(రాము ), ఈవో ముచ్చర్ల శ్రీనివాస్ రావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు.

## అధికారం లేకపోయినా చంద్రబాబు బాధితుల ఇంటింటికి వెళ్లి ధైర్యం చెప్పారు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామంలో తుఫాన్ సాయంగా మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, 5 రకాల నిత్యవసర సరుకులను ఆయన కూటమి నాయకులతో కలిసి అందజేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో తుఫాన్ వల్ల ఉపాధి కోల్పోయిన అగ్నికుల క్షత్రియుల మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నామని, మీ కష్టాలు... కన్నీళ్లు తెలిసిన చంద్రబాబు సాయం అడక్కపోయినా తుఫాన్ తీరం దాటిన గంటల్లోనే సాయం ప్రకటించి మరుసటి రోజు నుంచి అందిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో తుఫాను వరదలు వంటి సమయంలో కనీసం పునరావస శిబిరాలు వంటివి ఏర్పాటు చేయకుండా రూపాయి సాయం కూడా అందించలేదని... అటువంటి తరుణంలో మీ అందరితో కలిసి పీక లోతు వరద నీటిలోనే ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిరసన వ్యక్తం చేసిన సంఘటనను గుర్తు చేస్తూ ఎల్లప్పుడూ మీకు అండగా ఉండేది తానేనని తెలిపారు. అధికారం కోసం, దోచుకునేందుకు తెల్ల బట్టలు వేసుకొని మీ వద్దకు వచ్చే వైసీపీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని.... మీ కోసం పని చేసే కూటమి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మత్స్యకార మంత్రి రామానాయుడు కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో అగ్నికుల క్షత్రియుల మత్స్యకార కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీ ఏర్పాటు చేశానని, గత వైసిపి ప్రభుత్వం లో రూపాయి అభివృద్ధి నోచుకోలేదు అన్నారు. నేడుమళ్లీ కూటమి ప్రభుత్వంలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సౌకర్యం వంటివి ఏర్పాటు చేస్తానని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. గోదావరి ఏటిగట్టు పట్టిష్టతకు 18 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని ఇది పనిచేసే ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, %బాబన్స్త్ర% నాని,బొప్పన హరి కిషోర్,చెగొండి రవి శంకర్,అరిమిల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి

### ప్రారంభమైన గిరిజన స్వాభిమాన ఉత్సవాలు




ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

మండలంలోని కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకుని, గిరిజన స్వాభిమాన ఉత్సవాలను పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో నిర్వహించిన 2కె రన్ ఉత్సాహంగా సాగి, ఐటీడీఏ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం బిర్సా ముండా మరియు ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలదండలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ఈనెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. భగవాన్ బిర్సా ముండా గిరిజన సమాజానికి స్ఫూర్తి ప్రదాత అని . ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రతి యువకుడికి ఆదర్శం అన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గౌరవం, స్వాభిమానం కాపాడుకోవడంలో బిర్సా ముండా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జీసీసీ స్టేట్ డైరెక్టర్ మడకం కన్నపరాజు,సర్పంచ్ ఉయికె బుజ్జియ్య, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగానమ్మ అమ్మవారి సంబర మహోత్సవాలు ప్రారంభం

- ముఖ్య అతిథులుగా హాజరైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మీనా దంపతులు
- ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు
- నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

భక్తుల అభీష్టాలను నెరవేర్చే శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు లక్ష్మీ వారపుపేటలోని శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజుబాబుల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జాతరకు ప్రారంభ సూచికగా సోమవారం ముడుపు కట్టే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. శక్తివేషాలు, డప్పువాయిద్యాల నడుమ వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి ముడుపును స్వయంగా శిరస్సుపై ధరించి గంగానమ్మ తల్లి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం అక్కడ ముడుపు కట్టే ప్రక్రియను పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతి ఏడేళ్లకు ఒకసారి ఎంతో వైభవోపేతంగా నిర్వహించే గంగానమ్మ జాతర కార్యక్రమం తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తగిన శక్తిని అమ్మవారు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌పెదబాబులు మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా జాతరను అంతా ఒక్కటై నిర్వహించుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,లక్ష్మీ వారపుపేట కొలుపుల కమిటీ ధర్మకర్త కనిగొల్ల హేమంత్, కోశాధికారి పోలూరి హరిబాబు, డివిజన్ కార్పొరేటర్ ఇలియాస్ పాషా, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, జాతర కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పూర్వాజ్యతపు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయకుండా కలుగజేస్తున్న ఇబ్బందులను తొలగించాలి : దళిత సేన విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు



ఏలూరు జిల్లా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ ని దళిత సేన నాయకులు కలిసి నారు ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పూర్వజతపు ఆస్తులు అనగా ఇల్లులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రభుత్వానికి చెల్లించవలసిన ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఏలూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం కు వెళ్లగా సదరు సబ్ రిజిస్టర్ వారు పూర్వజతపు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సబ్ రిజిస్టర్ ఇష్టం వచ్చినట్లు టౌన్ సర్వేర్ సర్టిఫికెట్ కావాలని గత సబ్ రిజిస్టర్ వారు కి భిన్నంగా లేని నిబంధనలు పెట్టి తనకు నచ్చిన విధంగా రూల్స్ పెట్టి బడుగు బలహీన వర్గాల వారు పూర్వజతపు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోలేని పరిస్థితి కలగజేసి భూమిపై హక్కు కలిగి ఉండాలని ఆశ అడియాశలు అయ్యేటట్లు చేసి మరో ప్రక్క ప్రభుత్వ రెవెన్యూ ఆదాయం ఏలూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం కు పూర్తిగా తగ్గిపోయే విధంగా ఈ సబ్ రిజిస్టర్ వారి యొక్క విధానం ఉన్నదని కావున ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల వారి పూర్వజతపు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసే విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ వారిని కోరి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జెసి ని కలిసిన వారిలో దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ ఏలూరు జిల్లా దళిత సేన అధికార ప్రతినిధి రవికుమార్ ఉన్నారు.

## అబ్బయ్య చౌదరి నీ పద్ధతి మార్చుకో!

- ఇష్టానుసారంగా అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఉపేక్షించం
- అబ్బయ్య చౌదరికి జగన్ లాగా మతిభ్రమించింది



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

ఇటీవల కొప్పాక గ్రామంలో దెందులూరు వైసిపి ఇన్చార్జి కొటారు అబ్బాయి చౌదరి కూటమి ప్రభుత్వంపై అలాగే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో టిడిపి జరిగిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడు తూ అబ్బయ్య చౌదరి ఇష్టానుసారం అవా కులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఉపేక్షిం చమని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు మాట్లాడుతూ..” పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న కొటారు అబ్బాయి చౌదరికి వాళ్ల నాయకుడు జగన్ లాగా మతిభ్రమించి ఉంటుందని, అబ్బయ్య చౌదరిని చూస్తే ఏదో డిప్రెషన్ కు లోనై అబద్ధ భావనతో మాట్లాడుతున్నట్టు అనిపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, కొప్పాక గ్రామ సర్పంచ్ పరాసరం భాస్కర దీక్షిత్,పెదకడిమి గ్రామ సర్పంచ్ కొసరాజు బలరామకృష్ణ చౌదరి,కొప్పాక సొసైటీ ఛైర్పర్సన్ కొసరాజు వీర వెంకట వర ప్రసాద్,,పెదకడిమి పార్టీ ప్రెసిడెంట్ మాదాల రాము, పెదవేగి మండలం ఎంపీటీసీ చల్లగొల్ల గోపాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ ఐనాల వెంకటనారాయణ , నీటి సంఘం అధ్యక్షులు చిట్టయ్య, బూత్ ఇంచార్జ్ జంగం రంగారావు, యూనిట్ ఇంచార్జ్ చిమ్మి రాజేష్ కుమార్, సెల్ అధ్యక్షులు బంటుమల్లి బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకులకు పూలదండలతో సత్కారం!

- నీ పంచాయతీలోని ఆదివాసులను అణగ తొక్కడం!
- ప్రభుత్వంలో మీరు 144 సెక్షన్ 30 యాక్ట్ కు కట్టుబడి ఉండరు!



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

అయ్యా ఎమ్మెల్యే గా మీరు ఆదివాసి రిజర్వేషన్ తో ఎమ్మెల్యే పదవిలో కూర్చొని ఉన్నారు మా మొర ఆలకించమంటు నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ పొట్ట వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో యాకరువు పెట్టారు. బిర్సా ముండా మరియు ఆదివాసుల నాయకులకు పూలదండలు వేస్తూ గౌరవిస్తూ ఒకపక్కన ఆదివాసి ప్రజల రోదన మీకు కనబడడం లేదా ఆదివాసులకు ఒక న్యాయం మీ ప్రభుత్వ ఎమ్మెల్యేలకు మంత్రులకు ఒక న్యాయమా? ఆదివాసి మనుగుడా కనుమరుగవుతుందని బాధపడుతుంటే ఒకపక్కన పోలవరం ప్రాజెక్టు పేరుతో ఆదివాసులను సర్వనాశనం చేయడమే కాక అలాగే జీలుగుమిల్లి మండలం వంక వారి గూడెం రెవెన్యూ పంచాయతీ పరిధిలో నీ ఆదివాసి జాతి కనుమరుగైన పరవాలేదు. నేను మాత్రం పైకి ఎదిగితే చాలు అన్నట్టు ఆదివాసులకు ఏదైనా రాలి చేయాలన్నా ఏదైనా కార్యక్రమం చేయాలన్నా నిరాశన తెలపాలన్నా 144 సెక్షన్ 30 యాక్ట్ ఇటువంటి నియమాలు పెట్టి నీ జాతి నీవే కనుమరుగయ్యేలా చేస్తున్నావ్. నీకు దమ్ము ధైర్యం ఉంటే నేవి ఆయుధ డిపో కర్మగారం పెట్టాలని ఎందుకు పట్టుబడుతున్నావ్? నీ ప్రజల అభిప్రాయాలు పిసా గ్రామసభ ఆమోదం పొందు అంతేగాని నా జాతి ప్రజలు నేను చెప్పితే కాదన్నారు అనడానికి మీ అబ్బ జాగీరా అని మాట్లాడుతున్నావ్? పోలవరం నిరాసితులకే దిక్కులేదు? ఆరోజు పోలవరం నిర్వహిస్తులకు ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పిస్తాము మీకు నచ్చినట్లు ఇల్లు కట్టిస్తాము, పొలాలకు ఫలాలు ఇస్తాం అనే మాయమాటలు చెప్పి 2004 సర్వే చేసిన పోలవరం ముంపు అయినా 2007 అవార్డ్ పాస్ అయిన అవార్డులో ఉన్నటువంటి రైతులకే కొంతమందికి మాత్రమే ఇచ్చారు. కొంతమందికే ఎగనామం చేశారు. అలాగే 2017 అవార్డు లో కూడా మీ గవర్నమెంట్ హాయములోనే స్థానికంగా ఉన్న రైతులకు కాకుండా ఎక్కడెక్కడ నుంచే వచ్చినటువంటి బినామీ పేర్లతో కొన్ని వందల కోట్లు బారి కుంభకోణం జరిగింది . దానిపైన ఇప్పటివరకు అతిగతి లేదు. ఆదివాసులకు ఆదివాసి జీవ మరణం లాగానే మిగిలిపోయింది. ఇలాంటివే మీ కూటమి ప్రభుత్వానికి కనబడడం లేదు? అనుకుంటా వంక వారి గూడెం పంచాయతీ పరిధిలో అక్కడ ఉన్నటువంటి ఆదివాసులు రెండు పంటలు పండే పంటలు భూములు ఇవ్వమనే మూడుసార్లు గ్రామ సభ వ్యతిరేక తీర్మానం ఇచ్చిన మీకు నచ్చిన విధంగా చేయడానికి ఆదివాసులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని కనీసం నా ప్రజల వద్దంటున్నారు. ఎక్కడైనా ఫారెస్ట్ ల్యాండ్ లో గాని ప్రైవేట్ ల్యాండ్‌లో గాని పెట్టుకోండి అని కోరుతున్నారు. అయినా సరే దొంగ చాటుగా డ్రోన్ సర్వే చేయడం చాలా విడ్డూ రంగా ఉంది. మీరు మీ స్వలాభం కోసం ఎన్ని కుయుక్తులకు కూసిన మా వంక వారి గూడెం పంచాయతీ ప్రజలం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తామని ఢిల్లీ లెవెల్లో వినిపించేలా చేసి చూపిస్తాం. నీలాంటి తాటాకు చప్పుళ్ళకు నువ్వు ఎంతమంది పోలీసులు పెట్టిన మేము మాత్రం వెనకడుగు వేయమని వంక వారి గూడెం మీ ఆదివాసి ప్రజలను ఎంత ప్రబోలాలకు చూపించిన మేము లొంగమని ముక్తకంఠంతో ఎమ్మెల్యే గారికి ఒక హెచ్చరిక పంపుతున్నాం. నువ్వు చేసే కార్యక్రమాలకు మాత్రం 30 యాక్ట్ ఉండవు 144 సెక్షన్లు ఉండవు మీ ఆదివాసులు మాత్రం చేస్తే 30 యాక్ట్ లో 144 సెక్షన్ల. నీకు ఏమైనా న్యాయం అనిపిస్తుందా. మీ ఆదివాసి ప్రజానీకం వంక వారి గూడెం రెవెన్యూ పంచాయతీ ఆదివాసుల మనోవేదనతో హెచ్చరిస్తున్నాం.

## కార్తీక మాస వనభోజన విశిష్టత.. దారి తప్పుతున్న ఆచారం

ప్రజా భూమి ప్రతినిధి – ఆకివీడు

కార్తీకమాసం అంటే వనభోజనాలకు కేరాఫ్. ఏడాదిలో ఒక్కసారయినా తమ కుటుంబం, బంధుమిత్రులతో కలిసి వనభోజనాలను వెళుతారు చాలామంది. సోమవారం నాడు ఉపవాసం ఉండటానికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో.. అంతే ప్రాధాన్యత ఈ వనభోజనాలకు కూడా ఉంటుంది. ఓ ఈవెంట్‌గా దీన్ని నిర్వహిస్తుంటారు చాలా చోట్ల. ఈ నెలలో ఆత్మీయ సమ్మేళనాలు, వనభోజనాలతో పండగ వాతావరణం, కోలాహలం నెలకొంటుంది. శ్రావణం, వైశాఖం వంటి మాసాలు ఉన్నప్పటికీ.. కార్తీక మాసంలోనే వనభోజనాలను నిర్వహించడానికి కారణాలు లేకపోలేదు. పైగా ఉసిరి చెట్టు కింద భోజనం చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు ఉసిరి కాయను తినడం, ఆ చెట్టును పూజించడం, దాని కింద కూర్చుని భోజనం చేయడం ఇవన్నీ ఒక పవిత్ర కార్యంగా భావిస్తుంటారు. ఉసిరి చెట్టుకు ఉన్న మరో పేరు ధాత్రి. లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. అందుకే శివకేశవులు ఇద్దరికీ ప్రీతికరమైన కార్తీకమాసంలో ఉసిరి చెట్టు దగ్గర భోజనం చేయడం సంప్రదాయంగా వస్తోంది. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద శ్రీ మహా విష్ణువుని పూజిస్తే అశ్వమేధ యాగం చేసినంత ఫలితం దక్కుతుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతుంటారు. నాలుగు నెలల సుదీర్ఘ నిద్ర తరువాత కార్తీక మాసం ప్రభోదిని ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు మేల్కొంటారు. రెండవ రోజు అనగా క్షీరాబ్ది ద్వాదశి నాడు దేవతలందరూ వచ్చి కొలుస్తారు. పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి రోజు వరకు సర్వ దేవతలు స్వామివారికి కైంకర్య సేవలను నిర్వహిస్తూనే ఉంటారు. ఒక చెట్టు తనంతట తానుగా కొత్త జీవితాన్ని ఎలా ప్రారంభిస్తుందో.. మానవాళి కూడా తమ పతన దశ నుంచి స్వతంత్రంగా ఎదగాలనే సంకేతాన్ని వనాలు. అలాంటి వనాల్లో కార్తీక మాసంలో భోజనం చేయడం వల్ల వాటి నుంచి స్ఫూర్తి పొందినట్టవుతుందని పెద్దలు చెబుతుంటారు. వనము’ అంటే అనేక వృక్షముల సముదాయము. ముఖ్యంగా రావి, మట్టి, మారేడు, మద్ది, మోదుగ, జమ్మి, ఉసిరి, నేరేడు, మామిడి, వేప, పనస, ఇత్యాది వృక్షాలతో.., తులసి, అరటి, జామ, కొబ్బరి, నిమ్మ, మొక్కలతో., రకరకాల పూల మొక్కలతో కూడివుండాలి. దాహము జింకలు, వేస్తే



దప్పిక తీర్చడానికి ఓ సెలయేరు ఉండాలి. ఇవి ఉన్నచోట కుందేళ్ళు, నెమళ్ళు, చిలుకలు మొదలైన సాదు ప్రాణులు తప్పకుండా ఉంటాయి. దానినే ‘వనము’ అంటారుగానీ..., అడవిని ‘వనము’ అనరు. ‘వనము’ అంటే, వసించడానికి అనువైన ప్రదేశము అన్నమాట. వేటకు, క్రూరత్వానికి తావులేనిది ‘వనము’. అట్టి వనము దేవతా స్వరూపము. ఎందుకంటే.. పైన చెప్పిన వృక్షాలు, మొక్కలు.., దేవతలకూ, మహర్షులకూ ప్రతిరూపాలు. ప్రశాంతతకు, పవిత్రతకు ఆలవాలమైన తపోభూమి. నిర్భయంగా విహరించడానికి అనువైన ప్రదేశము. అట్టి వనాలను యేడాదికి ఒక్కసారైనా., ప్రత్యేకించి కార్తీకమాసంలో దర్శించండి అని మన పూర్వులు నియమం పెట్టారు. అందుకు ఆధ్యాత్మిక, ఆరోగ్య, ఆనందకరమైన కారణాలు ఎన్నో ఉన్నాయి. ఇంతటి విశిష్టత ఉన్న కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఒకప్పుడు పండగలా చేసుకునేవారు. కానీ నేడు ఆర్థిక సంబంధాలు, కుల సంబంధాలు పెరిగిపోయాయి. కుల సంఘాల పేరుతోనే కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. ఈ వన భోజనాలలో రాజకీయ నాయకులు పాల్గొనడం వలన అవి రాజకీయ వేదికలుగా మారిపోతున్నాయి. ప్రజల మనసులలో కుల, రాజకీయ భావజాలం నాటుకొని విద్వేషాలు పెరుగుతున్నాయి. ఈ కుల సంఘాల కార్తీక వన భోజనాలలో ‘కులం కత్తి లాంటిది, మతం మత్తు లాంటిది’ అనే వామపక్షవాదులు కూడా పాల్గొనడం విచిత్రం. రోజూ పనుల ఒత్తిడి, ఆవేశపూరిత జీవితం నుంచి తాత్కాలిక ఉపశమనం కొరకే ఈ వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని గుర్తించాలి. పిల్లలు, పెద్దలు అందరూ కలిసి జరుపుకునే ఒక వేడుకగా భావించాలి. అంతే తప్ప కుల, రాజకీయ విభేదాలకు తావు ఇవ్వకూడదు.

## ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి మరింత ఊతం

### జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాష

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా




ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం రానున్న కాలంలో ఎంతో అవసరమైందని, ఇకపై రసాయన ఎరువులు లేకుండానే ప్రకృతి ఆధారిత పద్ధతుల్లో పంటలు పండించాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష చెప్పారు. కొత్తగా ఎంపికైన టి–ఐ.సి.ఆర్.పి.ఎస్ కు 5 రోజుల పాటు జరగనున్న సమగ్ర శిక్షణ కార్యక్రమం ఏలూరులోని జిల్లా వ్యవసాయ కార్యాలయం పరిధిలో సోమవారం హబీబ్ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడు తూ, ప్రస్తుతం మనం తింటున్న ఆహారం ఎక్కువగా కెమికల్ వ్యవసాయం ద్వారా వస్తోందని, అందువల్ల ప్రజల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని నివారించడానికి ప్రకృతి వ్యవ సాయమేమార్గమన్నారు. ప్రకృతి వ్యవసాయం విభాగం డి.పి.ఎం.బి.వెంకటేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలనే దృక్పథంతో 142 మంది నూతన టి–ఐ.సి.ఆర్.పి.ఎస్ (ట్రైనీ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ–ఐ.సి.ఆర్ పి ఎస్ కు ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించబడ్డాయి. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యాలయం నుండి ప్రభాకర్, జిల్లా ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ (డి పి ఎం యు) సిబ్బంది, అలాగే శిక్షణలో పాల్గొంటున్న టి–ఐ సి ఆర్ పి ఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, రైతుల శిక్షణ, జీవావరణ సంరక్షణ, ఆరోగ్యకర ఆహారం వంటి అంశాలపై విశదీకరించి అవగాహన కల్పించారు. అధికారులు, ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో మరింత విస్తరింపజేసి ప్రతి రైతు దీని నుండి లాభపడేలా చేయాలని పిలుపునిచ్చారు.

# వైసీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దు- మంత్రి రామానాయుడు.

## లంకలకోడేరు, భగ్గేశ్వరం గ్రామాల్లో తుఫాన్ సాయంగా 490 చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రజల వద్దకు కల్లబొల్లి మాయ మాటలతో వచ్చే వైసిపి వైసీపీ నాయకులను నమ్మవద్దని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఒక్కసారి ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్లాడని, మళ్లీ నమ్మితే మరో 20 ఏళ్లతో పాటు మన భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో చేనేత పరిశ్రమ, కార్మికుల అభివృద్ధి, సంక్షేమాన్ని జగన్ పట్టించుకోలేదని..... కనీసం తుఫాను భారీ వర్షాలు సమయంలోను 100 గ్రాముల బియ్యం, ఒక రూపాయి కూడా సాయం అందించలేదన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు, భగ్గేశ్వరం గ్రామాల్లో తుఫాన్ సాయంగా 490 చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి



చంద్రబాబు తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే పెద్ద ఎత్తున సాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని , గతంలో వారం పది రోజులు దాటిన పట్టించుకున్న నాథుడే లేరన్నారు. భారీ వర్షాలకు చేనేత మగ్గం దెబ్బతిని, పనిలేని చేనేత కుటుంబాలను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం లోనూ సాయం అందిందని, మళ్లీ కూటమి ప్రభుత్వంలో అందుతుంద న్నారు. కూటమి ప్రభుత్వానికి అండగా ఉండే చేనేత కార్మికుల కుటుంబాల్లో కొత్త వెలుగును తీసుకువచ్చేలా చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేలా చంద్రబాబు కృషి చేస్తున్నార న్నారు. పవర్ లూమ్ లకు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలుతో చేనేత పరిశ్రమకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని... రాష్ట్రంలో 93 వేల మంది చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు.

50 ఏళ్ళకే చేనేత కార్మికులకు 4వేల రూపాయల పెన్షన్,చేనేత కార్మికులకు ఉచిత భీమా అందించడంతో పాటు, ప్రత్యేకంగా చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, పనిచేయని పనికిమాలిన వైసీపీని భూస్థాపితం చేయాలని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు తాసిల్దార్ వై దుర్గా కిషోర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, కూటమి నాయకులు ఎం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ పాములు రజని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, వీరమల్లు శ్రీనివాసరావు, సాగ సత్యనారాయణ,, మల్ల వీరభద్ర రావు నిల్ల వీరభద్రరావు, అందే లింగయ్య, పెను త్స్ శ్రీనివాసరాజు, శ్రీరాముడు,వాస భ్రమరాంబ, కుక్కల శ్రీను, కామిశెట్టి రంగా రావు, బోడపాటి వెంకటనారాయణ, వద్దే పవన్ వద్దే సోమ చంద్రశేఖర్,సర్పంచ్లు చొప్పల రజని, పంచదార స్వామీ నాయుడు,యెల్లపు లోకేష్,బోడపాటి కాశీ,గ్రామ ప్రజలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐకు 1,548 ఎకరాల 3ఏ ప్రతిపాదనలు

### ఓఆర్ఆర్ భూ సేకరణపై కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

నవ్య రాజధాని అమరావతికి కీలకమైన ఓఆర్ఆర్ భూసేకరణకు సంబంధించి ప్రతిపాదనల రూపకల్పన, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు సమర్పించే ప్రక్రియ దాదాపు పూర్తయిందని.. మొత్తం 3,312 ఎకరాల 16 సెంట్లకు గాను 1,548.37 ఎకరాలకు ఇప్పటికే 3ఏ ప్రతిపాదనలను పంపించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలిన దాదాపు 1,763 ఎకరాలకు సంబంధించిన 3ఏ ప్రతిపాదనలను ఈ నెల 4వ తేదీన పంపనున్నట్లు వివరించారు. 3ఏ ప్రతిపాదనల రూపకల్పనలో జాప్యం అనేది లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తికి కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ, నందిగామ డివిజన్ల పరిధిలోని మైలవరం, జి.కొండూరు, కంచికచెర్ల, వీరుళ్లపాడు మండలాల్లో భూ సేకరణకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

# శివనామస్మరణతో మార్మోగిన పట్టిసీమ శివ క్షేత్రం

## భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలవరం డి.ఎస్.పి. వెంకటేశ్వర రావు..

ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

పోలవరం మండలం పట్టిసీమ గోదావరి నది మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం భక్తులతో పట్టిసీమ శివ క్షేత్రం ప్రాంగణం శివనామ స్మరణలతో మార్మోగింది. పట్టిసీమ ఆలయానికి వెళ్ళేందుకు ఉన్న ఒకే ఒక్క మార్గం గోదావరిపై లాంచీ ప్రయాణం. లాంచీలపై రాకపోకలు సాగించే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా రాకపోకలు సాగించేందుకు పట్టిసీమ ఫెర్రీ రేవు వద్ద పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ క్యూలైన్లు బారికేడింగులు, సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పెర్రి రేవు వద్ద, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు, సీఐ బాల సురేష్ బాబు పర్యవేక్షించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. పట్టిసీమ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామికి ఆలయ అర్చకులు పంచా మృత, ఏకాదశ ,ఏక వార, రుద్రాభిషేకాలు, లక్ష



బిళ్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పట్టిసీమ ఆలయ ప్రాంగణంలో ఉన్న భావన్నారాయణ స్వామి, క్షేత్రపాలకుడు , సీతారామ చంద్రస్వామి, ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అనిస్త్రీ, పునీస్త్రీ, లక్ష్మీ గణపతి, భద్రకాళి అమ్మవారికి, నవగ్రహాలు, కాలభైరవుడు, సూర్యనారాయణమూర్తి, కేశవ స్వామి, సరస్వతి అమ్మవారికి, కనకదుర్గ, మహిషాసుర మర్దిని, కుమారస్వామి, తాండవ వీరభద్ర స్వామికి భక్తులు పూజాధికాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న పుట్టలలో భక్తులు పాలు, గుడ్లు వేసి నాగేంద్రుడికి పూజాధికాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట లక్ష్మీ తెలిపారు. కార్తీక మాసం నెల రోజులు ఆలయానికి వచ్చే భక్తుల కు నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్తీక మాసం రెండో సోమవారం ఆలయానికి 1500 మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ ఈవో వెంకటలక్ష్మి తెలిపారు.

# పార్టనర్‌షిప్ సమ్మిట్ లో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు ఇప్పటికే సమాచారమిచ్చారు
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమల రాక
- విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం
- నవంబర్ లో ప్రధాన పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

విశాఖపట్నంలో ఈ నెల 14,15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామిక వేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14-15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనులశాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఆర్థికమంత్రి నిర్మలా




సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్ణవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్ లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ. 9. 8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**యువగళంలోనే 20లక్షల ఉద్యోగాల హామీ**

నేను యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బోండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు పిల్లలను పెంచి పెద్దచేసింది. తమ ఇద్దరి బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తే చాలని ఆ తల్లి చెప్పింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను.

## లండన్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో

# సీఎం చంద్రబాబు వరుస సమావేశాలు

- ఎనర్జీ, ఏవియేషన్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులపై చర్చ
- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు సీఎం ఆహ్వానం
- వ్యక్తిగత పర్యటనలోనూ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి వరుస భేటీలు

లండన్

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాల్సిందిగా ఆహ్వానిస్తూ వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సోమవారం లండన్ లో భేటీ అయ్యారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి లండన్ వెళ్లినా... రాష్ట్రంలో పెట్టుబడులు, విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించడం కోసం లండన్ లోని దిగ్గజ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు నిర్వహిచారు. ఈ వరుస సమావేశాల్లో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పరిశ్రమలు స్థాపించడంతో పాటు.. జీసీసీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆయా సంస్థల ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో ఏయే రంగాలను అభివృద్ధి చేస్తున్నామనే విషయాన్ని వివరించడంతో పాటు... రాష్ట్రానికి ఆదాయం సమకూర్చి పెట్టి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు స్థాపిస్తే... ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక పాలసీలను వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభిస్తున్నామని పారిశ్రామిక వేత్తల దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామిక వేత్తలతో భేటీల్లో ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

**జీసీసీలు ఏర్పాటు చేయండి...**

పారిశ్రామిక వేత్తలతో జరిపిన వరుస భేటీల్లో భాగంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్జ్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. లండన్ లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థకు పేరుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం ఆహ్వానించారు. అమరావతి, విశాఖలలో కొత్త టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు సీఎం వివరించారు. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన చంద్రబాబు... విద్యుత్ రంగంలో ప్రభుత్వం రూపొందించిన పాలసీలను గురించి తెలిపారు. అలాగే విశాఖలో ఈ నెల 14,15వ తేదీల్లో జరగబోయే భాగస్వామ్య సదస్సుకు ప్రతిపాదనలతో రావాలని ఆక్టోపస్ ఎనర్జీ సంస్థను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అలాగే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడిస్మిత్‌తో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రోపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా రోల్స్ రాయస్ సంస్థకు పేరుంది. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధులకు సీఎం చెప్పారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని... ఏపీలో పెట్టుబడులు పెడితే కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే విశాఖ, తిరుపతిలలో జీసీసీ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు కోరారు. భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సీఎం వెల్లడించారు. ఈ వరుస భేటీల్లో భాగంగా గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీ, శామ్కో హెూల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ క్రమంలో సెమీ కండక్టర్స్, అధునిక ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుకు గ్రూప్ ఆసక్తి చూపించింది. అలాగే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సంస్థలకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ వరుస భేటీల్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వర్షం కారణంగా దెబ్బతిన్న రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలి

-జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జి. పద్మశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా ఉన్న జడ్పీ రహదారుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హాజరయ్యారు. తాజా వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులపై వివరాలు తెలుసుకుంటూ, ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణ రిపేర్ పనులు చేపట్టాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలు, అంతర్గత రహదారులు, పంటల రవాణా మార్గాలు ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని మరమ్మత్తులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని వర్షాల పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రతి హాబిటేషన్‌కి సమయానికి రహదారి కనెక్టివిటీ ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అధికారులు ఇప్పటికే అత్యవసర పనులు ప్రారంబించామని, ఫీల్డ్ టీంలు నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. జిల్లా ప్రజలకు ఎంతో కీలకమైన రహదారి సౌకర్యాల విషయంలో జడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక దృష్టి సారిస్తూ, సమస్యలు వెంటనే పరిష్కరించేందుకే ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## అబ్బయ్య చౌదరి... నీ పద్ధతి మార్చుకో!

### ఇస్తానుసారంగా అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఉపేక్షించం

### అబ్బయ్య చౌదరికి జగన్ లాగా మతిభ్రమించింది



ప్రజా భూమిప్రతినిధి-దెందులూరు

ఇటీవల కొప్పాక గ్రామంలో దెందులూరు వైసిపి ఇన్చార్జి కొటారు అబ్బాయి చౌదరి కూటమి ప్రభుత్వంపై అలాగే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో టిడిపి జరిగిన మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అబ్బయ్య చౌదరి ఇష్టానుసారం అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు మాట్లాడుతూ ." పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న కొటారు అబ్బాయి చౌదరికి వాళ్ల నాయకుడు జగన్ లాగా మతిభ్రమించి ఉంటుందని, అబ్బయ్య చౌదరిని చూస్తే ఏదో డిప్రెషన్ కు లోనై అబద్ధ భావనతో మాట్లాడుతున్నట్టు అనిపిస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, కొప్పాక గ్రామ సర్పంచ్ పరాసరం భాస్కర దీక్షిత్,పెదకడిమి గ్రామ సర్పంచ్ కొసరాజు బలరామకృష్ణ చౌదరి, కొప్పాక సొసైటీ ఛైర్పర్సన్ కొసరాజు వీర వెంకట వర ప్రసాద్,,పెదకడిమి పార్టీ ప్రెసిడెంట్ మాదాల రాము, పెదవేగి మండలం ఎంపీటీసీ చల్లగొల్ల గోపాలకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ ఐనాల వెంకటనారాయణ , నీటి సంఘం అధ్యక్షులు చిట్టయ్య, బూత్ ఇంచార్జ్ జంగం రంగారావు, యూనిట్ ఇంచార్జ చిమ్మి రాజేష్ కుమార్, సెల్ అధ్యక్షులు బంటుమల్లి బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## గోద్రెజ్ కాటాలో గోల్‌మాల్ అంటూ రైతుల ఆందోళన

- టన్నుకు 10 కేజీలు తక్కువ చూపిస్తోన్న కాటా ..?
- సోమవారం 90 టన్నులు లోడింగ్
- ఎన్ని రోజుల నుంచి ఈ తంతు అంటూ రైతుల ఆగ్రహం



ప్రజా భూమిప్రతినిధి-కామవరపుకోట

మండల కేంద్రంలోని కొత్తూరు గోద్రెజ్ ఫామాయిల్ కలెక్షన్ సెంటర్ సమాధాన్‌లో తూకంలో మోసం జరుగుతోందంటూ సోమవారం రాత్రి ఫామాయిల్ రైతులు ఆందోళనకు దిగారు. ప్రతి టన్నుకు 10 కేజీలు తక్కువుగా కాటాలో చూపిస్తోందని వారు ఆరోపించారు. రైతు ఘంటా గోపీ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇక్కడ కాటాలో తూకంపై అనుమానాలు ఉన్నాయని.. సోమవారం కలెక్షన్ సెంటర్లోనే ఉన్న వెయ్యి కేజీల రాళ్లను కాటాపై ఉంచితే.. తూకం డిస్ ప్లేలో కేవలం 990 కేజీలు మాత్రమే చూపించడంతో రైతులు అనుమానాలు నిజం అయ్యాయని తెలిపారు. అసలు ఎన్ని రోజుల నుంచి ఈ కాటాలో మోసం జరుగుతోంది... రైతులు ఎంత మేర సొమ్ము నష్టపోయారో అని వారు తమ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం టన్ను ఫామాయిల్ రేటు 19,636 గా ఉందని. సోమవారం ఒక్క రోజే ఈ కలెక్షన్ సెంటర్ నుంచి 90 టన్నుల వరకు లోడింగ్ అయ్యిందని చెపుతున్నారని.. ఈ లెక్కన ఈ రోజే రైతులకు రు. 19 - 20 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు ఆరోపిస్తున్నారు. గోద్రెజ్ కంపెనీ యాజమాన్యం వచ్చి తమకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం పొద్దు పోయేంత వరకు రైతులు ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 16

మంగళవారం , 4 నవంబర్, 2025


## విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల అవసరం: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

### ముగిసిన బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు.
### మహిళల్లో ప్రథమ రామచంద్రపురం ,ద్వితీయ పిఠాపురం.
### పురుషుల్లో ప్రథమ రామచంద్రపురం ,ద్వితీయ డీఎస్ ఎ కాకినాడ.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



విద్యతోపాటు క్రీడలు విద్యార్థులకు ఎంతైనా అవసరమని అలాంటి క్రీడలు పట్ల ప్రతి విద్యార్థి ఆసక్తి చూపి విజేతలై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోషియేషన్ అధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బాస్కెట్బాల్ అసోషియేషన్ శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగాణం నందు కీ?శే? శ్రీమతి గన్నమని భానుమతి మెమోరియల్ ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బాస్కెట్బాల్ చాంపియన్షిప్ మహిళా, పురుషులు పోటిలు మూడురోజుల పాటు నిర్వహించారు.ఇందులో మహిళా విభాగంలో రామచంద్రపురం జట్టు ప్రథమ స్థానం ,ద్వితీయ స్థానం పిఠపురం, తృతీయస్థానం డి.యస్.ఎ కాకినాడ, నాల్గవ స్ధానం అమలాపురం, సాధించిన పురుషుల విభాగంలో మొదటిస్థానం రామచంద్రపురం, ద్వితీయ స్ధానం డి.యస్.ఎ కాకినాడ, తృతీయస్థానం సి.బి.సి రాజమండ్రి, నాల్గవ స్థానం గొల్లల మామిడాడ జట్లు గెలుపొందారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జట్లు పురుషులు , మహిళలలను ఎంపిక చేసారు. ఈ ఎంపిక చేసిన జట్లుఈనెల ది. 07 వ తేది నుండి 10 వ తేది వరకు విశాఖపట్నంలో జరుగు 11వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల పోటిలలో పాల్గొంటారు. ఇక్కడ ప్రాంగణంలో గెలుపొందిన జట్లుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన సత్యం , ద్రాక్షారామం మర్కెటింగ్ కమిటి చైర్మన్ అక్కల రిష్వంతాయ్, డా?సి.హెచ్. రామరావు, డా?కె.వి. సతీష్ కుమార్, ఎమ్.ఇ.ఒ టి. వీర్రాఘవరెడ్డి, యస్.కె.పి.పి. ట్రాస్ట్ చైర్మన్ సలాది వెంకప్పనాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ జి.చక్రవర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సెక్రటరీ బి.మాణిక్యాలరావు, అసోషియేషన్ సభ్యులు తోపాటు పట్టణ ప్రముఖలు తదితరులు పాల్గొన్నారు, ఎంపిక అయిన జిల్లాజట్లకు 4 నుండి 6 వరకూ రామచంద్రపురం శ్రీకృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడాప్రాగణంలో బాస్కెట్బాల్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని జనరల్ సెక్రెటరీ చక్రవర్తి సందర్భంగా పేర్కొన్నారు.





## దివంగత ఎన్టీఆర్ యుగ పురుషుడు.: తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటిన ఘనుడు.

### ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి.
### విగ్రహావిష్కరణ సభలో మంత్రి సుభాష్

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**





స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావించి పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమెల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు తదితర నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగు వారి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని మంత్రి సుభాష్ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, దివంగత ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ పేదలకు కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం గొప్ప నేత అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమన్నారు. పేదల పెన్నిధిగా, రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో ఇనుమడింప చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని కృష్ణ, మాజీ ఎంపీ చుండ్రు శ్రీహరి చౌదరి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేపడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొమరిన వీర్రాజు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, వీరబాబు, పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

### 94 బస్తాల్లో సుమారు 4,600 కేజీల రేషన్ బియ్యం స్వాధీనం





**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

రావులపాలెం – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ప్రతీ నెల నెలా ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం కొంతమంది అక్రమార్కులు ప్రక్కదారి పట్టిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రకాలుగా హెచ్చరిస్తున్నా వారి తీరులో మార్పు రావడం లేదు. అందులో భాగంగానే సోమవారం ఉదయం రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎదురుగా జాతీయ రహదారి (ఎన్ హెచ్ 16) రోడ్డుపై అక్రమంగా రేషన్ బియ్యాన్ని పాలకొల్లు నుంచి జొన్నాడ తరలిస్తున్న జక్కంశెట్టి శ్రీనివాస్ ను విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 94 బస్తాలు బియ్యం మూటలు సుమారుగా 4,600 కేజీలు బియ్యాన్ని, టాటా ఏసీ వాహనాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వారు ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు రావులపాలెం ఎస్సై జి చంటి తెలిపారు. 4,600 కేజీల అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఏపీ 39 డబ్ల్యూఎఫ్ 5794 నెంబరు గల వాహనాన్ని స్వాధీన పరుచుకుని అక్రమ బియ్యం తరలిస్తున్న డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గైడ్ కెప్టెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభించిన డిఈఓ

### దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా.

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

రావులపాలెం – ది భారత్ స్కౌట్ అండ్ గైడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సూచించారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం గైడ్ కెప్టెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభించారు. ట్రైనింగ్ ప్రారంభ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ హోదాలో పాల్గొన్న డీఈవో సలీం బాషా మాట్లాడుతూ, ప్రతి పీఎంశ్రీ పాఠశాలల్లో భారత్ స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లను గత విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి పాఠశాలలో బాలబాలికలకు భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ట్రూప్స్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతేడాది బేసిక్ ట్రైనింగ్ అయిన వారికి అడ్వాన్స్ కోర్సు, ఈ ఏడాది కొత్తగా చేరిన వారికి బేసిక్ కోర్సుపై ట్రైనింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ట్రైనింగ్ సెంటర్ కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల నుంచి పీఎంశ్రీ పాఠశాలల నుంచి 91 మంది శిక్షణ పొందుతున్నట్లు ఆయన తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణకు స్టేట్ ట్రైనింగ్ కమిషనర్ ఫర్ గైడ్స్ ఉమాదేవి, బేసిక్ %఑% అడ్వాన్స్ ఎల్ఓసీలుగా సుశీల, రజియా బేగంలు వ్యవహరిస్తున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో పాఠశాల హెచ్ఎం జానకీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ నందం సత్యనారాయణ, ఎంఈవో ఆర్. నాగకుమార్, బి.శ్రీనివాసరాజు, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల భారత్ స్కౌట్ అండ్ గైడ్ సెక్రటరీలు జె.రాజ్కుమార్, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి చదువుకు అడ్డు పడుతున్న చంద్రబాబు...

**ప్రజా భూమి ప్రతినిధి కడియం**



రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం వ ం డ ల ం ల ో ని కడియపుసావరం గ్రామంలో సోమవారం రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు.జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్టంలో పరిపాలన గాడి తప్పిందని ఎటు చూసినా చీకటి అలుముకుందని పేదవాడు ఉచితంగా చదువుకోడానికి చంద్రబాబు ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు వేస్తుందని, పేద ప్రజలు ఉన్నత విద్య అభ్యసించాలని జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకు%శీ%దని, రాష్టంలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ ఎత్తివేసి పేదవాడి నడ్డి విరిచారని అలానే ప్రభుత్వం మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేట్ పరం చేసి శాశ్వతంగా పేదవాడిని అనగదొక్కాలని చూస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నక్క నగేష్,గిరిజాల బాబు,మండల అధ్యక్షులు యాదాల స్టాలిన్,సాపిరెడ్డి కామేష్,పోరాటి శ్రీను,కొత్తపల్లి శివాజీ,ఉట్టికూటి శైలజ,గంగారామ్,చింతపర్తి రాంబాబు,చాప రాజా,ముద్దాల అను, ముత్యాల పోసికుమార్, డాక్టర్ చోల్లంగి సత్యగిరి,ఓదూరి రాంకీ,పరిమళ నాని, అరిగేల హరీష్,కట్టా జమిందర్,పితాని హరికృష్ణ, టికి శ్రీను,కోల్లి వెంకటరత్నం,పట్టా ఉత్రేజ్, కోల్లి నానీబాబు,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం తో పాటు చారిటిబుల్ ట్రస్ట్ ద్వారా కూడా తుఫాన్ భాదితులకు సేవలు

### - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు



**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

ఇటీవల సంభవించిన మోంతా తుఫాను నేపధ్యం లో చేపలు వేటకు వెళ్లే అగ్నికుల క్షత్రియులు తుఫాన్ లో పనులు కోల్పోయిన వారిగా1330 మందిని కొవ్వూరు నియోజక వర్గం లో గుర్తించటం జరిగిందని వారి అందరికి ప్రభుత్వం నుండి 50 కేజీల బియ్యం తో పాటు నిత్యావసరాలు అందిస్తు న్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం లో మొత్తం 9 ఇళ్లు తుఫాన్ కు పాడైనాయని వారికి ప్రభుత్వ సేవలతో పాటు ప్రవేట్ సంస్థలు కూడా ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని కనబరు స్తున్నారని అన్నారు. వారిలో పోచవరం గ్రామాని కి చెందిన డా.బిషప్ గెడ్డం విలియమ్స్, ఇఫ్రాయిమ్ గ్లోబల్ చరిటిబుల్ ట్రస్ట్ ఒకరని వారి ద్వారా తాళ్లపూడి మండలం లో తుఫాన్ లో ఇళ్ళు పడిపోయిన వారికి చిరు సాయంగా ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అంద చేశారు. కాగా తాళ్లపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి, అన్నదేవరపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ఏ.సి ని అందచేశారు. పి4 క్రింద పలు పేద కుటుంబాలకు సహాయం తొ పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగం పంచుకుంటూన్నారని విలియమ్స్ ని ఆయన కుమారుడు ట్రస్ట్ చైర్మన్ నాని బాబు ను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, తహశీల్దార్, టీడీపీ నాయకులు సిద్దా దుర్గా రావ్, జనసేన నాయకులు గంటా కృష్ణ, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, గెడ్డం మధు బాబు తదితరులు హాజరయ్యారు.

## ఉత్తమ సేవలకు రామచంద్రపురం ఆర్డీవో అఖిలకు అవార్డు.

### కలెక్టర్ మహేష్ కుమార్,ఎస్పీ , రాహుల్ మీనా అవార్డు ప్రదానం.

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**




మొంథా తుఫాన్ కారణంగా విధి నిర్వహణలో అంకితం భావంతో ఉత్తమ సేవలు అందించిన రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు ఉత్తమ సేవా అవార్డు దక్కింది.దీంతో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, ఆర్.మహేష్ కుమార్,జాయింట్ కలెక్టర్,టి.నిశాంతి,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, రాహుల్ మీనా చేతుల మీదుగా ఈ అవార్డును ఆర్డీవో దేవరకొండ అఖిల అందుకున్నారు. అలాగే రాయవరం తహశీల్దార్ బి.వి.భాస్కర్, అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల్లో రెవెన్యూ యంత్రాంగం, పోలీసు,అగ్ని మాపక శాఖ,రోడ్లు , భవనాలు, విద్యుత్ , అన్ని శాఖల సిబ్బంది అందరూ సంయుక్తంగా సమన్వయంతో పని చేశారని ఈసందర్భంగా కోనసీమ జిల్లా ఆర్ మహేష్ కుమార్ జిల్లా కలెక్టర్ కితాబునిచ్చారు.

## సోలార్ ఉపయోగించుకోండి కరెంట్ బిల్లు తగ్గించుకోండి :ఎంపీ హరీష్

**ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి**





అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం సోలార్ ప్యానల్స్ వెయ్యడం జరిగింది. పీఎం సూర్యఘర్ లో భాగం గా సోలార్ వేసుకుంటే సబ్సిడీ వస్తుంది అని మధ్య తరగతి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కరెంటు బిల్లు తగ్గించుకోవచ్చు అని హరిష్ తెలిపారు. రాష్ట్రంలో 1066 సిస్టమ్ లు వెసినందుకు గాను సన్ రేస్ గ్రీన్ పవర్ సొల్యూషన్స్ కంపెని ఆజాద్ నాగ సుధ కొండని ఎంపీ అభినందనలు తెలిపారు.సోలార్ లో స్థానికంగా ఎవరికి ఏ సమస్య వచ్చిన వెంటనే సర్వీసు ఇవ్వాలి అని సోలార్ గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సోలార్ కి పూర్తి సహకారం అందిస్తుంది అని తెలిపారు.సోలార్ కొరకు వివరాలు తెలుసుకోవాలంటే ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు 9390512345..

## ఏరియా ఆసుపత్రిలో విశ్రాంతి భవనం ప్రారంభం

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**





రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల విశ్రాంతి భవనాన్ని మంత్రి సుభాష్ తండ్రి సత్యం, పురపాలకసంఘం ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిలు ప్రారంభించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ఆస్పత్రికీ వచ్చే రోగుల కోసం విశ్రాంతి భవనాన్ని నిర్మించిన రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ అబ్దుల్ కరీం ను వాసంశెట్టి సత్యం, గాదంశెట్టి శ్రీదేవీలు ఈసందర్భంగా అభినందించారు. సామాజికసేవలో ముందుండే అబ్దుల్ కరీంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసు కోవాలని వారు కోరారు. గతంలో కూడ కరీం రామచంద్రపురం పట్టణంలోని ముస్లీంల శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాలలో వంటగది, ఉర్దూ పాఠశాల భవనాన్ని నిర్మించి ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారని వారు కొనియాడారు. తమ ఉన్నతికి కన్నవాళ్ళు పడ్డ కష్టానికి కొంతవరకైనా రుణం తీర్చుకునే ప్రయత్నం చేయాలంటారు పెద్దలు. అదే బాటలో అబ్దుల్ కరీం పయనిస్తూ తమ తల్లిదండ్రులపై ఉన్న ప్రేమను చాటుకోవడానికి వారి జ్ఞాపకార్ధం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వాసంశెట్టి సత్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అమ్మాజీ, గాదంశెట్టి శ్రీధర్ ,గడి గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ మహిళా వన్డే ప్రపంచ కప్ విజేతలకు శుభాకాంక్షలు

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

మహిళా వన్డే ప్రపంచ కప్ విజేత భారత్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ విజేత హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భారత మహిళా క్రికెట్ టీమ్ సభ్యులు ఫైనల్ లో దక్షిణాఫ్రికా పై విజయం సాధించి వన్డే కప్ కైవసం చేసుకున్న సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తో కలసి కేక్ కట్ చేసి టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాలలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. క్రీడాలు శారీరక మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాల అకాడమిక్ ఇంచార్జి కె కరుణ మాట్లాడుతూ భారత మహిళా క్రికెట్ టీమ్ వరల్డ్ కప్ అందుకోవడం మహిళలందరికి గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్ధన్ రాజు, ఆలీ, వెంకట్, విజయ్, గంగారత్నం, సలోమి, సాయి, కిరణ్మయి, చంద్రమాలిక, హేమ, చంద్రిక పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులు




**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి**

మొంథా తుఫాన్లో ఉత్తమ సేవలందించిన పలు ఉద్యోగులకు అవార్డులు అందించారు. అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అవార్డులను సోమవారం అందించారు. ఆపద సమయంలో అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ఉన్న ప్రజలు ప్రమాద బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు. ఉప్పలగుప్తం ఎంపీడీవో డి.కృష్ణ, తహసీల్దార్ వాసా దివాకర్, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజేష్ ఎస్ యానం సెక్రెటరీ బి. గోవిందరావు గ్రేడ్ వన్ వీరికి ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ను అందజేసి కలెక్టర్ అభినందించారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నవరం దేవస్థానంలో భద్రత ఏర్పాట్లపై స్వయంగా పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్

**ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం**



కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్ సోమవారం సాయంత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన పరిసరాల్లో ఈ నెల 5 తేదీన జరగబోయే కార్తీక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదర్శనకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ జి బిందు మాధవ్ మాట్లాడుతూ భక్తుల రాకపోకలు, వాహనాల నిలిపివేత సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ముఖ్యాంశాలు చర్చిస్తూ భక్తుల భద్రత దృష్ట్యా అన్నవరం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.



### ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

గిరి ప్రదర్శన రోజున భారీ వాహనాలకు ప్రవేశం నిరోధించాలన్నారు. భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించాలనిఆయన ఆదేశించారు. భక్తుల రాకపోక మార్గాలు స్పష్టంగా గుర్తించబడేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రసార వ్యవస్థ (పబ్లిక్ అడ్రస్ సిస్టమ్) ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం అందించాలన్నారు. సేవా దళాలు మరియు వాలంటీర్లు ద్వారా భక్తులకు సహకారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులకు తాగునీటి సదుపాయాలు వైద్య సదుపాయాలు లతో పాటు అత్యవసర సేవలు సమృద్ధిగా ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సూచించారు. ఫైర్ సర్వీస్, అంబులెన్స్ రక్షణ బృందాలు తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి కె.వి. సత్యనారాయణ పెద్దాపురం డి.ఎస్.పి డి. శ్రీ హరిరాజు ప్రత్తిపాడు సి.ఐ బి. సూర్య అప్పారావు అన్నవరం ఈవో వీర్ల సుబ్బారావుఅన్నవరం ఎస్. ఐ శ్రీ హరి బాబు పాల్గొన్నారు. భక్తులు శాంతి యుతంగా, క్రమ పద్ధతిగా గిరి ప్రదర్శనలో పాల్గొనాలని, పోలీసు శాఖ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు పోలీసు సిబ్బంది సహాయం పొందాలని వారు సూచించారు

## రజక సంఘం కమ్యూనిటి హాల్ కు స్థలం కేటాయించాలి

**– జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

**– అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చైతన్య కుమార్**

**ప్రజాభూమి, కడప**




వేంపల్లి లో రజక సంఘం కమ్యూనిటి హాల్ కు స్థలం కేటాయించాలని కడప జిల్లా కలెక్టర్ కు అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చైతన్య కుమార్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చైతన్య కుమార్ మాట్లాడుతూ మండలం లో దాదాపు 700 రజక కుటుంబాలు ఉన్నాయి అని అన్నారు. పాపాగ్ని నది ఒడ్డున దుస్తులు ఉతికి కులవృతినే జీవనోపాదిగా సాగిస్తున్నారని, అలాగే దుస్తులను వాసవి కాలేజీ దగ్గర ఉన్న గుట్ట మీద దుస్తులు ఆరేస్తూ ఉన్నారని తెలిపారు. అక్కడే తమకు సంబంధించిన సత్రాలు ఉన్నాయని వర్షము పడినప్పుడు దుస్తులు మరియు సామగ్రిని ఆ సత్రాలలో భద్రపరుచుకునే వారని తెలిపారు. కాలానుగుణంగా రజక కమ్యూనిటి సంఖ్య గణనీయంగా పెరిగిందనీ, అందువల్ల రజక సమాజానికి సంబంధించిన సమావేశాలు, పండుగలు మరియు ఇతర సాంఘిక కార్యక్రమలు నిర్వహించుకోవడానికి ఒక కమ్యూనిటి హాల్ అవసరం ఉందని అధికారులకు తెలియచేసినట్లు చైతన్య కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబ శివుడు, నాగరాజు, ఆకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో ఘనంగా 2వ రోజు అంజన్న పవిత్రోత్సవాలు

**ప్రజాభూమి, చక్రాయపేట**




చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకుని భక్తీ శ్రద్ధలతో స్వామివారి పవిత్రోత్సవాలు అంకురార్పణతో ఘనంగా కొనసాగు తున్నాయని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య, పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి నేతృత్వంలో తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే వేద మంత్రోచ్చారణతో వేద దివ్య ప్రబంధ పారాయణలు ప్రారంభం, ద్వారా తోరణ ధ్వజకుంభారాధన, మహాకుంభారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హెూమం, స్థపన తిరుమంజనం, పవిత్ర సమర్పణ, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, సాయంత్రం త్రికాళ ఆరాధన, సుందరకాండ పారాయణం, హెూమం, లఘు పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగిందన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ వెంకటస్వామి, సహాయ అర్చకులు రఘుస్వామి, వేదపారాయణదార్ రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో కార్తీక శోభ

**రెండవ సోమవారం శివాలయాల్లో భక్తుల సందడి.**

**శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు.**



**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

కొత్తపేట – పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు మరోసారి భక్తులతో కిటకిటలాడాయి. "ఓం నమఃశివాయ," "హరహర మహా దేవ శంభో శంకర" అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయాలన్నీ మారుమోగాయి. ప్రసిద్ధ స్వయంభూ క్షేత్రమైన పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయంలో వేకువజాము నుండే విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించారు.

### తోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

భక్తుల దర్శనం, పూజల అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందించడంలో భాగంగా, కార్తీక మాసం నెలరోజుల పాటు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ప్రసాదాన్ని తోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో భక్తులకు ప్రతీరోజు పంపిణీ చేస్తున్నారు.

## ఆలయాల వద్ద పటిష్ట భద్రత :గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్

**కాజులూరు , ప్రజాభూమి ప్రతినిధి .**






కార్తీక సోమవారం పురస్కరించుకొని కాజులూరు మండల పరిధిలో పలు చోట్ల ఆలయాల వద్ద ఏర్పాటు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు గొల్లపాలెం మోహన్ కుమార్ తెలిపారు . ఈమేరకు సోమవారం ఆయన ఈవిషయాన్ని తెలియజేశారు మండలంలో గల పలు శైవ క్షేత్రాలు వద్ద జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఎటువంటి అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలల్లో బాగంగా ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఆలయాల వద్ద జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య ఆదేశాల మేరకు కార్తిక మాస పర్వదినాలను పురస్కంచుకుని ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన ఏర్పాట్లను బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు .దీంతో పాటు ఇటీవల గ్రామాల్లో చోరీ సంఘటనలు జరుగుతుండడంతో కొన్నిచోట్ల వాహనాలు తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు తారసపడినట్లయితే వారి వివరాలు సేకరించాలని ఎటువంటి ఇబ్బందులు కలిగితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు . గ్రామ శివారులలోను ముఖ్య ప్రాంతాలలో కెమెరాలు స్థానికులు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎటువంటి చోరీ సంఘటనలు జరగకుండా ఉంటాయని ఆయన తెలిపారు.

## బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం..

**25 అడుగుల ఎత్తైన మహా శివలింగం..... సహస్ర లింగాలు స్వర్గ నమూనా ప్రతిష్ఠాపన....**

**స్వామి వారి దివ్య దర్శనం చేసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**





**ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు**

కార్తీక మాసం సందర్భంగా గొల్లప్రోలు (మండలం)లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 25 అడుగుల ఎత్తైన మహాశివలింగం, సహస్రలింగాలు మరియు స్వర్గ నమూనాను ప్రతిష్ఠాపన చేసి భక్తుల దర్శనార్థం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్యే సత్య ప్రభ శివలింగ దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ స్వామివారి దివ్య దర్శనం ఒక మహాభాగ్యం అనీ, ఎంతో ఆధ్యాత్మికంగా, సుంద రంగా అలంకరించిన ఈ శివలింగాన్ని దర్శించడం ద్వారా మనసుకు అపారమైన శాంతి లభిస్తుందన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మికతను, ధ్యానం ద్వారా ఏకాగ్రతను పెంపొందించే మార్గాన్ని ప్రజలకు తెలియజేయడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ భగవంతుని కృపతో ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలనీ భగవంతుని కోరుకోవడం జరిగిందన్నారు.

## పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు తగులుతుంది

**మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం ఊపందుకుంది**

**మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**



**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం గ్రామం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,వైకాపా నాయకు ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరగబోయే నష్టాల గురించి ప్రజలకు వివరించి ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వెంటనే మానుకోవాలని వారన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ లు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుం దని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 11వ తేదీ నిర్వహించ బోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతం గా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిషికేశవరెడ్డి, నీలవర్ధన్ రెడ్డి,ఈశ్వరయ్య , రాఘవేంద్ర రెడ్డి,తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్ధులకు సృజనాత్మకత పెంచుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



తాళ్లపూడి లో గల సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ (బ్రిట్టో) మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధన దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారుసైన్స్ ఉపాధ్యాయులు నోవా, బుజ్జిబాబు ఈ ప్రదర్శనలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిషోర్, వైస్ ప్రిన్సిపల్ఆరోన్,విద్యార్థులు పాల్గొన్నారు

## హాసన్ బాధలో భారీ అన్న సమారాధన

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**





రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని చింతపల్లి చిన వెంకరెడ్డి కుమారుడు చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్ (సతీష్) నాగదేవీ దంపతుల సౌజన్యంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయ అర్చకులు ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్ దేవీ దంపతులు స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అన్న సమారాధన దాత చిన వెంకటరెడ్డి పరమహంస దంపతులు,నాగ సత్య సూర్య శివప్రసాద్ దేవీ దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు,చోడిశెట్టి వీరభద్రరావు,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,బొల్లం సత్తిరాజు, వార్డు సభ్యులు రాంబాబు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో మెరక చామవారం స్వయంభు నందనవనంలో శివాలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రజా భూమి రౌతులపూడి**





రౌతులపూడి మండలంశృంగవరం మెరక చామవరం మధ్య వెలిసిన స్వయం భు నందనవనం లో శివాలయంలో సోమవారం తెల్లవారుజాము మూడు గంటల నుండి స్వామివారికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఈ శివాలయానికి విచ్చేసి తెల్లవారుజాము నుండే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించు కున్నారు. అలాగే స్వామివారికి పాలభిషేకం పూలాభిషేకం ఒంటి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ కార్తీక మాస సోమవారం తో శివాలయానికి పోట్టుతారానికి ముందే గ్రహించి వారికి సదుపాయాలతో పాటు మంచినీరు భోజనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ శివాలయం లోని శివలింగం స్వయంభూ కావడంతో రౌతులపూడి శంఖవరం తుని కోటనందురు మండలాలకు చెందిన పలు గ్రామాల నుండి కూడా భక్తులు ఈ శివాలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు ఆచరించారు.

## రేపు మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి కి ఏర్పాట్లు అన్ని పూర్తి

**గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారంకార్తీక పౌర్ణమి సందర్భంగా చేసే దీపారాధన ఉత్సవానికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసినట్లు,గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఈవో రమణ లు తెలిపారు. కార్తీక మాసాల సోమవారాన్ని పురస్క రించుకొని ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చ కులు శివ, రుద్రాల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చ న, భస్మాభిషేకం, తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్టమల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే కార్తీకమాసంలో నిర్వహించు పూజా కార్యక్రమాలను స్వామివారి ఆశీస్సులతో యధావిధిగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్తీకమాసంలో మహిళలు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతుందన్నారు. ఆలయా నికి వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెలలో భక్తులు తెల్లవారు జామున ఆలయాలకు వచ్చి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారన్నారు. నదులలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల వద్ద కార్తీక దీపాలు వెలిగించడం ఆనవాయితీగా వస్తుందన్నా రు. ఈ కార్తీక మాసం నెలంతా భక్తుల రద్దీ అధికం గా ఉంటుంది అన్నారు. ముఖ్యంగా సోమవారాలు పౌర్ణమి రోజులలో భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకుని స్వామివారికి అభిషేకాలు శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు అన్నా రు. ఆలయాల ముందు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నా రు. ఈ మాసంలో భక్తులు విశేష పూజలు నిర్వహిం చి మిట్టమల్లేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్ని ఏర్పాట్లు పోటీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఆలయ ఈవో రమణ తెలిపారు.

## శివనామ స్మరణముతో మారుమోగిన త్రిలింగేశ్వరస్వామి దేవాలయం






ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని పేట బసవన్న కట్ట వీధిలో గల శ్రీ త్రిలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రవి శర్మ మాట్లాడుతూ... కార్తిక మాసం రెండో సోమవారం సాయంత్రం లింగేశ్వరుడుకి వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు.

అనంత రం దేవాలయంలో ప్రాకారోత్సవ కార్యక్రమం ఉంజల సేవ, మహామంగళి హారతి కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం ముందర శివ పార్వతుల విగ్రహాలకు ప్రత్యేకంగా అలంక రించి పూజలు నిర్వహిం చారు. త్రీలింగేశ్వర దేవాలయంలో భక్తుల శివనామస్మరణతో మారుమో గాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ ని స్వా మివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తు లకు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆల యంలో ఆవరణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక జ్యోతి వెలిగించిన వీరభద్రాలయ చైర్మన్



ప్రజాభూమి, లేపాక్షి:

శిల్పకళారామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ సోమవారం సాయంత్రం కార్తీక జ్యోతిని వెలిగించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఆలయ సింహద్వారంపై భాగంలో కార్తీక జ్యోతిని వెలిగించడం ఆనవా యితీ. అందులో భాగంగా సోమవారం సాయం త్రం ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్లు వీరభద్ర స్వామి, దుర్గాదేవి, పాపనాశేశ్వర స్వామి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభానికి ఎదురుగా సింహద్వారానికి పై భాగంలో కార్తీక జ్యోతి ని చైర్మన్ వెలిగించారు. కార్తీకదీపం దేదీప్యమానంగా వెలిగింది. కార్తీకదీపం జ్యోతిని భక్తులు సందర్శించారు.

## పాలిటెక్నిక్ ఫలితాల్లో "పురం" విద్యార్థినికి ప్రథమ స్థానం



ఎస్ షాజియా భాను(990)
రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం అదివారం విడుదల చేసిన ప్రథమ సంవత్సరం డి- ఫార్మసీ ఫలితాల్లో హిందూపురం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కృష్ణ మూర్తి నాయుడు పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం కళాశాలలో ప్రిన్సిపా ల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, డి-ఫార్మసీ విభాగం లో మొదటి సంవత్సర పరీక్షా ఫలితాలలో కళా శాల విద్యార్థిని ఎస్. షాజియా భాను 990/ 1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థా నంలో నిలిచిందన్నారు. అలాగే కళాశాలకు చెం దిన ఎన్. అమీనా త్యాహి మ్ (969), జి.గ్రీష్మ సాయి రెడ్డి (962), ఎస్. సానియా సుల్తానా (962), ఎన్. అఫ్రీన్ భాను (943), ఎస్. అర్షి యా (933), ఎస్. షాహిస్తా భాను (923) యం. పూజ (922), ఆర్.ఎస్. ముతహిర (921), ఎన్ సుఫియా సార (906) విద్యార్థులు మంచి మా ర్కులతో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని తెలిపారు.

వరుసగా ఐదవ సంవత్సరం డి. ఫార్మసీ మొదటి సంవత్సర ఫలితాలలో కళాశాల విద్యార్థి నులు ఉత్తమ స్థానాల్లో నిలబడటం ద్వారా హిం దూ పురం పట్టణానికి రాష్ట్ర స్థాయి లో గౌరవం తీసుకొచ్చారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను బహుక రించి, అభినందించారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలు

## కల్తీ కల్లు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

-బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో కల్తీకల్లు విక్రయాలు సాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం బాధితులకు అండగా నిలవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల కల్తీ కళ్ళు సేవించి ఆసుపత్రి పాలైన కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ, హిందూపురం చుట్టుపక్కల గ్రామాలలో కల్తీ కల్లు తాగి ఇటీవల కాలంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో పలువురు బాధితులు చికిత్సలు పొందుతున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ అధికారులు దీనిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో కల్తీకల్లు సేవించిన వ్యక్తులు మతిస్థిమితం లేకుండా, కుటుంబ సభ్యులను సైతం గుర్తు పట్టలేని స్థితికి చేరుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్తీకల్లు నివారించడంలో విఫలమైందని విమర్శించారు. బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, కల్తీకల్లు తాగి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న కల్తీకల్లు బాధితులను హుటాహుటిన ఇతర ప్రాంతాలకు తరలించారన్నారు. కల్లు తాగే వారి పరిస్థితి తాగితే ఒక సమస్య, కల్లు తాగక పోతే మరో సమస్య అన్న రీతిలో తయారయిందన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి, వాటి నుండి వెలవడే కల్లు ఎంత, సరఫరా అవుతున్న కల్లు ఎంత అన్న ప్రశ్నలకు ఎక్సైజ్ అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారని తెలిపారు. కల్లు లోకి నీళ్ళు పోస్తే సమస్య లేదేమో గాని రసాయనాలైనా డైజోఫామ్, ఆల్ఫ్రోజోలం సిహెచ్ లతో తయారయ్యే కల్లు తాగి ప్రజల ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూపురం మండలం చౌళూరు, పరిగి మండలంలోని శాసనకోట, మోదా, శ్రీరంగరాజుపల్లి, గొరవనహళ్లి తదితర గ్రామాల నుండి కల్లు తాగిన ఆడ, మగ తేడా లేకుండా అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలయ్యారని, తక్షణమే దీని పైన ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కల్తీ కల్లు నివారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తెలియజేయడమైనది. ఈ సమావేశంలో నియోజకవర్గ బిఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, సుబ్బరాయప్ప, న్యాయవాది లక్ష్మీనారాయణ, మౌలాలి, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, లేపాక్షి మండల అధ్యక్షులు నవీన్ కుమార్, నాయకులు బాబు, కొట్నూరు గంగప్ప, బాలం గంగాధర్, శంకర్, పెద్దన్న, ముని,పెద్దన్న, రవికుమార్, నడిపి వెంకటరాముడు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యాలకు చుట్టాలుగా కార్మిక చట్టాలు

-కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ పోరాటాలు
-చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి
-జిల్లా మహా సభ ముగింపులో సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు





సమావేశంలో మాట్లాడుతున్న సిఐటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్మిక సంఘాల అధ్వర్యంలో ఎంతో మంది కార్మికులు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం యాజమాన్యాలకు చుట్టాలుగా కార్మిక చట్టాలను మార్చుతున్నారని, కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబుల్, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణలు పిలుపునిచ్చారు. సిఐటియూ 10వ జిల్లా మహాసభ సోమవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ (అంబేద్కర్ భవన్) కామ్రేడ్ సీతారాం ఏచూరి వేదికగా ప్రతినిధుల సభ నిర్వహించారు. ముందుగా సిఐటియు జెండాను నాయకులు అవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. జెడ్ పి శ్రీనివాసులు, దిల్షాద్, నరసింహులు అధ్యక్ష వర్గంగా ప్రారంభమైన ప్రతినిధుల సభలో సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత 44 కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చట్టాల్లో మార్పులు చేసి వేతన జీవులను కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు బానిసలుగా చేయడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలంలో ఎందరో కార్మికులు ప్రాణాలు త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 8 గంటల పని హక్కును సైతం పెంచుతోందని మండిపడ్డారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్ లోని కార్మికులు, మునిసిపల్, అంగన్వాడి, అశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వీరి సమస్యలపై నిరసన తెలిపే అవకాశం కోల్పోతారన్నారు. ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడమేనని అందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లోడింగు అన్ లోడింగ్, కాల్ గ్యాస్ డెలివరీ బాయ్స్, ఆటో, హమాలీ, వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పచెపుతూ అదానీ, అంబానీ వర్గాల వారికి పన్నులు తగ్గిస్తూ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన మోడీ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న కార్పొరేట్ వర్గాల తీరుపై ఉద్యమించడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా దేశంలో అసమానతలు, పేదరికం పెరిగిపోతున్నాయని, పేదల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని, కార్మిక వర్గ హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న పాలకవర్గాల తీరును ప్రతిఘటించడం కోసం కార్మిక, ఉద్యోగ వర్గాలు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ హక్కులపై ప్రయోగించడానికి మూడు





సమావేశంలో మాట్లాడుతున్న ఓబుల్

వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారని రైతు సంఘాల సుదీర్ఘ సమరసిల పోరాటాల ఫలితంగా కేంద్రం దిగివచ్చి వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. పంటల గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని రైతాంగం డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఈ రకమైన వైఖరిని అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ప్రజలను మోసగించే చర్యలకు పాల్పడుతోందన్నారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం మతతత్వ రాజకీయాలకు మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల పరం చేసి కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు కార్మిక వర్గం ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబుల్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, అందులో భాగంగానే లేబర్ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీర్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని సైతం అమలు చేయడం లేదన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో కనీస వేతనాలు గత 11 సంవత్సరాలుగా సవరించడం లేదన్నారు. ఈ కాలంలో 200 శాతం పైగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగి కార్మికుల బ్రతుకులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 పెంచాలని కోరారు. జిల్లాలోనే హిందూపురం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడ ఉన్న పరిశ్రమల్లో దాదాపు 50 వేల మంది వరకు కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్. ఈఎల్స్, గ్రాట్యుటీ, యూనిఫామ్, షూ, క్యాంటీన్ ట్రాన్స్ హోర్టు, గుర్తింపు కార్డులు, ప్లే స్లిప్పులు వంటి చట్టపరమైన సౌకర్యాలు ఎక్కడ అమలు కావడం లేదన్నారు. కార్మికులకు చట్టాలు ఉన్నా యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులకు 12 గంటలు పనిచేస్తూ చట్టపరమైన సౌకర్యాలు కల్పించకుండా ఓటీ, డబుల్ కట్టివ్వకుండా యాజమాన్యాలు తీవ్ర శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయన్నారు. శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి దిల్షాద్ మాట్లాడుతూ, మహిళా కార్మికులపై పని ప్రదేశాల్లో జరుగుతున్న లైంగిక వేధింపులతో దినదిన గండంగా బతుకుతున్నారన్నారు. మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి సెలవులు అమలు కావడం లేదన్నారు. స్కీమ్ వర్కర్లు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఎన్ఆర్ఎచ్ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు వివిధ ప్రభుత్వ శాఖల్లో గత అనేక సంవత్సరాలు పనిచేస్తున్నా చట్టపరమైన సౌకర్యాలు అమలు కావడం లేదని, నెల నెల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడ్పి శ్రీనివాసులు, నరసింహులు మాట్లాడుతూ, ఈ మహాసభల్లో జిల్లాలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో పలు తీర్మానాలు చేశామన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్లుగా మారుతున్నాయన్నారు. కార్మికులకున్న చట్టాలను హక్కులను రద్దుచేసి లేబర్ కోడ్స్ గా మార్చి పెట్టబడుదారుల ప్రయోజనాల కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దీనికి వ్యతిరేఖంగా కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలను చేస్తామన్నారు. ఈ ప్రతినిధుల సభలో సిఐటియు జిల్లా నాయకులు ఈఎస్ వెంకటేష్, సాంబశివ, బాబావలి, లక్ష్మీనారాయణ, ఉషారాణి, శ్రీదేవి. సౌభాగ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, స్థానిక నాయకులు రాము, రామకృష్ణతో పాటు జిల్లా నలుమూలల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు అంగన్వాడీ, అశా, భవన నిర్మాణ కారికులు, బీడి కార్మికులు, సివిల్ సప్లైయి హమాలీలు, మున్సిపల్ కార్మికులు, వివిధ రంగాల స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

## ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్

### చిత్తూరు జిల్లా గాండ్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక

### రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ వెల్లడి



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, తిరుపతి/ చిత్తూరు

సినీ నిర్మాత, ప్రజల మనిషి, మాజీ శాసన సభ్యులు బగ్గిడి గోపాల్ అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్ ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం చిత్తూరు నగరంలో జిల్లా ఏజిటియుపిఎస్ఎస్ అధ్యక్షులు కేఆర్ కుమార్ అధ్యక్షతన జరిగిన గాండ్ల కులస్తుల "కార్తీక మాసపు ఆత్మీయ అభినందన, సత్కార మహోత్సవం"లో బగ్గిడి గోపాల్ ను ఎన్నుకున్నామన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్రసంఘానికి రాజకీయ, పౌర సంబంధాలకు సంబంధించి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించామన్నారు. సాధారణ వ్యక్తి స్థాయి నుంచి ఎంతగానో కష్టపడి, ప్రజల సేవలో ఒదిగి, జనం మనసెరిగిన వ్యక్తిగా ఎదిగి, ప్రజాభిమానాన్ని సంపాదించిన మంచి నాయకుడు, మాజీ శాసనసభ్యులు, విద్యావేత్త, సినీ నిర్మాత, నటుడు, ప్రజల మనిషి అయిన వారే కాకుండా, ముఖ్యంగా ఆయన గాండ్ల తెలికుల సమాజానికి గర్వకారమని పేర్కొన్నారు. ఆయన విద్య, కళలు, రాజకీయాలు, సామాజిక సేవ వంటి అనేక రంగాలలో బగ్గిడి గోపాల్ తనదైన ముద్ర వేశారని, విద్యారంగంలో విద్యార్థులకు ప్రోత్సాహం, కళారంగంలో సాంప్రదాయ, సంస్కృతి ఆచారాల అభివృద్ధికి కృషి, రాజకీయ రంగంలో ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర సేవ,సామాజిక రంగంలో అందరిని సమానంగా చూడటం, ఇవన్నీ ఆయన జీవన విధానంలో భాగమై ఉన్నాయని వాకాటి హరికృష్ణ కొనియాడారు. అలాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఆయన నాయకత్వం సంఘానికి బలం, మార్గదర్శకమని, ఆయన ప్రేరణతో సంఘం మరింత పురోగతిని సాధిస్తూ, గాండ్ల తెలికుల సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని వాకాటి హరికృష్ణ, సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, బగ్గిడి గోపాల్ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, "మన గాండ్ల తెలికుల కులం అనాది కాలం నుండి నమ్మకం, నిబద్ధత, శ్రద్ధ, మంచి సంస్కారాలకు ప్రసిద్ధి చెందింది. గతంలో మన కులం తరపున అనేక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజకీయ, అధికార హోదాలలో సేవలందించారు. అలాంటి వైభవం మళ్లీ పునరావృతం కావాలంటే నేటి యువత ముందుకు వచ్చి సమాజంలో మన కులానికి ప్రతిష్ట తెచ్చే విధంగా నిలబడాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ, గాండ్ల తెలికుల ఐక్యతను చాటుతూ, వెనుకబడిన కుల ప్రజలకు చైతన్యం కలిగిస్తున్న ఏ జి టి యు పి ఎస్ ఎస్ సంఘం గాండ్ల తెలికుల కులానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రశంసించారు. అలాంటి సంఘానికి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, కుల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ గౌరవాన్ని మరింత సేవలతో నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే. పురుషోత్తమ కుమార్ (కే.పీ.కుమార్) ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, గాండ్ల తెలికుల సమాజ ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

